





# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 51 వెల : 4 సోమవారం 03 ఫిబ్రవరి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12


# ఢిల్లీలో త్వరలో కొత్త వసంతం

## మార్చి 8న మహిళల ఖాతాల్లో..

: ప్రధాని మోదీ



**ఢిల్లీ :** ఢిల్లీలో త్వరలో కొత్త వసంతం రాబోతున్నదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఈసారి ఢిల్లీలో బీజేపీదే అధికారమని ఆయన చెప్పారు. ఫిబ్రవరి 8న బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని, మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల ఖాతాల్లో రూ.2,500 చొప్పున పడుతాయని హామీ ఇచ్చారు. ఆర్కే పురం ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ప్రధాని మోదీ.. ఆప్ ప్రభుత్వం అసత్యాలు ప్రచారం చేస్తోందని విమర్శించారు.తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఢిల్లీలో ఏ ఒక్క గుడిసెను తొలగించబోమని, సంక్షేమ పథకాలను రద్దు చేయబోమని, అన్ని సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని ప్రధాని స్పష్టంచేశారు. ఆరోగ్య రంగంలోనూ 'ఆపద' ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని, ప్రజలను దోచుకున్నవారు తిరిగి ఇచ్చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నెహ్రూ హయాంలో రూ.12 లక్షల ఆదాయం ఉంటే నాల్గో వంతు వేతనాన్ని ప్రభుత్వం ట్యాక్స్ రూపంలో వెనక్కి తీసుకునేదని, ఇందిర హయాంలో అయితే రూ.12లక్షల ఆదాయంపై దాదాపు రూ.10 లక్షలు ట్యాక్స్ రూపంలో పోయేవని ఆయన గుర్తుచేశారు.పదిపన్నేండేళ్లకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ.12 లక్షలు సంపాదిస్తే రూ.2.60 లక్షలు ట్యాక్స్ రూపంలో ఇవ్వాల్సి వచ్చేదని, బీజేపీ తాజా బడ్జెట్ తర్వాత ఏడాదికి రూ.12 లక్షలు సంపాదించేవారు కూడా ఒక్క రూపాయి పన్ను కట్టాల్సిన అవసరం లేదని ప్రధాని చెప్పారు. సోమవారం వసంత పంచమి వస్తోందని, ఆ తర్వాత వాతావరణంలో మార్పు ప్రారంభమవుతుందని అన్నారు. ఫిబ్రవరి 5న ఢిల్లీలో అభివృద్ధికి సంబంధించిన కొత్త వసంతం రానుందని చెప్పారు. ఢిల్లీలో ఓటింగ్‌కు ముందే చీపురు పుల్లలు ఒక్కొక్కటి ఊడిపోతున్నాయని, ఆప్ నాయకులు ఆ పార్టీని వదిలి వెళ్తున్నారని అన్నారు.

## అండర్-19 మహిళల జట్టుకు సీఎం రేవంత్ అభినందనలు



**హైదరాబాద్:** వరుసగా రెండోసారి అండర్-19 మహిళల ప్రపంచ కప్‌ను గెలుచుకున్న టీమిండియా జట్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఫైనల్ మ్యాచ్ లో అద్భుతమైన ఆటతో టీమిండియా అమ్మాయిల జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ బిడ్డ గొంగడి త్రిషని ప్రత్యేకంగా ప్రశంసించారు.గొంగడి త్రిష లాంటి క్రీడాకారులు తెలంగాణ రాష్ట్రానికి గర్వ కారణమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. మరింతగా రాణించి భవిష్యత్తులో టీమిండియా సీనియర్ జట్టులో చోటు దక్కించుకోవాలని ఆకాంక్షించారు. అద్భుతమైన క్రీడా నైపుణ్యమున్న యువతీ యువకులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని భరోసా ఇచ్చారు.

### అన్నపూర్ణ తెలంగాణను

## ఆత్మహత్యల తెలంగాణ చేసారు

### - కేటీఆర్



**హైదరాబాద్:** కాంగ్రెస్ ఏడాది పాలనలో అన్ని రంగాలు కుదేలయ్యాయని, రైతులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ఆత్మహ త్యలు చేసుకుంటున్నారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఆకలిచావులు, ఆత్మహత్యల తెలంగాణను పదేండ్ల పాలనతో కేసీఆర్ దేశానికే అన్న పూర్ణగా నిలబెట్టారని చెప్పారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో అన్నపూర్ణ తెలంగాణను ఆత్మహత్యల తెలంగాణను చేశారని మండిపడ్డారు.ఇది ప్రజాపాలన కాదని, ప్రజలను వేధించే పాలన అంటూ ఎక్స్ వేదికగా విమర్శించారు.హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో తెలంగాణ రియల్ ఎస్టేట్‌ను కుదేలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పెట్టిన పెట్టుబడులు రాక, మిత్తి కూడా ఎల్లక ఉసురు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పదేండ్ల పాలనలో వ్యవసాయ రంగానికి చేయూతనిచ్చి కేసీఆర్.. రైతులలో ఆత్మవిశ్వాసం నింపి, వ్యవసాయ రంగానికి వెన్నెముకగా నిలిచారని తెలిపారు.

# మళ్లీ మాదే విజయం..

## ఓటమి భయంతో బీజేపీ గూండాయిజం : కేజ్రీవాల్

**ఢిల్లీ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల లో మళ్లీ విజయం తమదేనని ఆప్ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ అన్నారు. ఆప్ చారిత్రాత్మక విజయం దిశగా దూసుకెళ్తుండగా.. బీజేపీ పరిస్థితి రోజురోజుకు దిగజారిపోయిందని ఎద్దేవా చేశారు. ఓటమి భయంతో బీజేపీ నేతలు ఢిల్లీలో గూండాయిజం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలపై దాడులు చేస్తున్న బీజేపీ శ్రేణులపై చర్యలు తీసుకోకుండా పోలీసులకు ఆదేశాలు వెళ్లాయని కేజ్రీవాల్ విమర్శించారు.ఢిల్లీలో ఈ విధమైన ఎన్నికలను ప్రజలు ఇంతకుముందు ఎప్పుడూ



చూడలేదని కేజ్రీవాల్ అన్నారు. బీజేపీ గూండాయిజానికి వ్యతిరేకంగా అందరం ఏకం కావాల్సిన అవ సరం ఉందని ఢిల్లీ ప్రజలకు పిలుపునిచ్చారు. బీజేపీ గూం డాయిజాన్ని దేశం దృష్టికి తెచ్చేందుకు ప్రత్యేక హ్యాష్‌ట్యాగ్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. బీజేపీ లేదా అధికార యంత్రాంగం దాడులు చేసినా, వేధింపులకు గురిచేసినా ఈ హ్యాష్‌ట్యాగ్ ద్వారా సమాచారం ఇవ్వాలని కేజ్రీవాల్ కోరారు.మీకు జరగకపోయినా ఏదైనా ఘటన మీ దృష్టికి వస్తే 'అమిత్ షా గుండాగిరి.

## అదరగొట్టిన అమ్మాయిలు..

### అండర్ 19 టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌లో భారత్ ఘన విజయం




**హైదరాబాద్ :** వుమెన్స్ అండర్-19 టీ20 వరల్డ్ కప్‌లో భారత్ ఘన విజయం సాధించింది. ఈ విజయంతో వరుసగా రెండోసారి అండర్ 19 వరల్డ్ కప్‌లో టీమిండియా గెలుపొందింది. ఆదివారం సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్‌లో భారత్ 9 వికెట్ల తేడాతో విజయం సాధించి విశ్వవిజేతగా నిలిచింది. సఫారీ జట్టు నిర్దేశించిన 83 పరుగుల లక్ష్యాన్ని, టీమిండియా అమ్మాయిలు 11.2 ఓవర్లలో 1 వికెట్? కోల్పోయి ఛేదించారు. గొంగడి త్రిష 33 బంతుల్లో 44 పరుగులు (8ఐ4) చేసి నాటౌట్‌గా నిలిచింది.అంతకుముందు బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 82 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్ల విజృంభనతో సఫారీ జట్టు విలవిల్లాడింది. మికీ వాన్ (23 పరుగులు)టాప్ స్కోరర్?. నలుగురు ప్లేయర్లు పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరారు. భారత జట్టు బౌలర్లలో త్రిష 3, పరునిక, ఆయూషి, వైష్ణవి తలో 2, షబ్నమ్ 1 వికెట్ తీశారు.

### ఈనెల 4న అసెంబ్లీ

## ప్రత్యేక సమావేశం



**హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీ ఈ నెల 4వ తేదీ ప్రత్యేకంగా జరుగనుంది. ఉదయం 11 గంటలకు అసెంబ్లీ సమావేశం ప్రారంభం కానుంది. 11 గంటలకు కుల గణన సర్వేను సభలో ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. అయితే తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి రేవంత్ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అయితే దీని కంటే ముందే బీసీ కుల గణనపై ఓ నిర్ణయానికి రావాలని ప్రభుత్వం భావించింది. ఇందులో భాగంగానే కులగణన చేపట్టింది. అసెంబ్లీ సమావేశాల్లో బీసీ కులగ ణనపై చర్చించనుంది. దీని కోసం ఈ నెల 4వ తేదీన అసెంబ్లీ సమావేశం నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధమైంది.ఇప్పటికే కేబినెట్ సబ్‌క మిటీకి ప్లానింగ్ కమిషన్ అధికారులు కుల గణన నివేదిక అందజేశారు. బీసీ రిజర్వేషన్లను పెంచడం కోసం కీలక నిర్ణయం తీసుకుని, పం చాయతీ ఎన్నికలకు వెళ్లాలని రేవంత్ ప్రభుత్వం భావిస్తోంది. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానించి, ఆ తర్వాత కేంద్రానికి పంపే అవకాశాలు ఉన్నాయి.

## ప్రయాగ్‌రాజ్‌కు పోటెత్తిన భక్తులు..

### త్రివేణీ సంగమంలో 42 లక్షల మంది పుణ్యస్నానాలు



**ప్రయాగ్‌రాజ్:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు భక్తులు పోటెత్తారు. వసంత పంచమి నేపథ్యంలో మహాకుంభ మేళాకు భారీగా తరలివచ్చారు. మూడోది, చివరి అమృత్ స్నాన్ కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు త్రివేణీ సంగమానికి చేరుకుని పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఆదివారం ఉదయం 8 గంటల వరకు 41.90 లక్షల మంది భక్తులు నదీ స్నానాలు ఆచరించినట్లు అధికారులు తాజాగా వెల్లడించారు.ఇక కుంభమేళా ప్రారంభమైన జనవరి 13వ తేదీ నుంచి ఫిబ్రవరి 1 వరకు 33.61 కోట్ల మందికిపైగా పుణ్యస్నానాలు చేసినట్లు తెలిపారురు. ఫిబ్రవరి 26వ తేదీ వరకూ కొనసాగే ఈ కుంభమేళాకు 50 కోట్ల మంది హాజరయ్యే అవకాశం ఉందని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అంచనా వేస్తున్నది. అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేసింది. కాగా, వసంత పంచమి నేపథ్యంలో భక్తులు హరిద్వార్‌లోని హరి కి పౌరీ వద్ద గంగా నదిలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. తెల్లవారుజామునే పెద్ద సంఖ్యలో చేరుకున్న భక్తులు పవిత్ర స్నానం చేసి గంగమ్మకు హారతి సమర్పించారు.

### తెలంగాణలో పెరిగిన

## పగటి ఉష్ణోగ్రతలు



**హైదరాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా సాధారణ పగటి ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. అన్ని జిల్లాల్లో 30 డిగ్రీలకు పైగా నమోదయ్యాయి. శనివారంతో పోలిస్తే అన్ని జిల్లాల్లో 2 నుంచి 6 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరిగినట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఆదిలాబాద్ జిల్లాలో 36.5, భద్రాద్రి-కొత్తగూడెంలో 35.6, హనుమకొండ, హైదరాబాద్‌లో 34, ఖమ్మంలో 34.6, మహబూబ్‌నగర్ 36.1,మెదక్ 34.8, నల్లగొండలో 31.5, నిజామాబాద్‌లో 34.5, రామగుండంలో 34 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే వారం రోజులు ఇదే వాతావరణం ఉంటుందని వాతావరణశాఖ వెల్లడించింది.

## తెలంగాణ కాంగ్రెస్ భారీ ధర్నా

**హైదరాబాద్:** కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రం పై వివక్షకు నిరసనగా రాష్ట్ర కాంగ్రెస్ భారీ ధర్నా చేయనుంది. ధర్నాలో భాగంగా కాంగ్రెస్ నేతలు ప్రధాన మంత్రి, ఆర్థిక మంత్రి, తెలంగాణ కేంద్ర మంత్రుల దిష్టి బొమ్మలను దగ్ధం చేయనున్నారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రం పట్ల వివక్షకు నిరసనగా టీపీసీసీ నిరసన కార్యక్రమాలు చేపడుతోంది. ఫిబ్రవరి 3న (సోమవారం) స్థానిక అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పీసీసీ చీఫ్ పార్టీ నేతలు, కార్యకర్తలకు పిలుపిచ్చారు.కాగా కేంద్ర బడ్జెట్ తెలంగాణ హక్కులను, ఆకాంక్షలను కాలరాసిందని రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర స్థాయిలో ఆక్షేపించింది. రాష్ట్ర సమస్యలు, అభివృద్ధి అంశాలను పట్టించుకోలేదని విమర్శించింది. స్థూల దేశీయోత్పత్తి(జీడీపీ)కి 5 వాతం వాటాను అందిస్తున్న తెలంగాణను కేంద్రం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించింది. రాష్ట్రం నుంచి రూ.26 వేల కోట్ల పన్ను ఆదాయం కేంద్రానికి వెళ్లిందని, 8 మంది బీజేపీ ఎంపీలను తెలంగాణ గెలిపించి పంపించిందని గుర్తుచేసింది. అయినా.. తెలంగాణకు ప్రధాని మోదీ ద్రోహం చేశారని విమర్శించింది. ఈ బడ్జెట్‌లో కేంద్ర సెస్‌లను మరింత పెంచు కుందని, దానివల్ల రాష్ట్రాల పన్నుల వాటాలు తగ్గే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేసింది. కేంద్ర సౌజన్య పథకాలపై రాష్ట్రాలు ఆధారపడేలా నిధులు పెంచిందని, సీఎస్‌ఎస్‌లను రాష్ట్రాలు వర్తింపజేసుకోవాలా.. లేదా.. అన్న స్వయం నిర్ణయాధికారాన్ని విస్మరించిందని విమర్శిం చింది. శనివారం సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన సమావేశంలో కేంద్ర బడ్జెట్‌పై చర్చించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కు మార్‌రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, కోమ టిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, డి.శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలపై భట్టివిక్ర మార్క ఓ పత్రికాప్రకటనను విడుదల చేశారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కూడా ఈ అం శంపై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సమస్యలు, అభివృద్ధి ప్రాధాన్యాలను కేంద్రం అర్థం చేసుకోలేకపోయిందని రాష్ట్ర ప్రభుత్వం విమర్శించింది. కొన్ని రకాల వస్తువులపై కస్టమ్ డ్యూటీని తగ్గిస్తున్నట్లు చెబుతూనే.. కేంద్రం తన సెస్‌లను పెంచుకుందని ఆరోపించింది. ఇలాంటి చర్యల వల్ల రాష్ట్రాలకు న్యాయబద్ధంగా రావాల్సిన పన్నుల వాటా తగ్గిపోయే ప్రమాదముందని ఆందోళన వ్యక్తంచేసింది.




### కులగణనపై ముగిసిన కేబినెట్ సబ్‌కమిటీ

## సర్వే వివరాలు తెలిపిన ఉత్తమ్



**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో చేపట్టిన కులగణన, సామాజిక సర్వేపై నేడు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం సమా వేశమైంది. ఈ సర్వేలకు సంబం ధించిన నివేదికను ప్రణాళికా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ సుల్తానియా క్యాబినెట్ సబ్‌కమిటీకి సమర్పించారు. ఈ నేపథ్య ంలోనే మంత్రివర్గ ఉపసంఘం సమా వేశమై కులగణన అంశంపై చర్చించింది.కులగణనపై మంత్రివర్గ ఉపసంఘం ముగిసిన అనంతరం.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ఆశయం మేరకు రాష్ట్రంలో సామాజిక, కుల గణన సర్వే చేపట్టినట్లు తెలిపారు.దేశంలో స్వాతంత్ర్యానికి పూర్వం నుంచే జనగణన జరుగుతోందని% నిజానికి అసలైన పేదలను గుర్తించేందుకు కుల గణన జరగలేదని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, కులగణన నిర్వహించాలని అసెంబ్లీ తీర్మానం చేసిందన్నారు.రాష్ట్రంలో చేపట్టిన సామాజిక కులగణన సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్లు పాల్గొన్నారని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. ఈ గణనను అడ్డుకునేందుకు కొందరు ప్రయత్నించినా.. విజయవంతంగా పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు.కాగా, రాష్ట్రంలో 3.50 కోట్ల మంది సర్వేలో పాల్గొని కులగణన, సామాజిక సర్వేలో వివరాలు అందించారని.. ఇది రాష్ట్ర జనాభాలో 96.9 శాతం అని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని 3.1శాతం మంది.. అంటే 16 లక్షల మంది పలు కారణాల వల్ల వివరాలు అందించలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## రాత్రికి రాత్రి అక్రమార్కునే ధైర్యంగా

# కోరలు చాచుతున్న మట్టి మాఫియా

**రాత్రిల్లో అధికారులు ఉండరనే ధైర్యమా?**
**దోపిడీ కోసం అసలైన సమయం అనుకుంటున్నారా?**
**విలేకరి ముసుగులో అక్రమ మట్టి దందా**
**చూసి చూడనట్టుగా వివరిస్తున్న రెవెన్యూ ఇరిగేషన్ యంత్రాంగం**
**ఎలాంటి అనుమతులు లేకుండా మొరం నల్ల మట్టి తరలింపు**

**హత్నూర మండలం ఫిబ్రవరి 2 న్యూస్ 9తెలుగు దినపత్రిక**:సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని వివిధ గ్రామాలలోనూ చెరువు కుంటల్లో అసైన్డ్ భూముల్లో మొరం మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. పలు గ్రామాలలో చెరువుల్లో కుంటల్లో అసైన్డ్ భూములలో లక్ష్యంగా చేసుకొని మట్టి తవ్వకాలు జరగటం సర్వ సాధారణంగా మారింది గ్రామాలలో అడ్డు అదుపు లేకుండా అక్రమార్కులు రెచ్చిపోతూ



పదుల సంఖ్యలో టిప్పర్లు సహాయంతో యెదోచ్ఛగా మొరం మట్టిని తరలిస్తున్నారు చెరువు కుంటలు ప్రభుత్వం భూముల్లో జెసిబి లతో మట్టిని ఇష్ట సారంగా తోడేస్తూ మట్టి మాఫియా సొమ్ము చేసుకుంటున్నారు.

ముఖ్యంగా కొందరు విలేఖరి ముసుగులో ఎస్టేట్ వ్యాపారులు తమ కొనుగోలు చేసిన భూముల్లో చదును చేసుకోవడం జరుగుతుందని అన్నారుఅసైన్డ్ భూముల్లో నుండి మట్టిని తరలిస్తున్నారని వివిధ గ్రామాల ప్రజలు తెలిపారు చెరువుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా మొరం రవాణా ఎలా చేస్తారని ప్రజలు మండి పడుతున్నారు రెవెన్యూ అధికారుల అండదండలతోనే మొరం మట్టిని తరలిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో మట్టి మాఫియా ఇదే అదునుగా చేసుకొని రెచ్చిపోతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వం చెరువులను కుంటలను అసైన్డ్ భూములను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు

## టిపిసిసి ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీకేఆర్ నాగరాజు



**హైదరాబాద్ జిల్లా :** కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ పట్ల చూపిన వివక్షను నిరసిస్తూ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ నిరసన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:-
ఎనిమిదో సారి బడ్జెట్ వరుసగాప్రవేశ పెడుతూ 50,65,345 కోట్లతో కేంద్ర బడ్జెట్తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు గాడిద గుడ్డు కేటాయించిన నిర్మల సీతారాం తీరుపై మండిపడ్డ పడ్డారు. ప్రజలను మోసం చేసే విధంగా కేంద్ర బడ్జెట్ బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం చేస్తూనే వస్తుందన్నారు. బిఆర్ఎస్ వాళ్లకు ఇంకా బుద్ధి రాలేదు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు కు సోయి రాలే రాష్ట్ర ప్రజలంతా రాబోయే కాలంలో ఈ రెండు పార్టీలకు తగిన బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని రాష్ట్ర ప్రభుత్వాన్ని హక్కును చేర్చుకోవాలన్న ఎమ్మెల్యే నాగరాజు ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు శ్రీ గణేష్, ఈర్లపల్లి శంకర్, డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ లు మెట్టు సాయి కుమార్, మల్రెడ్డి రాంరెడ్డి, చల్ల నర్సింహారెడ్డి, రియాజ్, మహిళ కాంగ్రెస్ చీఫ్ సునీత రావు, సామ రాంమోహన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రాజ్యాధికారాన్ని సాధించే వరకు విశ్రమించను ఆర్ ఆర్ పిఎస్ అధ్యక్షుడు, సైకిల్ యాత్ర సారథి చాపర్తి కుమార్ గాడ్గే!



**హనుమకొండ:** జనాభాలో 65 శాతానికి పైగా ఉన్న బీసీ కులాలకు రాజ్యాధికారాన్ని సాధించేంతవరకు తాను చేస్తున్న పోరాటాన్ని విశ్రమించేది లేదని రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు,సైకిల్ యాత్ర రథసారథి చాపర్తి కుమార్ గాడ్గే స్పష్టం చేశారు. ఆదివారం హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్లో జరిగిన బిసి యుద్ధభేరి మహాసభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ రాజ్యాధికారం కోసం గతంలో 450 కిలోమీటర్ల పాదయాత్ర చెశానని అనంతరం కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 17 రోజులపాటు ఆమరణ దీక్ష చేశానని, గత 13 రోజులుగా రచ్చబండ కాడ రచ్చ చేద్దాం బీసీ రాజ్యాధికారాన్ని సాధిద్దాం అన్న నినాదంతో జనగామ జిల్లా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జన్మస్థానమైన జనగామ జిల్లా ఖిలాషాపూర్ నుండి బత్తిని మొగిలయ్య గౌడ్ అమరత్వం పొందిన ఖిలా వరంగల్ వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్ర చేపట్టానని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో బీసీ రాజ్యాధికారాన్ని సాధించడానికి పోరాడుతానని ఆయన తెలిపారు

## సామజిక మధ్యమాల్లో ప్రచారం అవుతున్న ఎమ్మెల్యేల సమావేశం పై స్పందించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**హనుమకొండ:**కావాల్సుకోని కొన్ని దొంగ యూట్యూబ్ ఛానెల్స్ ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాయి.ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి గారి ఇంటికి నేను వెళ్లినట్టు చెప్తున్నాయి. ముఖ్యమంత్రి గారికి, మంత్రులపై అసమ్మతిగా ఉన్నామని నా ప్రమేయం లేకుండా ఫోటోతో ప్రచురించిన తీరును ఖండిస్తున్న.దీని వెనుకాల ఉన్నవాళ్లను తప్పకుండ శిక్షించాలి.దీని వెనకాల ఉన్న పార్టీలను, వారు సంపాదించిన అక్రమ సంపాదన కొన్ని కోట్ల రూపాయలతో యూట్యూబ్ ఛానెల్స్ పెట్టి జీతాల రూపంలో ఇస్తూ ప్రభుత్వం పై విషం చల్లే ప్రయత్నాలు జరుగుతున్నాయి.కోడిగుడ్డు పై ఇకలు పీకే చర్యలను మానుకోండి సహచర ఎమ్మెల్యేలు కలుసుకోవడంలో తప్పేముంది.వారేమైనా బి ఆర్ ఎస్, బీజేపీ నేతల ఇంటికి వెళ్ళలేదు కదా.దీన్ని భూతద్దంలో పెట్టి చూపే ప్రయత్నాలు చేస్తున్నారు.ఈ విషయాంపై సమగ్ర విచారణ జరిగిపి కారకులను శిక్షించాలని ముఖ్యమంత్రి గారికి లేఖ రాసిన ఎమ్మెల్యే నాయిని.ఆధారాలు లేకుండా చూపించిన కొన్ని యూట్యూబ్ ఛానెల్స్ పై కోర్టు ద్వారా పరువునష్టం దాఖలాలు వేస్తున్న.

## వరంగల్-ఖమ్మం-నల్గొండ టీచర్ల శాసనమండలి సభ్యుని ఎన్నికల షెడ్యూల్




**హనుమకొండ:** ఎన్నికల నోటిఫికేషన్ :: 03/02/2025 నామినేషన్ ఆఖరి తేదీ :: 10/02/2025 నామినేషన్ ఉపసంహరణ :: 13/02/2025 ఎన్నికల తేదీ :: 27/02/2025 ఓట్ల కౌంటింగ్ :: 03/03/2025 ఎన్నికల కోడ్ ముగింపు :: 08/03/2025

## సేవాలాల్ జయంతి రోజును సెలవు దినంగా ప్రకటించాలి



**మహబూబ్ నగర్,( ఫిబ్రవరి 02) :**శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15వ తేదీన రాష్ట్రప్రభుత్వం సెలవు దినంగా ప్రకటిం చాలని మహబూబ్ నగర్ జిల్లా ముసపేట మండల గిరిజన సంఘం ఉప అధ్యక్షులు కాట్రావత్ భాస్కర్ నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ. గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి రోజును రాష్ట్రప్రభుత్వం వెంటనే ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ఈనెల 15వ తేదీన సేవాలాల్ మహారాజ్ జయంతి ఉన్నందున దేశవ్యాప్తంగా అన్ని గిరిజన తండాల్లో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను బంజారా జాతి బిడ్డలు ఘనంగా నిర్వహిస్తారని ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకొని సేవాలాల్ మహారాజ్ జయంతి రోజును ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## వైభవంగా అభయాంజనేయ స్వామి విగ్రహ పున ప్రతిష్టాపన మండలంలోని మడిపల్లి గ్రామంలో శని ఆదివారాల్లో కనుల పండుగగా వేడుకలు



**తొర్రూర్ :**మహబూ బాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలోని మడిపల్లి గ్రామంలో అభయాంజనేయ స్వామి విగ్రహ పున ప్రతిష్టాపన వేడుకలు శని ఆదివారాల్లో కనుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు నాగేశ్వర శర్మ, నరసింహమూర్తి, రాంబాబు, సోంబాబు శర్మల ఆధ్వర్యంలో హెూమాలు అర్చనలు అభిషేకాలు, గణపతి పూజ విశ్వక్సేన పూజలు నిర్వహించారు. గతంలో శిథిలావస్థలో ఉన్న ఆలయాన్ని నూతనంగా అలంకరించి విగ్రహాలను నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు హెూమాలు సీతారామస్వామి కళ్యాణాన్ని గురువయ్య ఆధ్వర్యంలో విద్యాసాగర్ వాణిశ్రీ దంపతుల సహకారంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం రావుల అశోక్ రెడ్డి పరపతి సంఘం ఆధ్వర్యంలో భక్తులకు మహన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆదివారం సాయంత్రం గ్రామంలో స్వామివారి శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ ప్రతినిధులు రామసహాయం కిషోర్ రెడ్డి, వట్టే మహేష్ రెడ్డి, అనిల్ రెడ్డి, మహబూబ్ రెడ్డి, వెంకటేశ్వర్ల రెడ్డి, నలుగురి రామలింగం, రాములు, సంపత్, మోతే అశోక్ రెడ్డి, కేతిరెడ్డి నరసింహారెడ్డి, మోహన్ రెడ్డి, జగన్ తోపాటు అధిక సంఖ్యలో భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆటాడుకోండి..అద్భుతాలు సాధించండి షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్

### ఆగిర్యాలలో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

**షాద్ నగర్ ఫిబ్రవరి02:** క్రీడాకారులు చక్కగా ఆటలాడి అద్భుతాలు సాధించాలని, దేశానికి మంచి పేరు సంపాదించి పెట్టాలని మాజీ ఎమ్మెల్యే వై .అంజయ్య యాదవ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం ఆగిర్యాల గ్రామంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు ఉత్సవంలో



ఆయన పాల్గొన్నారు.గత పది రోజులుగా కొందుర్గు మండలం ఆగిరాల గ్రామంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ఈరోజు తో ముగిసింది ఈ ఒక్క టోర్నమెంట్లో పరిసర ప్రాంతాల క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూపాయలు 30,000 మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అందించారు. అంతేకాకుండా స్థానిక మండల నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఫైనల్ మ్యాచ్ ను తిలకించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు నగదు కూడా అందజేశారు ఆటలో గెలుపోటములు సహజమని ఓడినవారు కృంగిపోకుండా గెలిచినవారు పొంగిపోకుండా జీవితంలో ఇంకా నేర్చుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని తమ యొక్క ఊరికి, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ మన్నే కవిత నారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్, నాయకులు రామకృష్ణ, గోవిందు, అబ్దుల్ కలాం, భీమయ్య, శేఖర్, ప్రేమ్, లింగం గౌడ్, బడికల మహేష్, శేఖర్, జమాల్ ఖాన్, వెంకటేష్ యాదవ్, విజయ్, వెంకటేష్ తదితరులు, గ్రామస్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రాంతాలు వేరైనా వారి ప్రేమ ఒక్కటే అని నిరూపించుకొని ఈరోజు పెళ్లి చేసుకొని ఒకటైన దంపతులు ఆశీర్వదించిన నాయకులు కనుకుంట్ల రమేష్ సామాజిక తెలంగాణ పెద్దపల్లి జిల్లా స్టాప్ రిపోర్టర్ మాల మహానాడు జిల్లానాయకులు

**న్యూస్ 9 గోదావరిఖని న్యూస్** :చెన్నై అమ్మాయి- తెలంగాణ అబ్బాయి.ఇద్దరు ఉద్యోగ రిత్యా సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు. చెన్నైలో ఉద్యోగం.వారి పరిచయం కాస్త ప్రేమగా మారింది.ఆ ప్రేమకు పెద్దల అంగీకారం దొరికింది.ఆ అంగీకారంతో ఈ రోజు స్థానిక రెడ్డి కన్వెన్షన్ హాల్ లో గోదావరిఖని వాస్తవ్యులు పిల్లి శివలిం గం-లలిత దంపతుల కుమారుడు రామకృష్ణకు,తమిళనాడు వాస్తవ్యులు




కీ.శే. చిదంబరం-గీత గార్ల కుమార్తె చి!!శ్రీ పవిత్ర లకు సాంప్రదాయ బద్ధంగా ఇరువురి పెద్దలు,బంధు మిత్రుల మధ్య అంగరంగ వైభవంగా వివాహం జరిపించారు.మాల మహానాడు నాయకులు కడమండ శ్రీహరి,మాదిగ జన చైతన్య సమితి జిల్ల అధ్యక్షులు సామాజిక తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ కనుకుంట్ల రమేష్ శుభోదయం గోదావరిఖని స్టాప్ రిపోర్టర్ పురమళ్ళ తిరుపతి కార్మిక నాయకుడు బొంకూరు సారయ్య హాజరై వదూ వరులను ఆశీర్వదించారు.

## నూతన వదు వరులని ఆశీర్వదించిన వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్ల పెళ్లి రవీందర్ రావు



**ఖానాపురం మండలం, పిబ్రవరి 02, న్యూస్ 9 ప్రతినిధి :** ఖానాపురం మండలం బుధరావు పేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగిడి హేమలత-వెంకటేశ్వర్ల ఏకైక కుమారుడు చి. సాయిరాం - చి.ల.సౌ" వినీత వివాహ మహెూత్సవానికి హాజరై నూతన వదు



వరులని అక్షింతలు వేసి ఆశీర్వదించిన వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్ల పెళ్లి రవీందర్ రావు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జా యింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్, వరం గల్ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు ఓర్సు తిరు పతి, మున్సిపల్ ఫ్లోర్ లిడర్ వేముల సాంబ య్య గౌడ్, యువజన కాంగ్రెస్ నర్సంపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పల్స ప్రశాంత్, ఖానాపూర్ మండల్ ప్రధాన కార్యదర్శి పొదుపు గంటి మధుసూదన్ రావు,యువజన కాంగ్రెస్ నర్సంపేట పట్టణ కార్యదర్శి దేశీ సాయి పటేల్ యువజన కాంగ్రెస్ ఖానాపూర్ మండల్ ప్రధాన కార్యదర్శి బొల్లం హరీష్, బుధరావు పేట ఎంపీటీసీ బిక్కి లింగమ్మ మురళి , బుధరావు పేట సమన్వయ కమిటీ అధ్యక్షుడు పల్స రమేష్,సీనియర్ నాయకులు ఖాదర్ పాషా, ప్రభాకర్, యాకుబ్ పాషా ,నారాగాని ముఖేష్, బండారి, వెంకన్న సర్దార్,తుమ్మేటి రాజు,అబీబ్, తరుణ్, శివ చారి, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు నిధుల కేటాయింపుపై పిసిసి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ట్యాంక్ బండ్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**షాద్ నగర్ ఫిబ్రవరి02:** తెలంగాణ ప్రభుత్వం పలుమార్లు లక్ష 63 వేల కోట్ల కోసం కేంద్రాన్ని అర్థిస్తే, మొండిచెయ్యి చూపిందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ మండిపడ్డారు. గోదావరి మూసీ అనుసంధానానికి సంబంధించి ప్రస్తావనే రాలేదని, మూసీ పునరుజ్జీవం కోసం రూ.4 వేల కోట్లు అడిగితే రూపాయి ఇవ్వలేదన్నారు. మెట్రో విస్తరణకు కేంద్రం వాటా కింద నిధులు కేటాయించలేదని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఐఐటీ, ఐఐఎం, ఐఐఐటీ, నవోదయ, సైనిక్ స్కూల్ ను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. తెలంగాణకు రావాల్సిన పన్నుల వాటా, కేంద్ర ప్రత్యేక పథకాల గ్రాంట్ల విషయంలో రాష్ట్రానికి ప్రతీసారి అన్యాయమే జరుగుతోందని ఈ సారైనా న్యాయం చేస్తారనీ ఆశిస్తే ఈ సారి అన్యాయమే జరిగిందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు.కేంద్ర బడ్జెట్ పై రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకున్న ఆశలు నీరుగారాయని తెలిపారు. రాష్ట్రానికి చట్టబద్ధంగా రావాల్సిన వాటా, నిధులు తప్ప ఎలాంటి ఇతర కేటాయింపులు లేవు. విభజన చట్టం హామీలు సహా ఎలాంటి ప్రత్యేక ప్రస్తావన ఊసేలేదు అని అన్నారు. ఈధర్నా లో పాల్గొన్న ఎంపీ అనిల్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, ఎమ్మెల్యేలు శ్రీ గణేష్, నాగరాజు, డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ లు మెట్టు సాయి కుమార్, మల్ రెడ్డి రాంరెడ్డి, చల్లా నర్సింహారెడ్డి, రియాజ్, మహిళ కాంగ్రెస్ చీఫ్ సునీత రావ్, తో పాటు షాద్ నగర్ నియోజక వర్గానికి చెందిన మండల అధ్యక్షులు జంగా నర్సింహులు ,శ్రీకాంత్ రెడ్డి, కృష్ణ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,మాజీ జడ్పీటీసీలు సభ్యులు తాండ్ర విశాల,ఎంపీపీ శివ శంకర్ గౌడ్,మాజీ సర్పంచ్ నరసప్పగూడ కృష్ణ,ఎంపీటీసీ లు కొమ్ము కృష్ణ, కుమార స్వామి గౌడ్, కంసాన్ పల్లి శేఖర్, సీనియర్ నాయకులు రఘు నాయక్, దంగు శ్రీనివాస్ యాదవ్,నరసింహ రెడ్డి,రాయికల్ శ్రీనివాస్,అలీం, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాష్టపతి గిరిజన మహిళను అవమానించిన కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ

**గిరిజన మహిళలు అంటే అంత చులకన భావమా కాంగ్రెస్ నాయకులకు**
**ఆదివాసి మహిళ లోకానికి మరియు రాష్ట్రపతికి క్షమాపణ చెప్పాలి**
**ఆదివాసీ సేన ములుగు జిల్లా కన్వీనర్ ఆలం శ్రీను గారు**

**మండలం తాడ్వాయి జిల్లా ములుగు తేదీ, 02/02/2025 ఆదివారం:** మాట్లాడుతూ ప్రస్తుతం జరుగు తున్న పార్లమెంటు సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ భారతదేశ గిరిజన మహిళల అయినా అత్యుత్తమైన పదవిని వరించిన డాక్టర్ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము గారిని అనుచితి వ్యాఖ్యలు చేయడం సరైనది కాదు అని అన్నారు 1947 నుండి 2025 వరకు 76 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో కాంగ్రెస్ పార్టీ దళిత గిరిజన మహిళలను ఏనాడు గౌరవించలేదు కానీ బిజెపి పార్టీ భారతదేశ అత్యుత్తమమైన భారతదేశ ప్రథమ పౌరురాలు పదవి ఇవ్వడం జరిగినది అని అన్నారు . భారతీయ జనతా పార్టీ దళితులకు గిరిజనులకు రాష్ట్రపతి ఇవ్వడం జరిగింది సోనియా గాంధీ ఒక మహిళ అయి ఉండి కూడా మరో గిరిజన మహిళను కించపరచడం కాంగ్రెస్ పార్టీ అనేది ఆనాడు నుండి ఈనాడే వరకు దళిత గిరిజను లను కించపరచడం ఆనవాదిగా వస్తూనే ఉంది అని అన్నారు రాష్ట్రపతి ద్రౌపతి ముర్మూర్ గారికి క్షమాప చెప్పాలని అన్నారు . కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ ఒక ద్రౌపతి మురుమోను మాత్రమే అనలేదని భారతదేశంలో ఉన్న గిరిజన ఆదివాసి సమాజాన్ని మొత్తాన్ని కించపరిచే విధంగా మాట్లాడిందని అన్నారు . ఆదివాసి గిరిజనులకు భారతీయ జనతా పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు నోచుకులోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒక ఆదివాసి మహిళను కించపరిచే విధంగా మాట్లాడడం వాళ్ళ విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు . కాంగ్రెస్ పార్టీ ఆదివాసులపై కపటి ప్రేమ చూపిస్తున్నారని అన్నారు అలాగే భారతీయ జనతా పార్టీ కూడా దేశ గిరిజన మహిళలకు క్షమాపు చెప్పాలని లేనిచో భారతీయ జనతా పార్టీ గిరిజన ఆదివాసీ సంఘాలు ఆదివాసీ మహిళా సంఘాలు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మేడారం సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన సురేందర్ కొమరం చంద్రయ్య లు తదితరులు పాల్గొన్నారు

## బిల్డర్ వేణుగోపాల్ హత్య

# ప్రభుత్వ హత్యే

- బిల్డర్ కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుంది
- రియల్ ఎస్టేట్ కు పూర్వ వైభవం తీసుకురావాలి
- బిల్డర్ అసోసియేషన్ పరామర్శించికి పోవడం బాధాకరం
- వచ్చే అసెంబ్లీలో బిల్డర్ సమస్యల గురించి మాట్లాడుతా
- మాజీ మంత్రి హరీశ్ రావు
- బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి కుటుంబానికి పరామర్శ
- పార్టీ పరంగా అండగా ఉంటామని హామీ





**హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలనతోనే బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడని, ఆయన ఆత్మహత్య ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు.హైదరాబాద్ కొంపల్లి లో బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే వివేకానంద గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్ లతో కలిసి మాజీ మంత్రి హరీశ్ రావు పరామర్శించారు. వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్యకు గల కారణాలు అడిగి తెలుసుకుని భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు బిల్డర్ వెనుకాల పడి అప్పులు ఇచ్చిన బ్యాంకులు 14 నెలల కాంగ్రెస్ పాలన పుణ్యమా అని బిల్డర్ అంటే అప్పు పుట్టని పరిస్థితి వచ్చిందని విమర్శించారు. భార్య పేరు మీద లోన్ అప్లై చేసి కో అప్లికేంట్‌గా వేణుగోపాల్ రెడ్డి ఉంటే నువ్వు బిల్డర్ కాబట్టి అప్పు ఇవ్వమని బ్యాంకర్లు అన్నారట అని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ పాలనలో ఒక అపార్ట్‌మెంట్ కూడా అమ్ముడు పోక, బ్యాంకులకు పోతే అప్పు రాక, దిక్కుతోచని పరిస్థితుల్లో ఆత్మస్థైర్యం కోల్పోయి వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. 39 ఏండ్ల వేణుగోపాల్ రెడ్డికి ఐదేండ్ల పాప ఉంది. రాత్రంతా నాన్న.. నాన్న అని పాప ఏడుస్తూ ఉందని తల్లి రోదిస్తుంటే హృదయం ద్రవించిపోయిందన్నారు. మిగతా బిల్డర్లు ఇలాంటి ఆత్మహత్యలు చేసుకోకుండా చూడాలని రేవంత్ రెడ్డిని ఆ కుటుంబ సభ్యులు కోరుతున్నారు. గొప్ప మానవత్వం వారిదన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, చేనేత కార్మికులు, ఆటో డ్రైవర్లు.. ఇప్పుడు బిల్డర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో నిర్మాణ రంగానికి స్వర్గధామంగా ఉన్న హైదరాబాద్ లో ఫ్లాట్లు అమ్ముడు పోలేదని బిల్డర్ ఉరేసు కునే పరిస్థితి రావడం శోచనీయమన్నారు.

ఈ ఆత్మహత్యలన్నిటికీ ప్రత్యక్షంగా, పరోక్షంగా కాంగ్రెస్ నిర్లక్ష్య పాలన, అనాలోచిత అసమర్థ విధానాలే కారణమని దుయ్యబట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి అనాలోచిత నిర్ణయాలతో రియల్ ఎస్టేట్ రంగాన్ని చేజేతులా నాశనం చేస్తున్నడని మండిప డ్డారు. ఇప్పటికైనా హైడ్రా దుకాణం బంద్ చేయండి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. హైడ్రా భయం వల్ల హైదరాబాదులో పెట్టుబ డులు పెట్టలేని దుస్థితి నెలకొం దన్నారు. పదేళ్ల కేసీఆర్ అభివృ ద్ధిని రేవంత్ ఒక్క ఏడాదిలో దివాళా తీసిందని విమర్శించారు. బిల్డర్స్ అసోసియేషన్లు తోటి బిల్డర్ ప్రాణాలు కోల్పోతే స్పందిం చాల్సిన అవసరం ఉందని, చిన్న బిల్డర్లు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారితో మాట్లాడండని సూచించారు. హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీలో ఎందుకు అనుమతులు ఆలస్యం అవుతున్నాయని ప్రశ్నించారు.

అధికారుల వేధింపులు ఎక్కువై పోయాయి. ముఖ్యమంత్రిగా, మున్సిపాల్ మంత్రిగా రేవంత్ రెడ్డినే చొరవచూపాలని హరీశ్‌రావు సూచించారు. రాజకీయాలు, పదవులు శాశ్వతం కాదు.. ప్రజల ప్రాణాలు ముఖ్యం. వేణుగోపాల్ రెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ రంగం పూర్వవైభవం పొందే విధంగా ప్రభుత్వం చొరవచూ పాలన్నారు. ఎల్ఐసీలో ఉన్న రూ. 18 లక్షలు తీసుకొచ్చి అప్పులు కట్టి చనిపోయాడని, ఒక నిజాయితీ పరుడని అన్నారు. ధైర్యంగా ఎదుర్కోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాల వల్లే చివరకు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని, ఆ కుటుంబానికి అండగా నిలబడి పార్టీ తరపున సహాయం అందిస్తామన్నారు. అసోసియేషన్లు ముందుకు వచ్చి కుటుంబాన్ని ఆదుకోవాలి అని హరీశ్‌రావు కోరారు.త్వరలో జరిగే అసెంబ్లీలో బిల్డర్ సమస్యలపై మాట్లాడతానని అన్నారు.

## ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగాలి

### కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి



**తొర్రూరు :**ప్రజా సేవే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, తొర్రూరు మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య,కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ ల జన్మదిన వేడుకల సందర్భంగా కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో ఝాన్సీ రాజేందర్ రెడ్డి కేక్ కట్ చేసి శాలువలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం సేవలందించే నాయకులకు గుర్తింపు తానంతట అదే వస్తుందని,ప్రజల్లో ఉండే కాంగ్రెస్ నాయకులకు పార్టీ ఉత్తమ నాయకత్వాన్ని.అందిస్తుందన్నారు.రాబోయే రోజుల్లో కష్టపడ్డ నాయకులకు మంచి స్థానం లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, పాలకుర్తి కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,కొడకండ్ల మండల అధ్యక్షుడు సురేష్ నాయక్,ఏఎంసి డైరెక్టర్ అచ్చిరెడ్డి,తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు రాజేష్ నాయక్,యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, కాంగ్రెస్ నాయ కులు మంగళపల్లి రామచంద్రయ్య,జీనుగా సురేందర్ రెడ్డి, ధర్మారపు మహేందర్,దొంగరి శంకర్, వెంకన్న యాదవ్,వెన్నెం సోమిరెడ్డి,కిషన్ యాదవ్,వెంకట్ రెడ్డి,ఇమ్మడి శ్రీనివాస్, రామ్మో హన్ రెడ్డి,ముద్దసాని సురేష్,గిరిధర్, కుమార్ యాదవ్,వెలుగు మహేశ్వరి,చిదిరాల రవి, అనిత, సహదేవ్,బుచ్చి రాములు, రమేష్ నాయక్, మేఘ్య నాయక్, వెంకన్న, మహం కాళిసురేందర్,వెంకన్న,యాకయ్య,వెంకట సాయిలు, సతీష్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న రూహాని కూచిపూడి అకాడమీ చిన్నారులు

### చిన్నారులను ఆశీర్వదించిన దైవజ్ఞ శర్మ




**హైదరాబాద్ :** తెలుగు వారి సంస్కృతిలో కూచిపూడి నృత్యానికి అత్యంత ప్రజాదరణ ఉందని, అంతరించిపోతున్న ఈ నృత్యకళను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి తెలుగువారిపై ఉందని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ అన్నారు. నగరంలోని బిర్లా భాస్కర్ ఆడిటోరియంలో మేరా భారత్ మహాన్, నాలుగవ సీజన్ లో భాగంగా హైదర్ నగర్ డివిజన్ ఆదిత్య నగర్ లోని రుహని కూచిపూడి డ్యాన్స్ అకాడమీ నిర్వాహకులు నేరెళ్ల కల్పన ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుహాని కూచిపూడి నృత్య అకాడమీ లోని చిన్నారులందరు తమ అద్భుతమైన నృత్య ప్రదర్శన ప్రదర్శించారని కొనియాడారు. చిన్నారులు చేసిన నాట్య ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిందనడంలో సందేహం లేదన్నారు. చిన్న వయసులోనే ఆ చిన్నారులు చేసిన ప్రదర్శన ఆకట్టుకోవడంతో పాటు కూచిపూడి నృత్యాన్ని భావితరాలకు అందించడానికి తమ వంతు కృషి చేయాలనే సంకల్పం కలుగుతుందనడంలో సందేహమే లేదన్నారు. చిన్న వయసులోనే అద్భుతమైన ప్రతిభ కనబరిచిన చిన్నారులను ఆయన ఆశీర్వదించారు. తెలుగు కళలను భావితరాలకు అందించడానికి కృషి చేస్తున్న చిన్నారుల తల్లిదండ్రులను ఆయన అభినందించారు. ఈ కూచిపూడి నృత్య ప్రదర్శనలో బిందు మాధవి భావన, నీలా, లిఖిత, రిధి అనే చిన్నారులు తమ కూచిపూడి నృత్య ప్రదర్శనను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నిర్వాకులు సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు



**తేదీ, ఫిబ్రవరి 02, 2024 నిర్మల్:** జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించి కలెక్టరేట్ లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్ర మాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## కేసీఆర్ టోర్నమెంట్ కు దరఖాస్తులు




- నారాయణరావుపేట మండలంలో కేసీఆర్ క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్
- విజేతకు లక్ష రూపాయలు
- మండల యువకులు సద్వినియోగం చేసుకోవాలి
- బీఆర్ఎస్ పార్టీ,యువత మండల అధ్యక్షులు ఎల్లయ్య,దికొండ భాస్కర్

**నారాయణరావుపేట :**

నారాయణరావుపేట మండలంలో కేసీఆర్ క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోనయ్యగారి ఎల్లయ్య తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ టోర్నమెంట్ ఆసక్తి గల వారు ఈ నెల 5 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచిం చారు. క్రికెట్ లో మొదటి విజేతకు రూ. లక్ష, రన్నరప్ కు రూ.50 వేలు, వాలీబాల్ లో మొదటి విజేత కి రూ. 30 వేలు, రెండో బహుమతి రూ. 20 వేలు అందిస్తామని తెలిపారు. క్రీడల్లో పాల్గొనే వారి ఆధార్ కార్డ్ జిరాక్స్ అం దించాలని, ప్రతి క్రికెట్ టీమ్ లో 15 మంది ఉం డాలని, వాలీబాల్ టీమ్ లో 8 మంది మాత్రమే ఉండాలన్నారు. టోర్నమెంట్ ను నారాయణరావుపేట మండల యువకులు సద్వి నియోగం చేసుకోవాలని అన్నారు. ఏ గ్రామం వారు ఆ గ్రామ ంలోనే ఆడాలన్నారు.

ఇతర వివరాలకు డికొండ భాస్కర్ 9704 861885, ఆకుల సతీశ్ 8374110767, కూరపాటి రుషి 9100 330800, కమల్ యాదవ్ 9666734451,కొంగరి బాబు 9705679056 లకు ఫోన్ చేయవచ్చని తెలిపారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఝాన్సీ రెడ్డి



**తొర్రూరు :**మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో అల్లం చిన్న కోటయ్య కుమార్తె అల్లం దేవి– అరుణ్ కుమార్,రెడ్డి ఫంక్షన్ హాల్ లో బొమ్మల గ్రామానికి చెందిన దొంతర బో యిన వెంకన్న– సునీత కుమారుడు పలు వివాహ వేడుకల్లో హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన వధూవరులకు పట్టు వస్త్రాలను బహుకరించి,వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,మాజీ సర్పంచ్లు పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి,మాజీ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దొంగరి రేవతి శంకర్, నాయకులు భాస్కర్ రెడ్డి, వినోద్ కుమార్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కేంద్ర బడ్జెట్ లు సామాన్య ప్రజలకు తీరని లోటు

### సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య



**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 2 పరిగి :** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన రూ.50,65,345 కోట్ల బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని పేదలకు, సామాజిక తరగతులకు, రైతులకు వ్యతిరేకంగా బడ్జెట్ ను నిరసిస్తూ నేడు సిపిఎం పరిగి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య మాట్లాడుతూ..మాట్లాడుతూ కేంద్రం ప్రకటించిన బడ్జెట్ లో వ్యవసాయ, విద్య, వైద్య రంగాలను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. గ్రామీణ పేదలకు ఎంతో ఉపయోగపడుతున్న ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్ లో నిధులు తగ్గించడానికి పేదల కడుపు కొట్టడమే అని అన్నారు.విద్య, వైద్యం, ఉపాధి రంగాలకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు నిధులు కేటాయింపులు మొండి చేయి చూపారని విమర్శించారు. ప్రధానమంత్రి ఆవాజ్ యోజన కింద సంవత్సరానికి రెండు కోట్ల ఇండ్లను నిర్మిస్తామని చెప్పిన ప్రభుత్వం బడ్జెట్లో అందుకు తగిన విధంగా నిధులు కేటాయించలేదని విమర్శించారు. నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర బడ్జెట్ ను సవరించి తగిన స్థాయిలో అన్ని రంగాలకు న్యాయబద్ధంగా బడ్జెట్ కేటాయించే విధంగా పునరాలోచించాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు హబీబ్, సత్తయ్య,రఘురాం,శేఖర్ రాజేందర్, సాయి, వినోద్, నర్సిములు,బాబు తదితరులు పాల్గొన్నారు

# స్టార్ హోమియో కేర్ క్లీనిక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి





**శంకరపట్నం/ ఫిబ్రవరి 02** శంకరపట్నం మండల కేంద్రంలో నూతనంగా నెలకొల్పిన స్టార్ హోమియో కేర్ క్లీనిక్‌ను ఆదివారం మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,,ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో హోమియో పతి,ఆయుర్వేద వైద్యపద్ధతులు మరింత ప్రాచుర్యం పొందుతున్నాయని తెలిపారు.దుష్ప్రభావాల నివారణ కోసం ఆధునిక వైద్యంతో పాటు సంప్రదాయ చికిత్సా విధానాలను సమన్వయంతో ఉపయోగించుకుంటే ఉత్తమ ఫలితాలు ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రజలకు ఉత్తమమైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తూనే ఉంటుందని ఆయన అన్నారు.

అలాగే,వైద్యసేవలు అందుబాటులోకి రావడానికి ఇటువంటి ప్రైవేట్ క్లీనిక్‌లు కూడా సహాయపడతాయని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో హోమియోపతి వైద్యం మీద విశ్వాసం పెరిగిపోతున్నదని,దీని ద్వారా ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులకు పరిష్కారం లభిస్తోందని వివరించారు.తక్కువ ఖర్చులో,దుష్ప్రభావాలు లేకుండా చికిత్స పొందే అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకో వాలని సూచించారు.గ్రామీణ ప్రాంతంలో ఇలాంటి వైద్యసేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమని పేర్కొన్నారు.క్లీనిక్ నిర్వాహకుడు డాక్టర్ మహమ్మద్ ఉస్తాద్ అహ్మద్ మాట్లాడుతూ,,హోమియోపతి ద్వారా అనేక దీర్ఘకాలిక వ్యాధులకు సమర్థమైన పరిష్కారం లభిస్తుందని, చిన్నారులు,వృద్ధులు, గర్భిణులు కూడా హోమియో చికిత్సను ఎటువంటి భయాందోళన లేకుండా తీసుకోవచ్చని చెప్పారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలను అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.అంతే కాకుండా,ఈ క్లినిక్‌లో అలర్జీలు,చర్మవ్యాధులు, ఊపిరితిత్తుల సమస్యలు, మైగ్రేన్,ఎముకల నొప్పులు, కీళ్లు,షుగర్,థైరాయిడ్ వంటి వ్యాధులకు ప్రత్యేక చికిత్స అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, డైరెక్టర్లు గాజుల వెంకటేశ్వర్లు,తణుకు ప్రభాకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, జిల్లా కార్యదర్శి బండారి తిరుపతి, చంద్రమౌళి,నాయకులు దుర్గం తిరుపతి, సదానందం,ఊకంటి మధుకర్,షారుఖ్,తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు..వేల గొంతులు.. గోడపత్రిక ఆవిష్కరణ...

**:శంకరపట్నం ఫిబ్రవరి 02** శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం ఎస్సీ వర్గీకరణ అమలుపై చలో హైదరాబాద్ పేరిట లక్ష డబ్బులు వేల గొంతులు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శనతో ఎస్సీల వర్గీకరణ చేయకుండా మాదిగలకు అన్యాయం చేస్తున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వనికి మరియు ప్రపంచానికి లక్ష డప్పుల మహా ప్రదర్శనతో మాదిగల ఆవేదన ప్రపంచానికి చూపిస్థామని మాదిగల ఆవేదన తెలిసేలా చేస్తామని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. ఫిబ్రవరి 7న జరుగు లక్షల డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శన వాల్ పోస్టర్ ఆవిష్కరణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు అంతడుపుల సతీష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ,, ఆగస్టు ఒకటిన ఎస్సీల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేస్తానని చెప్పి ఐదు నెలలు గడుస్తున్నా నిమ్మకు నీరెత్తినట్టు మాలలకు తలొగ్గి వర్గీకరణ చేయకుండా మాదిగలకు అన్యాయం చేస్తున్నాడని దీన్ని వ్యతిరేకిస్తూ ఎస్సీల వర్గీకరణ చేయకుంటే రాబోయే రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వానికి మాదిగల ఆవేదన ఏంటో చూపిస్తామని ఆయన అన్నారు ఫిబ్రవరి 7 లోగా వర్గీకరణ అమలు చేయకుంటే కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మాదిగలు మరో పోరాటానికి సిద్ధమవుతారని హెచ్చరించారు. వర్గీకరణ అమలు కోసం మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న మాదిగల సాంస్కృతిక ఆయుధమైన డప్పు ప్రదర్శనతో తమ ఆవేదన ఆగ్రహం ఏంటో ప్రభుత్వానికి తెలిసేలా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దాసారపు భద్రయ్య,కొండ్ర రాజయ్య, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు,దేవునూరి కిష్టయ్య, సముద్రాల సంపత్,కనకం శంకర్, ఆడెపు నరసయ్య,బొజ్జ చంద్రమౌళి,తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్ ని విమర్శించే స్థాయి పరిగి ఎమ్మెల్యే కు లేదు

- చిల్లర రాజకీయాలు చేసేది కేటీఆర్ కాదు - కాంగ్రెస్ నాయకులు
- రేవంత్ రెడ్డి తరహా లోనే ఎమ్మెల్యే వ్యవహార శైలి
- హామీలు అమలు చేయకుండానే చేశామంటూ తప్పుడు ప్రచారాలు
- పోలీసులు లేకుండా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బయటకు వెళ్లలేని పరిస్థితి
- ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే కాంగ్రెస్ కు గుండు సున్నానే
- పరిగి బిఆర్ఎస్ పార్టీ నాయకులు బి.రవికుమార్



**వికారాబాద్ జనవరి 2 పరిగి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభలో కాంగ్రెస్ ప్రభుత్వం పై కేటీఆర్ చేసిన వాక్యాలను పరిగి కాంగ్రెస్ ఎమ్మెల్యే జీర్ణించుకోలేకపోతున్నారు.ఆ సభలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సత్యాలను తెలంగాణ ప్రజలకు చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాడు తప్ప ఎలాంటి తప్పుడు మాటలు మాట్లాడలేదు అయ్యా రామ్మోహన్ రెడ్డి, నువ్వు గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజక వర్గంకు వరగబెట్టింది ఏమీ లేదు ఈ నాలుగేళ్ల కాలంలో నువ్వు చేసేది కూడా ఏమీ లేదు అంటూ ఆదివారం కాంగ్రెస్ నాయకులు నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేటీఆర్ పై స్థానిక ఎమ్మెల్యే వాక్యాలను ఖండించిన బిఆర్ఎస్ నాయకులు,బి.రవి కుమార్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆదివారం మీడియా సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్రంలో అన్ని హామీలు అమలు చేశాం అని సీఎం రేవంత్ రెడ్డి తరహా లోనే అబద్ధపు మాటలు మాట్లాడుతూ.. మరో మారు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఎంత వరకు అమలు చేశారు.ప్రజల సమక్షంలో నిరూపించాలన్నారు. భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిచేందుకు ఎంతో కృషి చేసిన కేటీఆర్ ను విమర్శించే స్థాయి మీకు లేదు అంటూ స్థానిక ఎమ్మెల్యే వాక్యాలను ఖండించారు.

**- కేటీఆర్ ని విమర్శించే స్థాయి స్థానిక ఎమ్మెల్యేకు లేదు**

– తెలంగాణ ఉద్యమంలో పత్తలేని నువ్వు తెలంగాణ ఉద్యమకారుడుని విమర్శించే స్థాయి మీకు మీ కాంగ్రెస్ నాయకులకు లేదన్నారు. ఉద్యమ సమయంలో ధర్నా కార్యక్రమాలకు హాజరు కాకుండా మద్దతు తెలుపకుండా ఎక్కడో ఓ చోట ఫోటోలకు ఫోజులు ఇవ్వడం సోషల్ మీడియాలో అంతా నేనే చేశాను అన్నట్టు వ్యవహరించారు.అంటూ స్థానిక ఎమ్మెల్యే పై మండిపడ్డారు.పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఎన్నో ఎక్కడో ఉన్న మన తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన కేటీఆర్ ను విమర్శిస్తారా,హామీల అమలుపై నిలదీస్తే విమర్శిస్తారా మీరు చేస్తున్న అరాచక పాలనపై ప్రశ్నిస్తే విమర్శిస్తారా,రాష్ట్ర రైతాంగాన్ని నిండా ముంచిన ప్రభుత్వ తీరును ఎండగడితే ప్రశ్నిస్తారా,తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు మిమ్మల్ని ప్రశ్నిస్తూనే ఉంటాం విమర్శిస్తూనే ఉంటామన్నారు.ఇప్పటికైనా మా బిఆర్ఎస్ నాయకులపై విమర్శలు ఆపి ప్రజలకు ఇచ్చిన హామీల అమలు పై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు.

**- 100 రోజుల్లో చేస్తామన్న హామీలు ఏడ పోయినవి**

వంద రోజుల్లో పూర్తి చేస్తామన్న హామీలు ఏ ఒక్కటి కూడా అమలుకు నోచుకోవడం లేదు ఏడాది కాలం అంతా ఒక్క ఫీవర్స్ తోనే గడిపారు. గ్యారంటీ కార్డుపై మీరు పొందుపరిచిన 6 గ్యారంటీల హామీలను ఇంకా ఎప్పుడు నెరవేరుస్తారని ప్రశ్నించిన బిఆర్ఎస్ నాయకులను అడ్డుకోవడం అరెస్టు చేయడమే పనిగా పెట్టుకుంది కాంగ్రెస్ సర్కార్,రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటునే మరో పక్క రైతులను మోసం చేస్తుందన్నారు.ఏడాది కాలంగా పదే పదే దరఖాస్తులు సేకరిస్తూ తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు అంటూ విమర్శించారు.

**- రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ తప్పుడు ప్రచారం తప్పుడు ప్రచారం**

తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ పూర్తి చేయకుండానే రైతు భరోసా అందించకుండానే రైతులకు అన్ని చేశాం అంటూ తప్పుడు లెక్కలు చూపిస్తూంది కాంగ్రెస్ ప్రభుత్వం అసలు రాష్ట్ర రైతంగానికి రుణమాఫీ ఎంతవరకు పూర్తి చేశారో ప్రజలకు నివేదిక ఇవ్వాలన్నారు.కాంగ్రెస్ సర్కార్ రుణమాఫీ చేసింది 40 శాతం..రైతులను ధోకా చేసింది వంద శాతం అన్నారు.

ఏ హామీ కూడా రుణమాఫీ తరహాలోనే ప్రార్ధన ఏతులకు ప్రారంభించి రాష్ట్ర రైతాంగాన్ని పూర్తిస్థాయిలో మోసం చేస్తుంది అన్నారు. ఇప్పటివరకు వారు మీడియా సమావేశంలో బహిరంగ సభల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చమని తప్పుడు ప్రచారం చేయడం తప్ప ఇప్పటివరకు రుణమాఫీ మాత్రం పూర్తి చేయడం లేదంటూ... అన్నారు.

**- ఓటుకు నోటు కేసులో మీ రేవంత్ రెడ్డి జైలుకు పోలేదా**

కక్షపూరితంగా మా మహిళా నాయకురాలు,కవిత, ను లిక్కర్ స్కాం లో ఇరికించి జైలుకు పంపి శూన్యక ఆనందం పొందారన్నారు.తీరా చూస్తే ఏమైంది కడిగిన ముత్యంలా బయటికి వచ్చింది అన్నారు.నోట్ల సంచులు మోస్తూ... అడ్డంగా దొరికిన దొంగ ఇప్పుడున్న మీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జైలు కు వెళ్లలేదా చెప్పకూడదు తినలేదా. ఒకరిని విమర్శించే ముందు మీ పార్టీ నాయకుల వస్తాయి ఏంటో వాళ్ళు చేసిన అక్రమాలు ఏంటో గుర్తుపెట్టుకుని ఇతరులను విమర్శించాలన్నారు.

**- ఎకరాకు 15000 ఇస్తానని మాట మార్చాడు మీ సీఎం**

ఎన్నికల సమయంలో రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన హామీ రైతు భరోసా సంవత్సరానికి ఎకరాకు 15000 ఇస్తా పట్టాదారునికి ఇస్తా కౌలు రైతుకు ఇస్తా..రెండు పంటల కాదు మూడు పంటలకు ఇస్తానంటూ అబద్ధాలు చెప్పి సంవత్సరానికి ఎకరాకు 12000 వేలు మాత్రమే రైతు ఖాతాలో జమ చేస్తామనడంతోనే తెలిసింది కాంగ్రెస్ పార్టీ వి బుడబుక్కల మాటలు అన్నారు. ఆ 12వ ఇల్లన్న సరిగా రైతుల అకౌంట్లో జమ చేశాడా అంటే అది లేదు మండలానికి ఓ చిన్న గ్రామాన్ని ఎంపిక చేసి గ్రామంలో సైతం సగభాగం రైతులకు మాత్రమే రైతుబంధు చేసి మిగతా రైతులను రోజంతా ఎదురుచూసే పరిస్థితి కి తీసుకొచ్చాడు మీ అబద్దాలకోరు రేవంత్ రెడ్డి, అంటూ విమర్శించారు.

**- అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే కాంగ్రెస్ పై వ్యతిరేకత**

అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు పరచకుండా అబద్ధపు మాటలు మాట్లాడుతూ కాలం గడుపుతున్నారని తెలంగాణ ప్రజలు,మీ కాంగ్రెస్ ప్రభుత్వం పై మీ ఎమ్మెల్యే లపై విమర్శలు కురిపిస్తున్నారన్నారు. ప్రజా పాలన పేరుతో దరఖాస్తులు సేకరించినప్పటికీ హామీలు ఎందుకు అమలు కావడం లేదు అంటూ.. అధికార పార్టీ నాయకులపై అధికారులపై తెలంగాణ ప్రజలు తిరగబడుతూ ప్రశ్నిస్తే ఓసారి ఆధార్ కార్డులు కావాలంటారు.. మరోసారి రేషన్ కార్డులు అంటారు.మరోసారి తప్పులు దొర్లాయంటూ పొంతనలేని మాటలు మాట్లాడుతున్నారని వారు విమర్శించారు. మొన్న మీరు నిర్వహించిన గ్రామసభల్లోనే ప్రజా వ్యతిరేకంగా ఎక్కడికక్కడ అడ్డుకోవడంతో కాంగ్రెస్ నాయకులు ప్రజల్లోకి వెళ్లాలంటేనే భయపడుతున్నారని ఆయన అన్నారు.

**- పోలీసులు లేకుండా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బయటకు వెళ్లలేని పరిస్థితి**

తెలంగాణ రాష్ట్రంలో ఏ కార్యక్రమానికి అయినా సరే పోలీసులు లేకుండా ఒంటరిగా హాజరు కాలేని పరిస్థితి మీకు మీ కాంగ్రెస్ ఎమ్మెల్యే లకు నెలకొందన్నారు.ఈ మధ్య నిర్వహించిన గ్రామసభల్లో ఎన్నిసార్లు దరఖాస్తులు స్వీకరిస్తారంటూ మీ కాంగ్రెస్ నాయకులను అధికారులను తరిమికొట్టారన్నారు. నువ్వు పెద్ద గప్పాలు గొప్పలు చెప్పుకుంటావు కదా పోలీసులు లేకుండా ఏదైనా ఓ గ్రామానికి వెళ్లి చూడండి హామీల గురించి ప్రజలను అడిగి తెలుసుకోండి ఇప్పుడు తెలుస్తది మీ పార్టీపై మీపై ప్రజలపై ఉన్న వ్యతిరేకత అని ఆయన అన్నారు. పోలీసులు లేకుండా బయటికి వెళ్ళలేని మీరు మా బిఆర్ఎస్ నాయకులను విమర్శిస్తారా అంటూ ఎమ్మెల్యే పై మండిపడ్డారు

# వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ పరిధిలో ప్రైవేటు వెంచర్లు ఒక తౌకలు

### రోడ్డు పైకి వచ్చిన లబ్ధిదారులు



**అమరచింత :** మున్సిపాలిటీ కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలు క్రితం స్కీం లెక్క ద్వారా డబ్బులు కట్టిన వారికి బాండు పేపర్ పై ప్లాటు కొలతలను రాయించి ఇచ్చిన వారికి రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో ఆ యొక్క వెంచర్లో సుమారు 582 మంది లబ్ధిదారులు ఆయా ప్లాట్లలో సమావేశమయ్యారువివరాలకు వెళితే సర్వేనెంబర్ 582 అప్పటి ఆ సర్వే నెంబర్ ద్వారా స్కీం కట్టించుకొని ఆ యొక్క లబ్ధిదారులకు బాండ్ పేపర్ తో ప్లాట్ నెంబర్ కూడా ఇచ్చి వారికి ప్లాటు అప్పుచెప్పారు ఇప్పుడు ఆ యొక్క ప్లాటుదారులకు సుమారు లక్ష రూపాయలు ఇస్తేనే నేను రిజిస్ట్రేషన్ చేస్తానని యజమానులు ఎల్లా సుదర్శన్ బాలస్వామి ఇప్పుడు వాళ్లని ఆ డబ్బులు అడగడంతో అందరు కూడా ఆ యొక్క స్థలంలో చెట్లను తొలగించి వారి వారి ప్లాట్లను స్వాధీనం చేసుకోవాలని ఆ యొక్క లబ్ధిదారులు ఆదివారం సమావేశం ఏర్పాటు చేసుకున్న సమావేశంలో సిపిఎం పార్టీ మాజీ వైస్ చైర్మన్ జీఎస్ గోపి ముఖ్య అతిథిగా పాల్గొని వారికి మద్దతు ప్రకటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు పరిశీలించి లబ్ధిదారులకు అసెస్మెంట్ నెంబర్లు ఇవ్వగలరని ఆయన అధికారులను కోరారు సిపిఎం పార్టీ అనుక్షణం పేద ప్రజల కోసమే పనిచేస్తుందని ప్రజలందరికీ ఎల్లవేళలా మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని పూర్తిస్థాయిలో మద్దతిస్తానని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యమైన ప్లాట్ లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పేటలో పోచమ్మ తల్లికి ఘనంగా బోనాలు



**నారాయణఖేడ్ డివిజన్ శంకరంపేట ఫిబ్రవరి 2..**

పెద్ద శంకరంపేటలోని ప్రియాంక కాలనీలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి దేవాలయం ఆలయానికి ఆదివారం సాయంత్రం ఘనంగా మహిళలు బోనాలు సమర్పించారు.. ఈ సందర్భంగా మహిళలు బోనాలు నెత్తిన ఎత్తుకొని భాజా భజంత్రీలతో కాలనీలో ఊరేగింపుగా వచ్చి నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి అమ్మవారికి బోనాలను సమర్పించారు.. పలువురు మహిళలు భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం.. తదితర సామాగ్రిని సమర్పించారు.. అమ్మవారికి ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాలనీవాసులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# పేట మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**నారాయణఖేడ్ డివిజన్ పెద్ద శంకరంపేట ఫిబ్రవరి 2.** పెద్ద శంకరంపేట మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం పెద్ద శంకరంపేట లో ఎన్నుకున్నారు.. మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులుగా బుగుడాల సాయిలు పటేల్ ఉపాధ్యక్షులుగా గంగన్న గారి సుభాష్ పటేల్.. కార్యదర్శిగా రాధాకృష్ణ పటేల్.. కోశాధిహారిగా రాయిని రాములు పటేల్.. సంయుక్త కార్యదర్శిగా ఎల్లయ్య.. పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ఆయా గ్రామాల మున్నూరు కాపు సంఘం బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# వన దుర్గ భవాని మాత ను దర్శించుకున్న ఎమ్మెల్యే



**నారాయణఖేడ్**
**పెద్ద శంకరంపేట ఫిబ్రవరి 2**

మెదక్ జిల్లాలో ప్రసిద్ధి చెందిన ఏడుపాయల వనదుర్గ భవాని మాత ను ఆదివారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పొట్టోళ్ల సంజీవరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు

ఎమ్మెల్యే తో పాటు మాజీ ఎంపీపీ జీవుల నాయక్ రామ్ రెడ్డి తదితరులు దర్శించుకున్నారు

## తెలుగు సాహితి లోకానికి ఆదర్శం రావూరి వనజ- ఆచార్య కసిరెడ్డి



**నాగర్ కర్నూల్ 2-2-25** నేడు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని భారత్ స్కౌట్ అండ్ గైడ్ భవనంలో వైభవంగా ప్రముఖుల మధ్య శ్రీమతి రావూరి వనజ రచించిన వాణి శతకం పుస్తక ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు మాట్లాడుతూ తెలుగు సాహితీ ప్రపంచానికి రావూరి వనజ చేస్తున్న కృషికి అభినందనీయం. ఆచార్య కసిరెడ్డి మాట్లాడుతూ మీ పిల్లల చేత రామాయణ, భారత, భాగవతాలు చదివిన చదివించాక పోయిన శతక పద్యాలు మాత్రం చదివించండి వారు తెలుగు భాష మీద మక్కువ పెంచుకుంటారు. అదే విధంగా శ్రీమతి స్వర్ణ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రావూరి వనజ చాలా కాలంగా తెలుగు భాషా సాహిత్యంలో నాలుగు పుస్తకాలు రాశారు అని భవిషత్తులో అనేక గొప్ప రచనలు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. అలాగే ఆచార్య మనప చెన్నప్ప మాట్లాడుతూ ఒక అద్యాపకురాలిగా విద్యార్థులకు జ్యానాబోధ చేస్తూ సాహితి జగత్తులో తన రచనల ద్వారా అద్భుతమైన ముద్రవేస్తున్న రావూరి వనజ ని మనస్ఫూర్తిగా అభినందిస్తూ ఇలాంటి రచనలు ఎన్నో చేయాలని అన్నారు.ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో చుక్కాయపల్లి శ్రీదేవి, జి శాంతారెడ్డి,డాక్టర్ నలవోలు నరసింహ రెడ్డి, డాక్టర్ బాలస్వామి, కవులు మరియు రచయితలు పాల్గొన్నారు.

# త్యాగరాయ గాన సభలో పుస్తకావిష్కరణ



**హైదరాబాద్ :** ఈనెల 4వ తేది మంగళవారం రోజున సాయంత్రం 5 గంటలకు త్యాగరాయ గాన సభ హైదరాబాద్ లో కందాళ పద్మావతి రచించిన " హృది స్వప్నం " పుస్తకావిష్కరణ కార్యక్రమం నకు ముఖ్య అతిథులుగా పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, కేంద్ర సాహిత్య అకాడమీ సలహా మండలి సభ్యులు డా. నాలేశ్వరం శంకరం, ఇంటర్నేషనల్ బెనెవోలెంట్ రీసర్చ్ ఫోరం సభ్యులు డా.చిటికెన కిరణ్ కుమార్, ప్రముఖ కవయిత్రి వురిమల్ల సునంద లు విచ్చేయుచున సందర్భంగా సాహితీ మిత్రులందరూ హాజరు కాగలరని కార్యక్రమ నిర్వాహకులు వేల్పూరి నరసింహచార్యులు తెలిపారు.

# సమాజానికి ఉపయోగపడే విద్యావేత్తలను తయారు చేయండి

**- భీరంగూడలో ఐఐటి చుక్కారామయ్య ఇష్టా జూనియర్ కళాశాల ప్రారంభోత్సవం**

**- పటాన్ చెరు డీఎస్పీ పి.రవీందర్ రెడ్డి**





**అమీన్ పూర్ :** రేపటి భావి భారత పౌరులుగా ఎదిగి సమా జానికి ఉపయోగపడే విద్యావేత్త లను ఈ సమాజానికి అందించా లని పటాన్ చెరు డిఎస్పి రవీందర్ రెడ్డి ఆకాంక్షించారు. అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ సాయి భగవాన్ కాలనీలో ఐఐటి చుక్కా రామయ్య ఇష్టా జూనియర్ కళా శాల ప్రారంభోత్సవంలో పటాన్ చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐఐటి చుక్కారామయ్య ఇష్టా విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్ కోటాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమా వేశంలో డీఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... చుక్కారామయ్య ఐఐటి సంస్థలను ఏర్పాటు చేసి ఎందరినో భవిష్యత్తు తరాల ఇంజనీర్ల ను సమాజానికి అందించి ఐఐటి రామయ్యగా అందరికీ సుపరిచితులయ్యారని అన్నారు.ఐఐటి చుక్కా రామయ్య విద్యా సంస్థలు బీరంగూడ కు రావడం చాలా సంతోషకరమని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఈ కళాశాల మరిన్ని ఐఐటి, నీట్ ర్యాంకులను విద్యార్థులకు అందించాలని అలానే విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించాలని ఆశిస్తున్నాను అని అన్నారు. ఇష్టా విద్యాసంస్థలు అకాడమీ ప్రిన్సిపల్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ.. ఇంటర్మీడియట్ లో ఎంపీసీ, బైపిసి, ఎంఈసి, సిఈసి గ్రూపులతో పాటు ఐఐటి, నీట్, ఎన్డిఏ, సీఏ, సివిల్స్ కోచింగ్ లు కూడా ఇస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇష్టా విద్యా సంస్థల డైరెక్టర్ వినోద్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# అజ్మీర్ దర్గాను సందర్శించిన జీఎంఆర్ యువసేన సభ్యులు

**- ఎమ్మెల్యే జీఎంఆర్ తరపున అజ్మీర్ దర్గాలో చదర్ సమర్పణ**



**పటాన్ చెరు :** ప్రపంచంలోని ముస్లింలందరూ అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రంగా భావించి అజ్మీర్ షరీఫ్ ఖ్వాజా మొయినుద్దీన్ చిస్తీ ఉర్సు ఉత్సవాల్లో భాగంగా పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తరపున జీఎంఆర్ యువసేన సభ్యులు 'చాదర్' సమర్పించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీఎంఆర్ యువసేన సభ్యులు సోహెల్, మసూద్, ఆదిల్, దిల్షాద్, ఇర్ఫాన్, వినయ్, సహిల్ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీ దేవి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్ చెరు :** వసంత పంచమి పురస్కరించుకొని బెంగాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పటాన్ చెరు పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సరస్వతీ దేవి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత 25 సంవత్సరాలుగా స్థానిక బెంగాలీలు వసంత పంచమి పురస్కరించుకొని సరస్వతి దేవి పూజలు నిర్వహించడం ఆనవాయితిగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఆర్సిపురం మాజీ కార్పొరేటర్ అంజయ్య, దశరథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణకు చిరునామాగా ఇష్టా విద్య సంస్థలు

**- మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**

**- పటాన్ చెరు డీఎస్పీ పి.రవీందర్ రెడ్డి, ఐఐటీ ప్రొఫెసర్, డాక్టర్ హిమబిందు అల్లక**

**- పటేల్ గూడ ఐఐటి రామయ్య ఇష్టా విద్యాసంస్థలో ఘనంగా ఫేర్ వెల్ డే వేడుకలు**

**- అలరించిన విద్యార్థులద సంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు**










**అమీన్ పూర్ :** ఇష్టా విద్యాసంస్థలు క్రమశిక్షణకు, నాణ్యమైన విద్యకు చిరునామాగా నిలుస్తున్నాయని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, పటాన్ చెరు డీఎస్పీ పి.రవీందర్ రెడ్డి, మెకానికల్ అండ్ ఎయిరోస్పేస్ ఇంజనీరింగ్ ఐఐటి హైదరాబాద్ ప్రొఫెసర్ డాక్టర్ హిమబిందు అల్లక అన్నారు. శనివారం సాయంత్రం అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పటేల్ గూడలో ఐఐటి రామయ్య ఇష్టా విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్ కోట ఆధ్వర్యంలో ఫేర్ వెల్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పటాన్ చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ఐఐటీ ప్రొఫెసర్ డాక్టర్ హిమబిందు అల్లక లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఐఐటి ఇష్టా విద్యా సంస్థలు విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడుతున్న విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్ కోటాను ప్రత్యేకంగా అభినందించారు. చదువుతోపాటు ప్రతి ఒక్కరు సమాజానికి ఉపయోగపడేలా వారిని తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ముందుకు వెళితే గొప్ప గొప్ప ఉద్యోగాలు దొరుకుతాయని సూచించారు. ముఖ్యంగా క్రమశిక్షణతో పాటు అన్ని రకాల క్రీడల్లో రాణించాలని తెలిపారు. విద్యార్థులు శ్రద్ధ పెట్టి చదివితే ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీర్, తదితర ఉన్నతమైన ఉద్యోగాలలో స్థిరపడడానికి అవకాశాలు ఉంటాయని తెలిపారు. చక్కగా చదువుకొని చదువు చెప్పిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పేరును నిలబెట్టాలని అన్నారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో వచ్చే మంచిని నేర్చుకోవాలి కానీ, సమాజానికి హాని చేసే మెసేజ్లను పట్టించుకోవదని సూచించారు. విద్యార్థులు వీలైనంత మటుకు సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని, సాధ్యమైనంత వరకే ఇంటర్నెట్ ను వాడాలని అన్నారు. అనంతరం ఐఐటి రామయ్య ఇష్టా విద్యా సంస్థల చైర్మన్ కోటా కార్తీక్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారిని నిష్టాతులను చేయడమే ఐఐటి రామయ్య ఇష్టా విద్యాసంస్థల ధ్యేయమని తెలిపారు. విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను గుర్తించడం జరుగుతుందని, వారి ప్రతిభ తగ్గట్టు వారిని ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల ప్రోత్సాహంతో మా కళాశాలలో విద్యార్థులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ వారిని అన్ని రంగాలలో రాణించే విధంగా తీర్చి దిద్దుతున్నట్లు చెప్పారు. మా కళాశాలలో చదువుతోపాటు ఇతర రంగాలలోనూ విద్యార్థులను ప్రోత్సహిస్తామని, ఆటపాటలు, శారీరక వ్యాయామం ఇతర కార్యక్రమాలలో నిష్టాతులను చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా అన్యువల్ డే వేడుకల్లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు చేపట్టిన సంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అందరిని ఎంతగానో అలరించాయి. కళాశాల ప్రాంగణం అంతా విద్యుత్ ద్వీపాల అలంకరణతో ఎంతగానో అందంగా కనిపించాయి.ఈ కార్యక్రమంలో ఐఐటి చుక్కారామయ్య ఇష్టా విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్ కోట,డైరెక్టర్ వినోద్ కుమార్ , అకాడమిక్ డీన్ ప్రేమ్ కుమార్,ప్రిన్సిపాల్ దీప ,సంగారెడ్డి బ్రాంచ్ ప్రిన్సిపల్ రవికిరణ్ రెడ్డి,అకాడమిక్ ప్రిన్సిపల్ సుధాకర్, మరియు కళాశాల అధ్యాపకులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రపంచ జనాభా 1,000 కోట్ల మార్కు దాటనుందా !

2024లో ప్రపంచ జనాభా 820 కోట్లు (8.2 బిలియన్లు) చేరిందని, మరో అర్థ శతాబ్దం తర్వాత 2080ల్లో ఈ జనాభా 1,030 కోట్లు (10.3 బిలియన్లు) చేరవచ్చని, ఆ తర్వాత ప్రపంచ జనాభా తగ్గుముఖం పట్టవచ్చని కూడా ఇటీవల విడుదలైన నివేదిక స్పష్టం చేస్తున్నది. ఐరాస జనాభా విభాగం నేతృత్వంలో "వరల్డ్ పాప్యులేషన్ ప్రాస్పెక్ట్స్ 2024 (ప్రపంచ జనాభా అవకాశాలు -2024)" విడుదల చేసిన 28వ జనాభా అంచనాల నివేదిక అధ్యయనానికి సంతానోత్పత్తి రేటు, మరణాల రేటు, వలసల నమూనాలను ఆధారంగా చేసుకొని పలు జనాభా సంబంధిత అవకాశాలను శాస్త్రీయంగా విశ్లేషించింది. ఆర్థిక ప్రగతి , వనరుల నిర్వహణ, వైద్య ఆరోగ్య సంరక్షణ, వాతావరణ మార్పులు, పేదరికం, లింగ అసమానతలు లాంటి ప్రధాన అంశాలు ప్రపంచ జనాభాను ప్రభావితం చేస్తుంటాయి.

**2080ల్లో 1,000 కోట్లు దాటనున్న ప్రపంచ జనాభా:**

ప్రపంచవ్యాప్తంగా 237 దేశాలు, ప్రాంతాల జనాభా వివరాలను 1950 నుంచి నేటి వరకు, ఆ తర్వాత 2100 వరకు విశ్లేషిస్తూ పలు ఆసక్తికర ఫలితాలను బయట పెట్టారు. 2024లో 820 కోట్లుగా ఉన్న ప్రపంచ జనాభా మరో 50 - 60 ఏండ్ల తర్వాత అత్యధికంగా 1,030 కోట్లు చేరే అవకాశం ఉందని తేల్చారు. ఆ తర్వాత ఈ శతాబ్దం చివరలో కొంత తగ్గి 1,020 కోట్లకు తగ్గవచ్చని తేల్చారు. నేడు ప్రపంచ సంతానోత్పత్తి రేటు ప్రతి మహిళ 2.25 పిల్లలకు జన్మనిస్తుందని, ఇది 1990లో 3.31 ఉండేదని తెలుస్తున్నది. ప్రపంచంలోని దాదాపు సగం దేశాల్లో సంతానోత్పత్తి రేటు 2.1 వరకు ఉండడం గమనించారు. 2024లో నమోదైన ఆయుర్దాయం 73.3 ఏండ్లు ఉండగా, 1995లో 68.9 మాత్రమే ఉండేదని వివరిస్తున్నారు. 2054 వరకు జనాభా ఆయుర్దాయం 77.4 వరకు చేరవచ్చని తేల్చారు. 2024లో 4.7 మిలియన్ల శిశువులు 18 ఏండ్ల లోపు మహిళలకు కలిగారని, అందులో 3.4 లక్షల శిశువులు 15 ఏండ్ల లోపు తల్లులకు జన్మించడంతో మాతాశిశు ఆరోగ్యం సంక్షోభంలో పడుతున్నదని హెచ్చరిస్తున్నారు.

**2070ల్లో 200 కోట్లు దాటనున్న భారత జనాభా:**

2024లో భారత జనాభా 145 కోట్లు ఉండగా, 2054 నాటికి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారత దేశంగా 169 కోట్లకు చేరవచ్చని తెలిపారు. 2100 నాటికి 80 ఏండ్లు దాటిన ప్రపంచ వృద్ధుల జనాభా మూడు రెట్లు పెరగవచ్చని, 15 ఏండ్ల లోపు, 64 ఏండ్లు దాటిన కుటుంబంపై ఆధారపడే పిల్లలు/వృద్ధుల జనాభా 77.5 శాతం చేరే అవకాశం ఉండవచ్చని పేర్కొన్నారు. 2060ల్లో భారత దేశ జనాభా 1.7 బిలియన్లకు, 2070 నాటికి జనాభా 2 బిలియన్ల మార్కు చేరవచ్చని, 2100 వరకు 2.2 బిలియన్లకు చేరవచ్చని ఐరాస నివేదిక స్పష్టం చేస్తున్నది. భారత్‌లో లింగ నిష్పత్తి 2036 నాటికి క్రమంగా పెరుగుతూ 952 మహిళలు : 1000 పురుషులులకు చేరుతుందని వివరించారు.

**అల్ప, మధ్య ఆదాయ దేశాల్లో జనాభా పెరుగుదల:**

చైనా, దక్షిణ కొరియా, ఇటలీ, స్పెయిన్ లాంటి దేశాల సంతానోత్పత్తి అత్యల్పంగా 1.4 వరకు చేరడం గమనార్హం. చైనా, రష్యా, జర్మనీ, జపాన్ లాంటి దేశాల్లో రానున్న 30 ఏండ్లలో జనాభా 14 శాతం తగ్గుతుందని విశ్లేషించారు. ఇప్పటికే ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ నిలవడం మనకు తెలుసు. ఇదే రికార్డును 2100 వరకు భారత్ తన తొలి స్థానాన్ని నిలుపుకుంటుందని తెలిపారు. ప్రపంచ జనాభా సగటు వయస్సు క్రమంగా పెరుగుతున్నదని, రానున్న ఏండ్లలో ప్రపంచమే వృద్ధ/పిల్లల జనాభాగా మారనుంది. అభివృద్ధి చెందిన దేశాల్లో జనాభా తగ్గడం, పేద/మధ్య ఆదాయ దేశాల్లో జనాభా గణనీయంగా పెరగడం జరగవచ్చు.

రానున్న దశాబ్దాల్లో ప్రపంచ మానవాళి సగటు వయస్సు పెరగడం భవిష్యత్తు సంక్షోభంగా నిలువనుంది. అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత దేశం తన ప్రథమ స్థానాన్ని 2100 వరకు నిలుపుకుంటుందని తేల్చారు. భారత్ జనాభా 2.2 బిలియన్ల (210 కోట్లు) వరకు చేరే అవకాశం ఉండడం కూడా భారతీయులకు పెద్ద ప్రమాదంగా నిలువనుందని తేల్చడం గమనార్హం. నేటి ప్రపంచ జనాభా స్థిరీకరణ కావడమే ఉత్తమమని, జనాభా పెరిగితే అల్ప, మధ్య ఆదాయ దేశాలు మరింత ప్రమాదంలో పడకుండా వారి జనాభా పెరగకుండా చూడడమే ఏకైక మార్గమని గమనించాలి.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

## సమైక్య పోరాటమే క్యాన్సర్ వ్యాధి

# కట్టడికి ఏకైక మార్గం

(04 ఫిబ్రవరి "ప్రపంచ క్యాన్సర్ దినం" సందర్భంగా)

ఖచ్చితమైన చికిత్స అందుబాటులో లేని కారణంగా క్యాన్సర్ వ్యాధితో పెద్ద సంఖ్యలో రోగులు మరణించడం ఒక ప్రపంచ ప్రజారోగ్య సమస్యగా మారింది. శరీరంలోని ఏ భాగానికి చెందిన కణజాలమైనా నియంత్రణ లేకుండా అపరిమితంగా పెరగడంతో ట్యూమర్స్ ఏర్పడడంతో పాటు ఇతర శరీర కణజాలాలు కూడా విధ్వంసం చేయబడడాన్ని క్యాన్సర్ అని అర్థం చేసుకోవాలి. నాన్-కమ్యూనికబుల్ వ్యాధుల్లో గుండె జబ్బుల (63.3 శాతం) తర్వాత 2వ అత్యధిక మరణాలకు కారణం అవుతున్న క్యాన్సర్ (18.1 శాతం) ఒక ప్రపంచ స్థాయి సమస్యగా గుర్తించబడింది. అల్ప, మధ్య ఆదాయ దేశాల్లో దినదినం పెరుగుతున్న క్యాన్సర్ కేసులు మన ప్రజారోగ్య విభాగాలకు సవాళుగా నిలుస్తున్నాయి. క్యాన్సర్లలో వందకు పైగా రకాలు ఉన్నప్పటికీ ఊపిరితిత్తులు, రొమ్ము, గర్భాశయ, ప్రోస్టేట్, చర్మం, జీర్ణనాళ క్యాన్సర్లు అతి ముఖ్యమైనవి. మహిళల్లో రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లు అధికంగా కనిపిస్తే, పురుషుల్లో నోటి, ఊపిరితిత్తుల క్యాన్సర్లు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. ఊపిరితిత్తుల క్యాన్సర్ మహిళలు, పురుషుల్లో కూడా ఎక్కువగానే కనిపిస్తుంది. పిల్లల్లో (బాలలు, బాలికలు) లింఫోయిడ్ ల్యుకేమియా(రక్త) క్యాన్సర్ అధికంగా కనిపిస్తున్నది.

**ప్రపంచ క్యాన్సర్ దినం-2025:**

ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధి పట్ల సంపూర్ణ అవగాహన కల్పించడానికి, నివారణ మార్గాలు, చికిత్స మార్గాలు, రోగ లక్షణాలు లాంటి అంశాలను చర్చించే వేదికగా ప్రతి ఏట 04 ఫిబ్రవరి రోజున "ప్రపంచ క్యాన్సర్ దినం" నిర్వహించుట 2000 సంవత్సరం నుంచి ప్రారంభం అయ్యింది. ప్రపంచ క్యాన్సర్ దినం-2025 ఇతివృత్తంగా "యునైటెడ్ బై యూనిక్(ప్రత్యేకమైన ఐక్యతతో క్యాన్సర్ కట్టడి పోరాటం)" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. క్యాన్సర్ రాకుండా జాగ్రత్త పడడం, క్యాన్సర్ రోగాన్ని తొలి దశలో గుర్తించి వైద్య చికిత్సలు పొందడం, క్యాన్సర్ వ్యాధి లక్షణాలు లాంటి అంశాలను ప్రపంచ మానవాళికి చేర్చడానికి విశ్వవ్యాప్తంగా ఐక్య పోరాటం చేయడమే ఉత్తమ మార్గమని నిర్ణయించడం సముచితంగా ఉన్నది.

**క్యాన్సర్ కారణాలు, రోగ లక్షణాలు, చికిత్స మార్గాలు:**

క్యాన్సర్ వ్యాధి రావడానికి ముఖ్య కారణాలుగా జన్యు మార్పులు, అనువంశిక మార్గాలు, పొగ తాగడం, అధిక ఆల్కహాల్ సేవనం, స్థూలకాయం, పర్యావరణ కాలుష్యం, ప్రమాదకర రసాయనాలతో పని చేయడం, రేడియోషన్‌కు గురి కావడం, ప్రాసెస్డ్ ఫుడ్, శారీరక వ్యాయామం కొరవడడం, నిశ్చల జీవనశైలి, ఆలస్యంగా గుర్తించడం, అవగాహన లోపం, పేదరికం, సూర్యకిరణాల్లో అతినీలలోహిత కిరణాలకు గురి కావడం లాంటివి పేర్కొనబడినవి. క్యాన్సర్ వ్యాధి రోగ లక్షణాల్లో గడ్డలు లేదా ట్యూమర్స్ ఏర్పడడం, బరువు తగ్గడం, రక్తస్రావం కలగడం, అలసట, చర్మ మార్పులు, దగ్గు, మలబద్ధకం, మింగడంలో అసౌకర్యం, గురక, అజీర్ణం, జ్వరం, రక్తహీనత, సంతానోత్పత్తి సమస్యలు, చమట పట్టడం, దురలవాట్లు, కుటుంబ చరిత్ర, నిరక్షరాస్యత లాంటివి వస్తాయి. క్యాన్సర్ నిర్ధారణలో రక్త పరీక్షలు, ఇమేజింగ్ పరీక్షలు, ఎండోస్కోపీ లాంటివి వినియోగించబడుతున్నాయి. క్యాన్సర్ చికిత్సలో సర్జరీ, కీమోథెరపీ, రేడియోథెరపీ, ఇమ్యూనోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, హార్మోన్ థెరపీ, స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంట్ లాంటి విధానాలు అందుబాటులో ఉన్నాయి.

**క్యాన్సర్ నివారణ మార్గాలు లేదా తీసుకోవలసిన జాగ్రత్తలు :**

క్యాన్సర్ రాకుండా చూసుకోవలసి జాగ్రత్తల్లో పోషకాహారం తీసుకోవడం, తరుచుగా పరీక్షలు చేయించుకోవడం, శరీర బరువు నియంత్రణలో ఉంచుకోవడం, ఆల్కహాల్‌కు దూరంగా ఉండడం, పొగాకు ఉత్పత్తులకు చరమగీతం పాడడం, శారీరక వ్యాయామం, టీకాలు తీసుకోవడం, ఇన్‌ఫెక్షన్ కాకుండా చూసుకోవడం, చురుకైన దిన చర్య పాటించడం, క్యాన్సర్ రిస్కులకు దూరంగా ఉండడం, సూర్యుడి అతినీలలోహిత కిరణాలు సోకకుండా జాగ్రత్త పడడం లాంటివి తప్పనిసరిగా పాటించాలి.

**భారత్‌లో కోరలు చాస్తున్న క్యాన్సర్ బూతం:**

భారత్‌లో క్యాన్సర్ వ్యాధి 12 శాతం నుంచి 18 శాతం వరకు పెరగడం గమనించారు. మన దేశంలో క్యాన్సర్ వ్యాధిని ముదిరిన తర్వాత గుర్తించడం జరుగుతున్నందున క్యాన్సర్ కారణ మరణాలు అధికంగా నమోదు అవుతున్నాయి. భారతీయుల జీవిత కాలంలో ప్రతి 9 మందిలో ఒక్కరికి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నాయి. క్యాన్సర్ బూతం కోరలు చాచడంతో భారత వైద్య ఆరోగ్య శాఖకు సవాళ్లు క్రమంగా పెరుగుతున్నాయి. భారత్‌లో ఐదేళ్ల పాటు గర్భాశయ క్యాన్సర్ వ్యాధి చికిత్స రేటు 51.7 శాతం, రొమ్ము క్యాన్సర్ 66.4 శాతంగా నమోదు అవుతున్నది. అన్ని రకాల క్యాన్సర్లలో ఊపిరితిత్తులు, గర్భాశయ, పాంక్రియాటిక్ క్యాన్సర్లు అతి ప్రమాదకరమైనవిగా గుర్తించబడినవి.

క్యాన్సర్ రోగులకు చికిత్సలు చేస్తున్న ఆంకాలజీ వైద్యులు, రేడియాలజిస్టులు, సర్జన్లు, ప్యాథాలజిస్టులు, ఆంకాలజీ నర్సుల సేవలకు కృతజ్ఞతలు తెలిపే సందర్భంగా కూడా ప్రపంచ క్యాన్సర్ దినం వేదికలు ఉపయోగపడాలి. నిరక్షరాస్యత, పేదరికం, పోషకాహారలోపం లాంటి కారణాలతో మన దేశంలో క్యాన్సర్ అతిగా ప్రబలుతున్నందున ప్రతి ఒక్కరు దీని పట్ల అవగాహన కలిగి ఉండడం, అవగాహన కల్పించడం నిరంతరం జరగాలి. క్యాన్సర్ రోగులు లేని భారతాన్ని నిర్మించే కృషి చేయాలి.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

న్యూస్-9 తెలుగు దినపత్రిక

www.news9-india.com

news9.india News9India_ news9telugudaily

# ఎమ్మెల్సీగా గెలిచి సోనియాగాంధీకి గిఫ్ట్ ఇస్తా

**- పాత్రికేయుల సమావేశంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, ఫిబ్రవరి 2 :** రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తాను ఎమ్మెల్సీగా గెలిచి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గిఫ్ట్ గా ఇస్తానని పట్టభద్రులు ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనపై నమ్మకం ఉంచి పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిందని తనకు సహకరించిన ఢిల్లీ పెద్దలకు రాష్ట్ర నాయకత్వానికి రుణపడి ఉంటానని వెల్లడించారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు మరో 23 రోజులే మిగిలి ఉన్నందున ప్రతి కాంగ్రెస్ కార్యకర్తతో మమేకమై ముందుకు సాగుతానని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ఉత్తర తెలంగాణ చరిత్రను మార్చే విధంగా ఉండాలని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తన గెలుపులో పాలుపంచుకోవాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఈ ఎమ్మెల్సీ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని ఉచితంగా తాను విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. గత 34 సంవత్సరాలుగా తాను విద్యారంగంలో తెలంగాణ అయితే రాణించానో.. ఏడాది కాలంలో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణలో కరీంనగర్ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని.. ప్రభుత్వం మెడికల్ కళాశాల మంజూరు చేసిందని మౌలిక సదుపాయాలు మాత్రం మరిచిపోయిందని ఎద్దేవా చేశారు.. గత ఐదు నెలలుగా ఎమ్మెల్సీ పరిధిలోని 42 నియోజకవర్గాలు పర్యటించాలని.. సమస్యలు తన దృష్టికి వచ్చేయని పట్టభద్రుల సమస్యలు పరిష్కరించేందుకు తాను ఎల్లవేళలా ముందుంటానని పేర్కొన్నారు. కాంగ్రెస్ కారం లోకి వచ్చిన ఏడాదిలోనే 55000 ఇచ్చి యువతకు భరోసా కల్పించిందని గుర్తు చేశారు. కరీంనగర్ వాహన యూనివర్సిటీ పరిధిలో లా కాలేజ్ తోపాటు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేస్తానని ప్రభుత్వం ప్రకటించడం ఆనందంగా ఉందని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకార భాస్కర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ మాజీ కార్పొరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి కాశిరెడ్డి శ్రీనివాస్ శ్రావణ్ నాయక్ మునిగంటి అనిల్, ఫహాద్ గండి రవీందర్ వెన్నం రజిత రెడ్డి షబానా శరణ్య పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఇది బిజెపి సెల్ఫ్ ప్రొటెక్షన్ బడ్జెట్

**- మానకొండూరు ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ**



**కరీంనగర్, ఫిబ్రవరి 2 :** పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన ఆర్థిక బడ్జెట్ పూర్తిగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి సెల్ఫ్ ప్రొటెక్షన్ బడ్జెట్ గా ఉంది. తమ ప్రభుత్వం కూలిపోకుండా ఉండేందుకు ఎన్ డి ఏ కూటమికి మద్దతు ఇచ్చిన బీహార్ ఆంధ్రప్రదేశ్, రాష్ట్రాలకు భారీగా నిధులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు మరియు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలకు పూర్తిగా మొండిచేయి చూపించడమే ఇందుకు నిదర్శనంగా భావిస్తున్నాం. ఈ బడ్జెట్ తో పేద మధ్య తరగతి దారిద్రపు రేఖ దిగువన ఉన్న నిరుపేదలకు ఏమాత్రం ఉపయోగకరంగా లేదు, విలాసవంతమైన జీవితం గడిపే వారికి మరింత సౌకర్యంగా ఉండేలా ధరలు తగ్గించిన నిర్మల సీతారామన్ తన ఆర్థిక బడ్జెట్ తో పేద ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడేలా ఒక్క నిర్ణయం తీసుకోలేదు. రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ వారు తమ పార్టీ పథకాలపై పార్టీ బలోపేతం పై పెట్టిన దృష్టిని రాష్ట్రానికి కేంద్ర నిధులు తీసుకురావడంపై పెట్టలేదు. కరీంనగర్ ఎంపీ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ గద్దర్ కు పద్మ అవార్డు రాకుండా ఆయన భావజాలం గురించి వ్యక్తపరిచేందుకు పెట్టిన శ్రద్ధను గత ప్రభుత్వ పాలనతో అప్పుల పాలైన ఈ రాష్ట్రాన్ని గట్టెక్కించే అంశంపై ఏమాత్రం శ్రద్ధ వహించలేదు. రాష్ట్రంలో నిర్మిస్తున్న పలు ప్రాజెక్టులకు కేంద్ర సహాయాన్ని కోరుతూ కాంగ్రెస్ ఎంపీలు ఇచ్చిన వినతులను పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వ నేతలు తెలంగాణ ప్రాంతంపై, రాష్ట్ర ప్రభుత్వంపై కక్షపూరిత ధోరణిని ప్రదర్శిస్తున్నారు. ఈ బడ్జెట్ పై బిజెపి నేతలు తప్ప దేశంలోని ఏ ఒక్క పౌరుడు సంతృప్తి చెందడం లేదని జిల్లా కాంగ్రెస్ పక్షాన తెలియజేస్తున్నాం.

# అందుబాటులో ఉండాలి.. రోగులకు సేవలందించాలి

**కలెక్టర్ రాహుల్ రాజ్**

**రామాయణపేట. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తనిఖీ**





**మెదక్ ప్రతినిధి,ఫిబ్రవరి,2,**

వైద్యులు అందుబాటులో ఉండాలని, రోగులకు సేవలందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్యాధికారులను ఆదేశించారు. రామాయంపేట సి.హెచ్ .సీ, ను కలెక్టర్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానలోని మందులు అందించే గది, రక్త పరీక్షల చేసే ల్యాబ్, ఇన్ పేషెంట్ వార్డ్, మందులు నిల్వ చేసే స్టోర్ రూం ను, పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు మెరుగైన చికిత్స అందించాలని, వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని,, ఆసుపత్రిని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. , ఔషధ నిల్వలు స్టాక్ పెట్టుకోవాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు శుచికరమైన బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలని సూచించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ఎందరు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారుఅనంతరం కలెక్టర్ మాట్లాడారు. వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. కలెక్టర్ వెంట వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి మైనారిటీ కళాశాలలో కి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ని అనుమతించని గురుకుల ప్రిన్సిపాల్

**- జిల్లా కలెక్టర్ ఆదేశం ఇస్తేనే అనుమతి ఇస్తామన్న కళాశాల ప్రిన్సిపాల్**

**- స్వయంగా ప్రిన్సిపాల్ తో ఫోన్ లో మాట్లాడిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**జగిత్యాల, ఫిబ్రవరి 2 :** ధర్మపురి పట్టణం కేంద్రంలో మైనార్టీ గురుకుల కళాశాలలో శుక్రవారం జరిగిన ఫుడ్ పాయిజన్ ఐదుగురు ఇంటర్ విద్యార్థినులకు అస్వస్థత గురైన విద్యార్థిని లను కలిపి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోడానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కళాశాలకు వెల్లడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ..కెసిఆర్ పాలనలో అన్ని వర్గాలకు ఉంచితంగా ఒక నాణ్యమైన విద్య ను అందించాలని ఉద్దేశ్యం తో ఆనాడు ఈ రెసిడెన్షియల్ వ్యవస్థ ను బలోపేతం చేయడం తో పాటు దాదాపు ఒక వెయ్యి పైచిలుకు గురుకుల పాఠశాలను స్థాపించిన సంగతి అందిరికీ తెలుసన్నారు. కానీ ఈ రోజు దురదృష్టకరం ఏమిటంటే రాష్ట్రంలో అన్ని గురుకుల పాఠశాలు, కళాశాలల్లో ఎస్సీ, ఎస్సీ, బిసి, మైనారిటీ వెల్ఫేర్ కావచ్చు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అస్తవ్యస్తమైన పరిస్థితి, నిర్వాహణ లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తుందని చెప్పారు. గురుకుల పాఠశాలల్లో భోజనం బాగా లేదని, పాములు వస్తున్నాయి, ఎలుకలు కురుస్తున్నాయి, తినే ఆహారంలో బల్లులు పడి విద్యార్థులు ఆసుపత్రిలో పలు కావడం జరిగిందని అన్నారు రాష్ట్రంలోని గురుకుల కళాశాలలో ఇలాంటి అనేక సంఘటనలు జరిగాయని, జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం గురుకుల పాఠశాలలో పాము కాటు వేసి ఓ విద్యార్థి మరణించడం జరిగిందని, మళ్ళీ అదే గురుకుల ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 57 మంది గురుకుల పాఠశాలలో విద్యార్థులు చనిపోవడం దురదృష్టకరమని అన్నారు. గతంలో చదువుకు దూరమైన వర్గాలు చదువుకు దూరంగా ఉండొద్దు అని, అన్ని వర్గాలకు సమానంగా విద్యను అందించాలని, కెసిఆర్ గారు ఈ రెసిడెన్షియల్ స్కూల్ లను తీర్చిదిద్దడం జరిగిందని, కాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గురుకుల పాఠశాల వ్యవస్థను కనుమరుగు చేసి ఓ ప్రయత్నం జరుగుతోంది ఎందుకు అంటే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తాం ఒక స్టేట్మెంట్ ఇచ్చాడని గుర్తు చేశారు. కెసిఆర్ ఆనవాళ్లు అంటే గురుకుల పాఠశాలు, కాళేశ్వరం ప్రాజెక్టు, కెసిఆర్ కిట్టు, కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్, గొర్రెల పంపిణీ, చేప పిల్లల పంపిణీ, పండుగల సందర్భంగా పేద ప్రజలకు దుస్తుల పంపిణీ ఇవ్వన్నీ కెసిఆర్ ఆనవాళ్లే ఇవన్నీ కనుమరుగు చేయడం జరుగుతుంది, అందులో భాగంగానే ఉద్దేశ్యం పూర్వకంగానే గురుకుల పాఠశాలలో సౌకర్యాలు బాగాలేవని, పిల్లలు చనిపోతున్నారని, కాబట్టి పిల్లలను గురుకులకు పంపొద్దని ఒక అభిప్రాయాని తల్లిదండ్రులకు వచ్చే పరిస్థితికి కావాలనే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది. గత సంవత్సరం తో పోల్చుకుంటే గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యార్థుల అడ్మిషన్ శాతం తగ్గిందని, కెసిఆర్ ప్రభుత్వం గురుకుల పాఠశాలలో అడ్మిషన్ ల కోసం పోటీ ఉండేది, రాష్ట్రంలో 40 వేల అడ్మిషన్ లు ఉంటే, 4 లక్షల అప్లికేషన్ లు వచ్చేవని గుర్తు చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో గురుకుల పాఠశాలలో చేరే వారి విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుంది, దానికి కారణం ఈ ప్రభుత్వం తల్లిదండ్రులు వారి పిల్లలకు భద్రత ఇచ్చే పరిస్థితి లేదని ఆయన ఆరోపించారు. ఈ రోజు గురుకుల పాఠశాల వ్యవస్థ ఒక అనాథ వ్యవస్థల తయారు చేసింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని, ఇవన్నీ చూసి విద్యార్థులు వారి తల్లిదండ్రుల మనసులు చెదిరిపోయినవని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం ధర్మపురి మైనారిటీ గురుకుల కళాశాలలో భోజనం వికటించి 5 విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారన్నారు, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు వచ్చి ఆందోళన చేస్తే తప్ప చర్యలు తీసుకొని పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు తాము కలుషితమైన ఆహారం తిని చికిత్స పొందిన విద్యార్థినిల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోడానికి ధర్మపురి మైనారిటీ గురుకుల కళాశాల వస్తే లోనికి అనుమతించని పరిస్థితి, ఇది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో గురుకుల నిర్వాహణ అని ఎద్దేవా చేశారు. నిరుపేద పేద విద్యార్థుల భవిష్యత్తుతో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని, రానున్న రోజుల్లో గురుకుల కళాశాలల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారికి మాజీ మంత్రి విజ్ఞప్తి చేశారు, మేము వచ్చింది ఇక్కడ ఆందోళన చేయడానికి కాదని, ఇక్కడ గురుకుల కళాశాలలో లోపాలను తెలుసుకొని, మళ్లీ మీ దృష్టికి తీసుకు రావడానికేనని అన్నారు. ఇక్కడ జరుగుతున్న విషయాలను పిల్లలతో మాట్లాడనీయకుండా నిర్బంధించి, కలెక్టర్ అనుమతి లేకుండా ఎవరూ రావద్దని ఒక ఆంక్షలు పెట్టడం సరికాదని హెచ్చరించారు. ఈ ప్రభుత్వానికి ధైర్యం ఉంటే గురుకులాల్లోకి ఎవరినైనా అనుమతించి, విద్యార్థులతో మాట్లాడే అవకాశం ఇవ్వాలని, విద్యార్థులు ఈ ప్రభుత్వం అన్ని విధాలుగా వసతులు కల్పిస్తోంది అని చెప్పాలి. కాని గేట్ల కు తాళాలు వేసి, ఎవరిని రానివ్వం అని ప్రిన్సిపల్ బెదిరించి ఎవరిని అనుమతించకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు.

# వైకల్యాన్ని జయించే దివ్య శక్తి దివ్యాంగులకే ఉంటుంది

**వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది**

**రెట్టింపైన ఆత్మవిశ్వాసంతో బ్రతకడం కేవలం దివ్యాంగులకే సాధ్యం**

**ప్రభుత్వం ఇవ్వబోయే ఇందిరమ్మ ఇండ్లలో దివ్యాంగులకు ప్రాధాన్యత కల్పిస్తాం**

**ఉచిత ప్రయాణంతోపాటు సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత దక్కేలా చూస్తాం**

**దివ్యాంగ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**





**కరీంనగర్, ఫిబ్రవరి 02 :** రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని, దివ్యాంగులకు దైవం తరఫున దివ్య శక్తి ఉంటుందని, వైకల్యాన్ని జయించి రెట్టింపైన ఆత్మవిశ్వాసంతో బ్రతకడం కేవలం దివ్యాంగులకే సాధ్యమని సూడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరే ందర్ రెడ్డి అన్నారు. నగరంలోని కళాభారతిలో ఆదివారం జరిగి న దివ్యాంగుల పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర దివ్యాం గుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యతో కలిసి సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కొన్ని పరిస్థితుల్లో అంగవైకల్యం కలిగినప్పటికీ దానిని భర్తీ చేసేందుకు ఆత్మవిశ్వాసం తో పాటు ఏదో ఒక రంగంలో ప్రతి భను భగవంతుడు ప్రసాదిస్తాడన్నారు. పాటలైనా ఆటలైన ఎలాం టి నైపుణ్యాలను ప్రదర్శించిన ప్రకృతి ప్రసాదించిన వరం లాగా సకలాంగులను మైమరిపించే విధంగా అబ్బురపరిచే ప్రతిభ ఉం టుందన్నారు. అన్ని ఉండి కూడా ఆత్మవిశ్వాసం లేకుంటే శూన్య మన్నారు. ఆత్మవిశ్వాసంతో బ్రతికే వారిలో దివ్యాంగులు ముందం జలో ఉంటారని వైకల్యాన్ని జయించి సమాజంలో దివ్యాంగుల పాత్ర గొప్పదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్న నేపథ్యంలో ఇందులో దివ్యాంగులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించడం ప్రభుత్వ పారదర్శకతకు సంకేతమన్నారు. దివ్యాంగులను అన్ని రంగాల్లో ఆదుకోవడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుం దన్నారు. అన్ని సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యతనిస్తూ, సమాన హక్కులు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలను కడుపులో పెట్టుకొని తల్లి వలె చూసుకుం టుందన్నారు. వికలాంగులకు రూ.4000పెన్షన్ సౌకర్యంతో పాటు ఉచిత ప్రయాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన మాది రిగా త్వరలో అమలు చేయబోతుందన్నారు. మీకు ఏఇబ్బంది వచ్చినా..ఎలాంటి సమస్యలు ఉన్నా నేనున్నానంటూభరోసా కల్పి ంచి, సుడా కార్యాలయానికి వచ్చి తన సేవలను వినియో గించుకోవాలని, చైర్మన్ నరేందర్ రెడ్డి చెప్పగానే దివ్యాంగులు కరతాల ధ్వనులతో ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# అయోధ్యలో దళిత మహిళపై హత్యాచారం.. తీవ్రంగా విలపించిన ఎస్పీ ఎంపీ



**లక్నో:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య జిల్లాలో దళిత మహిళపై హత్యాచారం జరిగింది. కాళ్లు విరిచి, కంటి గుడ్లు పెకలించిన 22 ఏళ్ల మహిళ నగ్న మృతదేహాన్ని కాలువలో శనివారం గుర్తించారు. ఆ ప్రాంతానికి చెందిన ఫైజాబాద్ ఎస్పీ ఎంపీ అవధేష్ ప్రసాద్ ఈ దారుణంపై స్పందించారు. ఆదివారం ప్రెస్ మీట్‌లో ఆయన తీవ్రంగా విలపించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరుగకపోతే లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేస్తానని అన్నారు. 'నన్ను ఢిల్లీకి వెళ్ళనివ్వండి. ప్రధాని మోదీ ముందు ఈ విషయాన్ని లోక్‌సభలో లేవనెత్తుతా. న్యాయం జరుగకపోతే లోక్‌సభ సభ్యత్వానికి నేను రాజీనామా చేస్తా. కూతుళ్లను రక్షించడంలో మనం విఫలమవుతున్నాం. చరిత్ర మనల్ని ఎలా భావిస్తుంది? మన కూతురికి ఇది ఎలా జరిగింది?. మర్యాద పురుషోత్తమ రాం.. తల్లి సీత, మీరు ఎక్కడ ఉన్నారు?' అంటూ బోరున విలపించారు. దీంతో ఎంపీ అవధేష్ ప్రసాద్ పక్కనే ఉన్న నేతలు ఆయనను ఒదార్చేందుకు ప్రయత్నించారు.కాగా, అయోధ్య జిల్లాకు చెందిన 22 ఏళ్ల దళిత మహిళ జనవరి 30న రాత్రి వేళ భజన కార్యక్రమానికి వెళ్లిందని ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె ఇంటికి తిరిగి రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. కాళ్లు విరిచి, కంటి గుడ్లు పీకి, తాళ్లతో కట్టేసిన నగ్న మృతదేహాన్ని శనివారం కాలువలో గుర్తించినట్లు తెలిపారు. ఆ మహిళపై అత్యాచారానికి పాల్పడి దారుణంగా హింసించి చంపినట్లు అనుమానం వ్యక్తం చేశారు.మరోవైపు పోలీసులు ఆ మహిళ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రిపోర్ట్ వచ్చిన తర్వాత ఏం జరిగిందో అన్నది నిర్ధారిస్తామని పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# ముద్రగడ ఇంటిపై జనసేన కార్యకర్త దాడి.. ట్రాక్టర్‌తో వచ్చి బీభత్సం



**అమరావతి :**వైసీపీ నేత ముద్రగడ పద్మనాభ రెడ్డి ఇంటిపై జనసేన కార్యకర్త దాడికి దిగాడు. కిర్లం పూ డిలోని ముద్రగడ నివాసానికి ఆదివారం తెల్ల వారుజామున గంగాధర్ అనే జనసేన కార్యకర్త ట్రాక్టర్ తీసుకుని వచ్చి బీభత్సం సృష్టించాడు. ఇంటి ముందు ర్యాంప్‌పై పార్క్ చేసిన కారును ఆ ట్రాక్టర్‌తో ఢీకొట్టాడు. అక్కడే ఉన్న వైసీపీ జెండాలను పీకేసి, ఫ్లెక్సీలను చించేశాడు. అనంతరం జై జనసేన అంటూ నినాదాలు చేశారు.ఈ దాడిపై పోలీసులకు ముద్రగడ సమాచారం ఇచ్చారు. దీంతో ఘటనాస్థలికి వచ్చి పోలీసులు పరిశీలించారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితుడిని జగపతి నగరానికి చెందిన గంగాధర్‌గా గుర్తించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ఇది తాగిన మైకంలో చేసిన చర్యనా? లేదంటే ఎవరైనా కుట్రపూరితంగా చేయించారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.ముద్రగడ నివాసంపై దాడి జరిగిన విషయం తెలియగానే వైసీపీ శ్రేణులు, ముద్రగడ అభిమానులు హుటాహుటిన ఆయన ఇంటికి చేరుకున్నారు. దాడికి పాల్పడిన వ్యక్తిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కాసేపు అక్కడ ఉత్కంఠ వాతావరణం నెలకొంది.ముద్రగడ కారును ధ్వంసం చేసిన జనసేన కార్యకర్తవైసీపీ నేత ముద్రగడ పద్మనాభరెడ్డి ఇంటికి తెల్లవా రుజామున మూడు గంటలకు ట్రాక్టర్‌తో వచ్చి హల్చల్ చేసిన జనసేన పార్టీకి చెందిన గంగాధర్

# అదుపుతప్పి లోయలో పడ్డ బస్సు.. ఏడుగురు దుర్మరణం



**గుజరాత్ :**ఆదివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. యాత్రికులతో వెళు న్న ఓ ప్రైవేట్ బస్సు అదుపు తప్పి లోయలో పడింది. ప్రమాదంలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. గుజరాత్ రాష్ట్రం డాంగ్ జిల్లా సపుతర హిల్ స్టేషన్ పరిధిలో ఈ ప్రమాదం జరిగింది. తెల్లవారుజామున 5.30 గంటలకు బస్సు అదుపుతప్పి 200 అడుగుల లోతు లోయలోకి దూసుకెళ్లింది.బ్రేకులు ఫెయిల్ కావడం వల్లనే బస్సు అదుపుతప్పి లోయలో పడిందని పోలీసులు తెలిపారు. ప్రమాదంలో డ్రైవర్ సహా ఏడుగురు మృతి చెందారు. ప్రమాదం జరగగానే సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకొని క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. యాత్రికులు మహారాష్ట్రలోని త్రయంబకేశ్వర్ నుంచి గుజరాత్‌లోని ద్వారకకు వస్తుండంగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు.బాధితులంతా మధ్యప్రదేశ్‌లోని గుణ, శివపురి, అశోక్ నగర్ జిల్లాలకు చెందినవారని డాంగ్ జిల్లా కలెక్టర్ మహేశ్ పటేల్ తెలిపారు. వారంతా 2025 డిసెంబర్ 23న మన దేశంలోని వివిధ రాష్ట్రాల్లోగల పుణ్యక్షేత్రాలను దర్శించుకునేందుకు 4 వేర్వేరు బస్సుల్లో బయలుదేరారని చెప్పారు. వాటిలో ఒక బస్సు అదుపుతప్పి లోయలో పడిపోయిందని, బ్రేక్ ఫెయిల్యూర్ వల్లనే డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలిందని అన్నారు.

# టీటీడీ బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యునిగా దేవాదాయశాఖ కమిషనర్ ప్రమాణం



**తిరుమల :** టీటీడీ ధర్మకర్తల మండలి ఎక్స్ అఫిషియో సభ్యునిగా దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ ఆదివారం తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం , శ్రీవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, బోర్డు సెల్ డిప్యూటీ ఈవో ప్రశాంతి, పేష్కార్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇక వాట్సాప్‌లోనూ ఆర్టీసీ బస్ టికెట్లు.. ఎలా బుక్ చేసుకోవాలంటే..!



**హైదరాబాద్ :**ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగకుండా ఈజీగా పనులు పూర్తయ్యేలా ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వివిధ పౌర సేవలను త్వరగా అందించడానికి మన మిత్ర ప్రజల చేతిలో ప్రభుత్వం పేరుతో వాట్సా ప్ గవర్నెన్స్ సేవలను గురువారంనాడు అం దుబాటులోకి తీసుకొచ్చింది. ఈ క్రమంలోనే ఆర్టీసీ బస్సు టికెట్లను కూడా వాట్సాప్‌లోనే బుక్ చేసుకునే సదుపాయాన్ని కూడా తీసు కొచ్చింది.దూర ప్రాంత బస్ సర్వీసులు అన్నింటా వాట్సాప్ ద్వారా టికెట్ బుకింగ్‌కు అవకాశం కల్పించినట్లు ఏపీఎస్ఆర్టీసీ తెలిపింది. వాట్సాప్ ద్వారా బుక్ చేసుకున్న ప్రయాణికులను బస్సుల్లో అనుమతించాలని ఆదేశాలు జారీ చేసింది.

# పక్కింటి అమ్మాయి స్నానం చేస్తుండగా వీడియో తీశాడు.. చివరకు ప్రాణం తీసుకున్నాడు!



**విజయనగరం:**పక్కింటి యువతి స్నానం చేస్తుండగా ఓ యువకుడు వీడియో తీయడం పెను విషాదానికి దారి తీసింది. తనను వీడియో తీయడం గమనించిన యువతి.. కుటుంబసభ్యులకు చెప్పడ ంతో సదరు యువకుడిని చితకబాదారు. అతన్ని ఇంట్లోనే బంధి ంచారు. దీంతో పరువు పోయిందని భావించిన సదరు యువ కుడు అదే ఇంట్లో కేబుల్ వైర్లతో ఉరేసుకున్నాడు. ఏపీలోని విశాఖలో ఈ దారుణ ఘటన చోటుచే సుకుంది.వివరాల్లోకి వెళ్తే.. విజయనగరం జిల్లా పూల్‌బాగ్ ప్రాంతానికి చెందిన గొ ండేటి తాతారావు, పార్వతి దంపతుల రెండో కుమారుడు భాస్క రరావు (30).. వైజాగ్‌లోని ఫార్మాసిటీలోని ఒక కంపెనీలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. గాజువాక శ్రీనగర్ సమీ పంలోని శ్రీరాంనగర్‌లో కిరాయికి ఉంటుడున్నాడు. పెళ్లి కాకపోవడంతో రూంలో ఒంటరిగానే ఉంటున్నాడు. ఈ క్రమంలోనే శనివారం ఉదయం పక్కింటి యువతి స్నానం చేస్తుండగా మొబైల్ ఫోన్‌లో వీడియో తీశాడు. ఇది గుర్తించిన యువతి కుటుంబసభ్యులు భాస్కర్‌రావును నిలదీశారు. వెంటనే అతని ఫోన్ లాక్కొని వీడియోను డిలీట్ చేయించారు.అనంతరం భాస్కరరావుపై యువతి కుటుంబసభ్యులు చేయి చేసుకున్నారు. అంతటితో ఆగకుండా అతని తల్లిదండ్రులను పిలిపించి సంగతి చూస్తామని బెదిరించారు. అతన్ని ఓ గదిలో నిర్బంధించారు. విజయనగరంలో ఉండే తల్లిదండ్రులకు ఫోన్ చేసి విషయం చెప్పి రప్పించారు. వారు వైజాగ్‌కు వచ్చిన తర్వాత తలుపులు తీసి చూడగా.. భాస్కరరావు నిర్జీవంగా కనిపించాడు. ఆ గదిలోని సీలింగ్ ఇనుపరాడ్డుకు కేబుల్ వైరుతో ఉరేసుకుని కనిపించాడు. దీంతో భాస్కరరావు తల్లిదండ్రులు హతాశు లయ్యారు. తన కుమారుడి ముఖంపై గాయాలున్నాయని.. కావాలనే తన కుమారుడిని కొట్టి చంపేశారని భాస్కరరావు తల్లిదండ్రులు ఆరోపించారు.విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. భాస్కరరావు తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు యువతి సహా మరో నలుగురు కుటుంబసభ్యులపై పోలీసులు కేసు నమోదు చేశారు. గాయపరచడం, గదిలో నిర్బంధించడం నేరమని.. అందుకే ఘటనకు కారణమైన ఐదుగుర్ని అదుపులోకి

# తెలంగాణలో బీసీ జనాభా 46.25 శాతం.. 4న క్యాబినెట్ ముందుకు కులగణన నివేదిక



**హైదరాబాద్ :** రాష్ట్రంలో కులగణన లెక్క వెల్లడైంది. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ సుల్తానియా రాష్ట్రంలో కులగణన అంశంపై రూపొందించిన నివేదికను మంత్రివర్గ ఉపసంఘానికి అందజేశారు. మంత్రివర్గ ఉపసంఘం సమావేశమై నివేదికపై చర్చించిన అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. వెనుకబడిన తరగతులకు న్యాయం చేయాలనేదే తమ ఆకాంక్ష అని మంత్రి చెప్పారు. రాహుల్‌గాంధీ ఆకాంక్ష మేరకు రాష్ట్రంలో సామాజిక, కులగణన సర్వే చేపట్టామని తెలిపారు.మన దేశంలో స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి జనగణన జరుగుతున్నదని, అయితే అసలైన పేదలను గుర్తించేందుకు వీలుపడే కులగణన మాత్రం ఇంతవరకు జరగలేదని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కులగణన చేయాలని అసెంబ్లీ తీర్మానించిందని తెలిపారు. బలహీనవర్గాల అభ్యున్నతికి అవసరమైన వివరాల సేకరణ కోసం కులగణన చేపట్టామని అన్నారు. సామాజిక కులగణన సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్‌లు పాల్గొన్నారని చెప్పారు.రాష్ట్రంలోని 96.9 శాతం మంది అంటే 3.54 కోట్ల మంది సర్వేలో పాల్గొని తమ వివరాలను అందించారని మంత్రి తెలిపారు. 3.1 శాతం మంది అంటే 16 లక్షల మంది వివిధ కారణాల వల్ల తమ వివరాలను అందించలేదని అన్నారు. రాష్ట్ర మొత్తం జనాభా 3.70 కోట్లని చెప్పారు. ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉపాధి తదితర అంశాలపై సమగ్ర అధ్యయనం జరిగిందని, సర్వేను అడ్డుకోవాలని కొందరు ప్రయత్నించినా అధికారులు విజయవంతంగా పూర్తిచేశారని తెలిపారు.ఈ నెల 4న కులగణన నివేదికను రాష్ట్ర క్యాబినెట్ ముందు పెడుతామని, క్యాబినెట్‌లో చర్చించిన అనంతరం అసెంబ్లీలో ప్రవేపెడుతామని మంత్రి ఉత్తమ్ చెప్పారు. సమాజంలో విప్లవాత్మక మార్పు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్తోందని అన్నారు. మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, దామోదర రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# మూడో వారం అదే జోరు.. మల్లన్న నామస్మరణతో మార్మోగిన కొమురవెల్లి



**చేర్యాల, ఫిబ్రవరి 2 :** కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి ఆదివారం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు మల్లన్నక్షేత్రానికి భారీగా తరలివస్తున్నారు. 3వ ఆదివారం స్వామి వారి నామస్మరణలతో మల్లన్న క్షేత్రం మార్మోగింది. ఆదివారం సందర్భంగా 30వేల మంది భక్తులు మొక్కులు తీర్చుకున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. శనివారం రాత్రి క్షేత్రానికి చేరుకున్న భక్తులు ఆదివారం వేకువజామున నిద్ర లేచి పవిత్ర స్నానం ఆచరించి స్వామి వారి దర్శనం కోసం క్యూలైన్లలో గంటల పాటు వేచి ఉన్నారు. స్వామి వారి దర్శనం అనంతరం గంగరేగు చెట్టు వద్ద ముడుపులు, పట్నం, మరికొందరు తాము బస చేసిన గదుల వద్ద, మహామండపంలో పట్నాలు వేయించి మొక్కులు తీర్చుకున్నారు.అంతేకాకుండా మరికొందరు గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టి మొక్కులు తీర్చుకోవడంతో పాటు కోరిన కోరికలు తీర్చాలని వేడుకున్నారు. కొందరు భక్తులు అమ్మవార్లకు ఒడి బియ్యం, మల్లన్నకు అభిషేకం, అర్చన తదితర పూజలు నిర్వహించడంతో పాటు గుట్ట పై ఉన్న ఎల్లమ్మకు ఒడి బియ్యం పోసి బోనం సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఈవో కే.రామాంజనేయులు, ఏఈవో బుద్ది శ్రీనివాస్, సూపరింటెండెంట్లు శ్రీరాములు, సురేందర్‌రెడ్డి, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, పాలక మండలి సభ్యులు, సిబ్బంది,అర్చకులు, ఒగ్గ పూజారులు భక్తులకు సేవలందించారు.

ఆలయ వర్గాలకు పోలీసులకు వాగ్వాదం ?కొమురవెల్లి మల్లన్న దర్శనం కోసం భక్తులను ఇతర మార్గాల నుంచి తీసుకువస్తున్నారనే అంశం పై ఆలయ అధికారులు, కొమురవెల్లి పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగినట్లు సమాచారం. ప్రతి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్న క్రమంలో ఆలయ క్యూలైన్ల నుంచి కాకుండా ఇతర మార్గాల నుంచి పోలీసులు ప్రోటోకాల్ పేరిట పలువురిని తీసుకువస్తుండడంతో ఆలయ సిబ్బంది కొందరు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో తాము దర్శనాలకు రాలేదని, ప్రోటోకాల్ మేరకు డ్యూటీ చేస్తున్నామని సదరు అధికారి కొమురవెల్లి ఎస్ఐ రాజు మధ్య వాగ్వాదం జరిగినట్లు తెలిసింది.

# మీ ఓటీపీ ఎంత సేఫ్ సైబర్ మోసాల నుంచి తప్పించుకోవడానికి ఉన్న ఈ విధానాలు తెలుసా!




**హైదరాబాద్ :**బ్యాంకు లావాదేవీలు.. పాన్‌కార్డులో మార్పులు.. ఏది చేయాలన్నా ముందుగా అడిగేది.. 'ఓటీపీ వచ్చిందా?' అని! అయితే, ఈ వన్ టైమ్ పాస్‌వర్డ్‌తో వస్తున్న సమస్యలు అన్నీ ఇన్నీ కావు. ఆన్‌లైన్ లావాదేవీల్లో ఓటీపీ మోసాలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయి. డిజిటల్ డెన్‌లో సైబర్ నేరగాళ్లు విజృంభిస్తున్న తరుణంలో.. ఈ ఓటీపీలు ఎంతవరకు సురక్షితం? అన్న సందేశం తలెత్తకమానదు. సిమ్ స్వాపింగ్, సెక్యూరిటీ ప్రోటోకాల్ లోపాలు ఓటీపీ భద్రతపై అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మరింత పటిష్ఠమైన, ఆధునికమైన భద్రత కల్పించే ఆథెంటికేషన్ పద్ధతులు బయోమెట్రిక్ వెరిఫికేషన్, పాస్‌వర్డ్‌లెస్ ఆథెంటికేషన్ అవసరమని నిపుణుల అభిప్రాయం.అంటే ఒకేసారి మాత్రమే ఉపయోగించగల సాంకేతిక పాస్‌వర్డ్. దీన్ని మన ఆన్‌లైన్ లావాదేవీలు, బ్యాంకింగ్ కార్యకలాపాలు, ఇతర డిజిటల్ వ్యవహారాలకు ఉపయోగిస్తుంటాం. 1990 దశకంలో మొదటిసారి ఈ పద్ధతి పరిచయం అయింది. అప్పటికి ఉన్న పరిస్థితుల్లో డిజిటల్ భద్రతను పటిష్ఠం చేయడమే దీని ప్రధాన ఉద్దేశం. 2000 సంవత్సరం నుంచి ఈ విధానం మరింత ప్రాచుర్యంలోకి వచ్చింది. ఆన్‌లైన్ లావాదేవీలను ధ్రువీకరించడానికి పాస్‌కోడ్ ఓ సురక్షితమైన విధానంగా అమల్లోకి వచ్చింది. టెక్నాలజీ అప్‌డేట్ అవుతున్న కొద్దీ.. ఈ ఓటీపీలు హ్యాకర్ల చేతికి చిక్కుతున్నాయి. తెలివిమీరిన స్కామర్లు ఓటీపీలు జనరేట్ చేసి మరీ.. నిండా ముంచుతున్నారు. సిమ్ స్వాపింగ్, ఫిషింగ్ దాడుల కారణంగా ఎస్సెమ్మెస్ ఆధారిత ఓటీపీల భద్రతపై సందేహానికి తావిస్తున్నది.

ఓటీపీల ప్రమాదాలేంటి?సైబర్ నేరగాళ్లు ఇంటరప్ట్ చేయడం ఎస్సెమ్మెస్ ఓటీపీ భద్రతకు ముప్పుగా మారుతున్నది. 'సిమ్ స్వాప్" మోసాల ద్వారా నేరగాళ్లు నేరుగా వినియోగదారుడి ఫోన్‌నెంబర్‌ను క్లోన్ చేస్తారు. తద్వారా వాళ్లు ఓటీపీ పొందే అవకాశం ఉంది. అలాగే ఫిషింగ్ మెసేజ్‌లు, కాల్స్ ద్వారా ఓటీపీని రాబడతారు. బ్యాంకు నుంచి మాట్లాడుతున్నామనో, క్రెడిట్ కార్డు డిపార్ట్‌మెంట్ నుంచి కాల్ చేస్తున్నామనో నమ్మబలుకుతారు. 'ఇప్పుడు మీ ఫోన్‌కు వచ్చిన ఓటీపీ చెప్పమ'ని అడుగుతారు. అది వాళ్లకు షేర్ చేస్తే చాలు.. అకౌంట్ ఖాళీ అవ్వడం ఖాయం! 'ఫోన్ నెట్‌వర్క్‌ను హ్యాక్ చేయడం ద్వారా వినియోగదారులకు వచ్చే ఓటీపీలను పొందడం నేరగాళ్లకు పెద్ద కష్టమేమీ కాదు. అందుకే ఈ వ్యవస్థను అప్‌డేట్ చేయాలి.అంతేకాదు అపరిచితులకు ఓటీపీ షేర్ చేయరాదన్న స్పృహ అందరికీ కలిగేలా ప్రచారం చేయాల'ని సైబర్ సెక్యూరిటీ నిపుణులు చెబుతున్నారు. ఇక ఇ-మెయిల్ ఆధారిత ఓటీపీలు ఇన్‌బాక్స్‌కి చేరతాయి. ఇవి కూడా వినియోగదారుడి ఇ-మెయిల్ ఖాతా భద్రతపై ఆధారపడి ఉంటాయి. హ్యాకర్లు మెయిల్‌ని హ్యాక్ చేస్తే.. ఓటీపీలను ఇంటరప్ట్ చేయడం పెద్ద కష్టమేం కాదు. ఇక యాప్ ఆధారిత ఓటీపీ విషయానికి వస్తే.. కాస్త సురక్షితమే అనొచ్చు. లాంటి మొబైల్ అప్లికేషన్ల ద్వారా ఈ ఓటీపీలు జనరేట్ అవుతాయి. అయితే, ఈ పద్ధతిలో వినియోగదారులు ఆయా అప్లికేషన్లను ఇన్‌స్టాల్ చేయాల్సిన అవసరం ఉంటుంది. సాంకేతిక పరిజ్ఞానం ఉన్నవాళ్లు దీన్ని ఎంపిక చేసుకోవడం మంచిది.భద్రతకు చిట్కాలుసైబర్ నేరాల నుంచి రక్షించుకోవాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. ఫిషింగ్ లింక్‌లను క్లిక్ చేయకుండా ఉండాలి. ఓటీపీలను అధికారిక యాప్‌లో మాత్రమే ఉపయోగించడం అవసరం. అలాగే డ్యూయల్ ఫ్యాక్టర్ అథెంటికేషన్ భద్రతను మరింత పటిష్ఠం చేయవచ్చు. సైబర్ నిపుణులు లాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రోత్సహిస్తున్నారు.

# ఓట్స్‌ను నేరుగా తినడం ఇష్టం లేదా.. ఇలా తినండి.. మీ గుండె సేఫ్‌గా ఉంటుంది..!

**హైదరాబాద్ :** మన శరీరంలోని అన్ని భాగాలకు రక్తాన్ని సరఫరా చేసేందుకు గుండె నిరంతరాయంగా పనిచేస్తూనే ఉంటుంది. గుండె పంప్ చేసే రక్తం వల్ల మన శరీరంలోని అవయవాలకు సక్రమంగా ఆక్సిజన్, పోషకాలు రవాణా అవుతాయి. అయితే బీపీ పెరగడం, పలు ఇతర కారణాల వల్ల గుండె ఆరోగ్యం దెబ్బ తింటుంది. దీన్ని నిర్లక్ష్యంగా వదిలేస్తే రక్త నాళాల్లో అడ్డంకులు ఏర్పడి గుండె పోటు వచ్చే అవకాశాలు ఉంటాయి. కనుక బీపీ ఉన్నా లేకపోయినా గుండె ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించాల్సి ఉంటుంది. ముఖ్యంగా మనం తీసుకునే ఆహారాల విషయంలో అనేక మార్పులు చేసుకోవాలి. ఈ క్రమంలోనే గుండె ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు ఓట్స్ ఎంతగానో సహాయం చేస్తాయి. ఓట్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు.ఉప్మాలాగా..ఓట్స్‌ను ఉదయం ఉప్మా లాగా చేసి తినవచ్చు. లేదంటే పాలు పోసి కలిపి ఓట్ మీల్‌లా చేసి తినవచ్చు. ఓట్స్‌లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనను కలగజేస్తుంది. ఆకలి వేయకుండా చేస్తుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు ఎంతగానో సహాయం చేస్తుంది. ఓట్స్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు గుండె ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి.



శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో బీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అయితే ఓట్స్‌ను నేరుగా తినలేమని అనుకునేవారు వాటిని పలు రకాలుగా తయారు చేసి తినవచ్చు. దీంతో రుచికి రుచి, పోషకాలకు పోషకాలను పొందవచ్చు.పండ్ల ముక్కలను కలిపి..ఓట్స్‌ను కాస్త ఉడకబెట్టి వాటిల్లో పలు రకాల పండ్ల ముక్కలను కలిపి తింటే ఎంతో రుచిగా ఉంటుంది. బెర్రీలు, అరటి పండ్లు, యాపిల్స్, మామిడి పండ్లు, స్ట్రాబెర్రీలు, కివిలు వంటి పండ్లను ముక్కలుగా చేసి ఓట్స్‌తో కలిపి తింటే రుచిగా ఉండడమే కాదు, అనేక పోషకాలను పొందవచ్చు. దీంతో గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. అలాగే ఓట్స్‌ను ఉడకబెట్టి వాటి మీద బటర్ వేసి కూడా తినవచ్చు. ఆల్మండ్ బటర్, పీనట్ బటర్, కాజు బటర్ ఈ కోవకు చెందుతాయి. ఇవి క్రీమీ టెక్చర్‌ను కలిగి ఉంటాయి. ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి కనుక మనకు హాని చేయవు. వీటిని ఓట్స్‌తో కలిపి తింటే గుండెకు ఎంతో మేలు జరుగుతుంది.డార్క్ చాకొలెట్..ఓట్స్‌తో కలిపి డార్క్ చాకొలెట్‌ను కూడా తినవచ్చు. డార్క్ చాకొలెట్లలో కొకొవా అధికంగా ఉంటుంది. ఇది రుచిగా ఉండడమే కాదు అనేక యాంటీ ఆక్సిడెంట్లను మన శరీరానికి అందజేస్తుంది. ఓట్స్‌ను ఉడకబెట్టి డార్క్ చాకొలెట్లతోనూ కలిపి తినవచ్చు. దీంతో పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. అదేవిధంగా ఓట్స్‌పై మన వంట ఇంట్లో ఉండే మసాలా దినుసులను చల్లి కూడా తినవచ్చు. దాల్చిన చెక్క, జాజికాయ, యాలకులు, లవంగాలు వంటి వాటిని పొడి చేసి ఓట్స్‌పై చల్లి తింటే చెప్పలేనన్ని లాభాలు కలుగుతాయి. ఈ మిశ్రమంలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు హైబీపీని తగ్గిస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇలా పలు రకాల ఆహారాలను ఓట్స్‌తో కలిపి తింటే అనేక లాభాలను పొందవచ్చు. గుండెను సంరక్షించుకోవచ్చు.

# గిరిజన వ్యవహారాల శాఖను ఉన్నత కులాల వారికి ఇవ్వాలి: కేంద్ర మంత్రి సురేష్ గోపి



**న్యూఢిల్లీ:** కేంద్ర పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి వివాదస్పద వ్యాఖ్యలు చేశారు.

గిరిజన వ్యవహారాల శాఖను ఉన్నత కులాల వారికి ఇవ్వాలని అన్నారు. నటుడి నుంచి రాజకీయ నేతగా మారిన సురేష్ గోపి ఆదివారం ఢిల్లీలో జరిగిన బీజేపీ ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. గిరిజన వ్యవహారాల శాఖను ఉన్నత కులాలు వారు పర్యవేక్షిస్తేనే నిజమైన పురోగతి సాధ్యమవుతుందని అన్నారు. 'గిరిజన సమాజానికి చెందిన వ్యక్తి మాత్రమే ఆ వ్యవహారాల శాఖ మంత్రి అవుతున్నారు. ఇది మన దేశానికి శాపం. గిరిజన సమాజం వెలుపల నుంచి ఒకరిని వారి సంక్షేమం కోసం నియమించాలనేది నా కల. నా భావన. ఒక బ్రాహ్మణుడు లేదా నాయుడు ఆ శాఖ బాధ్యతలు చేపట్టనివ్వండి. గణనీయమైన మార్పు ఉంటుంది' అని అన్నారు.కాగా, అదే విధంగా గిరిజన నాయకులకు ఉన్నత వర్గాల సంక్షేమ శాఖ ఇవ్వాలని సురేష్ గోపి సూచించారు. మన ప్రజాస్వామ్య వ్యవస్థలో అలాంటి మార్పు జరుగాలని అన్నారు. అలాగే గిరిజన వ్యవహారాల శాఖను నిర్వహించాలనే తన కోరికను కూడా ఆయన వ్యక్తం చేశారు. ఆ మంత్రిత్వ శాఖను తనకు కేటాయించాలని ప్రధాని మోదీని కోరినట్లు తెలిపారు. అయితే, శాఖల కేటాయింపులో కొన్ని విధానాలు ఉన్నాయని అన్నారు.మరోవైపు కేరళలోని త్రిస్సూర్ ఎంపీ సురేష్ గోపి చేసిన ఈ వ్యాఖ్యలపై ఆ రాష్ట్రంలో విమర్శలు వెల్లువెత్తాయి. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి బెనోయ్ విశ్వం తీవ్రంగా మండిపడ్డారు. కుల వ్యవస్థపై వ్యాఖ్యలు చేసిన సురేష్ గోపితోపాటు విద్య, సంక్షేమంలో కేరళ వెనుకబడిందని రాష్ట్రాన్ని అవమానించిన కేంద్ర సహాయ మంత్రి జార్జ్ కురియన్‌ను మంత్రి పదవుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

# రూ. 12.75 లక్షల ఆఫర్ బీజేపీ బిగ్ స్కెచ్ వేసిందా?



**న్యూఢిల్లీ:** కేంద్ర బడ్జెట్లో ఎవరి ఊహకు అందని వరం ప్రకటించారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. వేతన జీవులపై కనికరం చూపుతూ ఆదాయపు పన్ను పరిమితిని రూ.12.75 లక్షలకు పెంచారు.కేంద్ర బడ్జెట్లో ఎవరి ఊహకు అందని వరం ప్రకటించారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. వేతన జీవులపై కనికరం చూపుతూ ఆదాయపు పన్ను పరిమితిని రూ.12.75 లక్షలకు పెంచారు. ఏటా బడ్జెట్ సమయంలో ఆదాయపు పన్ను మినహాయింపును కోరుకోవడం సగటు ఉద్యోగికి పరిపాటి. ఈ సారి కూడా ఇదే విధంగా ఎంతో కొంత పన్ను సడలింపు కోరుకున్నారు. కానీ, కలిసొచ్చే కాలానికి నడిచొచ్చే కుమారుడు లభించినట్లు ఏదో లక్షో, రెండు లక్షలో సడలిస్తారనుకుంటే ఏకంగా రూ.5.75 లక్షలు పెంచి రూ.12.75 లక్షల వరకు పన్ను చెల్లించక్కరలేదని ప్రకటించడం విస్మయానికి గురిచేసింది. ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగం చూస్తున్న వారంతా తాము వింటున్నది నిజమేనా? లేక కలా? అంటూ కాసేపు ఆశ్చర్యపోయారు. అయితే తేరుకున్నాక తమ పాలిట మహాలక్ష్మిగా నిర్మలమ్మను కీర్తించారు. ఇది నాణేనికి ఒకవైపు కాగా, మరోవైపు ఉన్నఫళంగా కేంద్రం మధ్య తరగతి జనానికి భారీ ఊరట కల్పించడానికి కారణం వేరే ఉందని అంటున్నారు.కేంద్రంలో ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చి పదేళ్లు అవుతోంది. ఈ దఫాతో మోదీ ప్రభుత్వం మొత్తం 11 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టినట్లైంది. అయితే గత పదిసార్లు వేతన జీవులపై కన్నెత్తి చూడని సర్కారు ఇప్పుడు భారీ నజరానా ఇవ్వడానికి ప్రధాన కారణం ఢిల్లీ ఎన్నికలే అని విశ్లేషిస్తున్నారు. దేశ రాజధానిలో అధికారం కోల్పోయి 25 ఏళ్లు కావస్తున్నందున ఈ సారి కచ్చితంగా గెలవాలని భావిస్తోంది బీజేపీ. ఇదే సమయంలో ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆప్ ప్రభుత్వం వరుసగా రెండు సార్లు గెలిచింది. ముచ్చటగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధిస్తామని ధీమా వ్యక్తం చేస్తోంది. దీంతో గెలుపు కోసం పగలు రాత్రి తేడా లేకుండా పనిచేస్తున్న బీజేపీ.. ఎన్నో ఉచిత హామీలు ప్రకటించింది. వీటికి పోటీగా ప్రత్యర్థి పార్టీలైన ఆప్, కాంగ్రెస్ కూడా ఉచిత హామీలు గుప్పిస్తున్నాయి. దీంతో బడ్జెట్ తో భారీ గూగ్లీ విసరాలని బీజేపీ ప్లాన్ చేసిందని అంటున్నారు.ఢిల్లీ ఎన్నికలకు మరో నాలుగు రోజులు మాత్రమే ఉండటంతో బడ్జెట్ లో నేరుగా ప్రయోజనాలు కల్పించే పథకాలు ఏవీ ప్రకటించలేకపోయింది. ఇదే సమయంలో త్వరలో ఎన్నికలు జరగనున్న బిహార్ రాష్ట్రానికి పెద్దపీట వేసింది. దీంతో ఢిల్లీ ఓటర్లను మచ్చిక చేసుకునే వ్యూహంతో ఆదాయపు పన్ను పరిమితిని భారీగా సడలించేందుకు రెడీ అయిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఢిల్లీలో ఎక్కువగా మధ్య తరగతి వారు ఏటా ఆదాయపు పన్ను రూపంలో కేంద్రానికి రూ.1.78 లక్షలు చెల్లిస్తున్నట్లు చెబుతున్నారు. ఢిల్లీ మొత్తం ఓటర్లు కోటి 55 లక్షలు కాగా, ఇందులో దాదాపు 40 లక్షల మంది ట్యాక్స్ పేయర్స్ ఉన్నారని లెక్కలు చెబుతున్నాయి. వీరి కుటుంబ సభ్యుల ఓట్లు కలిపితే దాదాపు 67 శాతం ఓటర్లు మధ్యతరగతి వారేనని అంచనా. వీరి అభిమానాన్ని చూరగొంటే ఢిల్లీలో ఈజీగా గట్టెక్కవచ్చని బీజేపీ ప్లాన్ చేసిందని చెబుతున్నారు.వాస్తవానికి బీజేపీకి ఈ మాస్టర్ ప్లాన్ ఇచ్చింది కూడా ప్రతిపక్షమే కావడం గమనార్హం. ఢిల్లీలో మధ్య తరగతి ఓటర్లు ఎక్కువగా ఉన్నందున మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆ వర్గంపై ఫోకస్ చేశారు. వారి మనసులను గెలుచుకునేందుకు కేంద్రాన్ని ఇరుకున పెట్టేలా ఇటీవల విమర్శలు గుప్పించారు. రూ.7 లక్షల వరకు ఉన్న ఆదాయపన్ను పరిమితిని రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్రం మధ్య తరగతి ప్రజలను ఏటీఎంగా వాడుకుంటోందని తీవ్ర విమర్శలు చేశారు. అయితే బీజేపీ కేజ్రీవాల్ విమర్శలనే సంధించిందంటున్నారు.

# బడ్జెట్ వరాలతో ఈవీ వాహనాల ధరలు తగ్గేదెంత?

**న్యూఢిల్లీ:** గడిచిన కొన్నేళ్లుగా వ్యక్తిగత పన్ను ఆదాయం మీద కరుణ చూపని తీరుకు భిన్నంగా ఈసారి ఏకంగా 12 లక్షల వరకు వార్షిక ఆదాయానికి ఎలాంటి పన్ను ఉండదని తేల్చేశారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.

ప్రతి ఏటా ప్రవేశ పెట్టే కేంద్ర బడ్జెట్ వైపు సగటుజీవి ఆశగా ఎదురుచూస్తుంటారు. కేంద్రం కరుణించి.. వరాల ప్రకటన ఏమైనా చేస్తారని. గడిచిన కొన్నేళ్లుగా వ్యక్తిగత పన్ను ఆదాయం మీద కరుణ చూపని తీరుకు భిన్నంగా ఈసారి ఏకంగా 12 లక్షల వరకు వార్షిక ఆదాయానికి ఎలాంటి పన్ను ఉండదని తేల్చేశారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. అయితే.. దీనికి సంబంధించి మెలిక ఉందని చెప్పినా.. మొత్తంగా ఏడాదికి వార్షిక జీతం రూ.23 లక్షలు ఉన్న వారికి ఏకంగా



రూ.1.10 లక్షల వరకు మేలు జరుగుతుందన్న మాట పలువురి నోట వినిపిస్తోంది.ఆర్థిక మంత్రి నోట వచ్చిన ట్యాక్స్ రిబేట్ వేతనజీవుల్లో కొత్త ఉత్సాహాన్ని పెంచిందని చెప్పాలి. ఇదిలా ఉండగా.. పన్ను మినహాయింపు జాబితాలోని కొన్ని వస్తువుల కారణంగా విద్యుత్ వాహనాల ధరలు తగ్గనున్న విషయం బడ్జెట్ లో ప్రస్తావించారు. అయితే.. ఈ మినహాయింపు కారణంగా సగటు జీవికి ఎంత మేర ఉపశమనంగా మారుతుంది? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది.

విద్యుత్ వాహనాల్ని మరింతగా ప్రోత్సహించేందుకు ఈవీ బ్యాటరీ తయారీకి అవసరమైన ముడి సామాగ్రి మీద సుంకాల మినహాయింపు ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈవీ బ్యాటరీల తయారీకి వినియోగించే వస్తువుల్లో 35 క్యాపిటల్ గూడ్స్ .. మొబైల్ ఫోన్ బ్యాటరీకి సంబంధించి మరో 28 మూలధన సరకులకు సుంకాల జాబితా నుంచి తప్పించారు.

# తిరుపతి తొక్కిసలాట ఘటనపై రెండోరోజు కొనసాగిన విచారణ



**తిరుమల :** తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనపై న్యాయ విచారణ ప్రారంభమైంది. విచారణ అధికారి రిటైర్డ్ జడ్జి, జస్టిస్ సత్యనారాయణ మూర్తి ఆదివారం తిరుపతిలో పర్యటించారు. తొలిరోజు జిల్లా కలెక్టర్, ఎస్పీ హర్షవర్ధన్ రాజా విచారణ ముందు హాజరై వివరాలు అందజేశారు. అనంతరం ఘటన జరిగిన పద్మావతి పార్కును రిటైర్డ్ జడ్జి సందర్శించారు. జరిగిన ఘటన వివరాలను, ప్రమాదానికి గల కారణాలను అక్కడి అధికారులతో క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు.ఆదివారం రెండో రోజు కలెక్టర్ కార్యాలయంలో టీటీడీ ఈవో శ్యామలరావు విచారణ అధికారి ముందు హాజరయ్యారు. రుయా, స్విమ్స్ వైద్యుల నుంచి నివేదికను తెప్పించుకుని పరిశీలించారు. జనవరి 10న వైకుంఠ ద్వారా దర్శనాల సందర్భంగా రెండు రోజుల ముందు నుంచి తిరుపతిలో దర్శనాల టోకెన్లను జారీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 8వ తేదీన జరిగిన తొక్కిసలాటలో 6గురు చనిపోగా 50 మంది గాయపడ్డారు. ఈ ఘటనపై స్పందించిన ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.

# 80కి పైగా కనెక్టెడ్ ఫీచర్లతో కియా సైరోస్ ఆవిష్కరణ.. ఆ మూడు కార్లకు గట్టి పోటీ



**న్యూఢిల్లీ:** దక్షిణ కొరియా కార్ల తయారీ సంస్థ కియా ఇండియా అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సబ్-4 మీటర్ కంపాక్ట్ ఎస్‌యూవీ కియా సిరోస్ కారును దేశీయ మార్కెట్‌లో ఆవిష్కరించింది. ఈ కారు ధర రూ. 9 లక్షల నుంచి (ఎక్స్ షోరూమ్) ప్రారంభం అవుతుంది. టాప్ వేరియంట్ కారు ధర రూ.17.80 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. ఇతర కార్లతో కాంపిటీటివ్‌గా ఉండటంతోపాటు ప్రయాణించే వారికి కంఫర్ట్‌గా, స్పేసియస్‌గా ఉంటుంది. పలు అద్భుతమైన ఫీచర్లు, పవర్ ట్రైన్ ఆప్షన్లలో అందుబాటులో ఉంది. ఇప్పటికే ఈ సెగ్మెంట్‌లో మార్కెట్‌లో ఉన్న మారుతి సుజుకి బ్రెజా టాటా నెక్సాన్ హ్యుందాయ్ వెన్యూ మహీంద్రా ఎక్స్‌యూవీ 3ఎక్స్ఓ కార్లకు గట్టి పోటీ ఇస్తుందీ కియా సైరోస్ రెండు ఇంజిన్ ఆప్షన్లతో కియా సైరోస్ కియా సైరోస్ రెండు ఇంజిన్ ఆప్షన్లు స్మార్ట్ స్ట్రీమ్ 1.0 లీటర్ టీ-జీడీఐ పెట్రోల్ 1.5 లీటర్ల సీఆర్‌డీఐ వీజీటీ డీజిల్ ఆప్షన్లలో లభిస్తుంది. టీ-జీడీఐ పెట్రోల్ ఇంజిన్ గరిష్టంగా 120పీఎస్ విద్యుత్, 172ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. సీఆర్‌డీఐ వీజీటీ డీజిల్ ఇంజిన్ గరిష్ట ంగా 116పీఎస్ విద్యుత్, 250ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. టీ-జీడీఐ పెట్రోల్ ఇంజిన్ కారు 6-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ లేదా 7-స్పీడ్ డీసీటీ, సీఆర్‌డీఐ వీజీటీ డీజిల్ ఇంజిన్ 6-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ లేదా 6-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్లలో లభిస్తు ంది.కియా సైరోస్ కారు సిక్స్ ట్రిమ్స్- నాలుగు స్టాండర్డ్, రెండు ఆప్షన్లు హెచ్‌టీకే హెచ్‌టీకే (ఓ) హెచ్‌టీకే హెచ్‌టీఎక్స్ హెచ్‌టీఎక్స్ం అందుబాటులో ఉంది.

# మరదలిపై హత్యాచారం కోసం.. రూ.40,000 లోన్ తీసుకున్న బావ



**లక్నో:** తనతో సంబంధం ఉన్న మరదలు అడ్డు తొలగించుకునేందుకు బావ కుట్రపన్నాడు. ఇద్దరితో కలిసి ఆమెపై సామూహిక అత్యాచారం చేసి హత్య చేశాడు. కిల్లర్స్‌కు డబ్బులు ఇచ్చేందుకు రూ.40,000 లోన్‌గా తీసుకున్నాడు. దర్యాప్తు చేసిన పోలీసులు అతడ్ని అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పెళ్లైన ఆశిష్‌కు భార్య చెల్లెలైన మరదలుతో వివాహేతర సంబంధం ఏర్పడింది. బ్లాక్‌మెయిల్ చేయడంతో ఆమె అడ్డు తొలగించుకోవాలని అతడు భావించాడు.కాగా, మరదలు హత్య కోసం ఆసుపత్రి ఉద్యోగి శుభమ్ సహాయాన్ని ఆశిష్ కోరాడు. ఆ తర్వాత మరో సహచరుడు దీపక్ వీరికి తోడయ్యాడు. రూ.30,000 ఇస్తే ఆమెను చంపుతామని వారు చెప్పారు. దీంతో ఆశిష్ రూ.40,000 లోన్ తీసుకున్నాడు. అడ్వాన్స్‌గా పది వేలు వారికి చెల్లించాడు. మరదలి హత్య తర్వాత మిగతా రూ.20,000 ఇస్తానని చెప్పాడు.జనవరి 21న ఆశిష్, శుభమ్, దీపక్ కలిసి ఆ మహిళను స్కూటర్‌పై మీరట్‌లోని నాను కాలువ వద్దకు తీసుకెళ్లారు. అక్కడ ఆమెపై వారు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ తర్వాత చున్నీతో గొంతు నొక్కి ఆ మహిళను హత్య చేశారు. పెట్రోల్ పోసి ఆమె మృతదేహాన్ని తగులబెట్టారు.మరోవైపు, మహిళ మిస్సింగ్‌పై ఆమె కుటుంబం పోలీసులకు ఫిర్యాదు చేసింది. దర్యాప్తు చేయగా ఆమె చివరిసారి ఆశిష్, శుభం, దీపక్‌తో కలిసి కనిపించినట్లు తెలుసుకున్నారు. దీంతో ఆశిష్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. నేరం ఒప్పుకోవడంతో పోలీసులు అతడ్ని అరెస్ట్ చేశారు. మహిళ మృతదేహాన్ని కాల్చిన ప్రదేశం నుంచి ఆధారాలు సేకరించారు. పరారీలో ఉన్న శుభం, దీపక్ కోసం వెతుకుతున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# ఏపీలో అంతుచిక్కని వైరస్.. లక్షల్లో కోళ్లు మృతి



**గోదావరి:**ఏపీలో కోళ్లకు అంతుచిక్కని వైరస్ కలవరపెడుతున్నది. సాయంత్రానికి ఆరోగ్యంగా కనిపించే కోళ్లు.. ఉదయం వరకు అనారోగ్యంతో మృత్యువాత పడుతున్నాయి. అలా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో రోజుకు వేల సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. దీంతో లక్షల రూపాయల నష్టం వస్తుందని కోళ్ల ఫారాల నిర్వాహకులు ఆందోళన చెందుతున్నారు.వైరస్ లక్షణాలతోనే ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో రోజుకు వేల సంఖ్యలో కోళ్లు మరణిస్తున్నాయని తెలుస్తోంది. డిసెంబర్‌లోనే ఈ వైరస్ మొదలైంది. సంక్రాంతి సమయంలో అంటే జనవరి 13 వరకు ఈ వైరస్ విజృంభించింది. ఈ వైరస్ కారణంగా ఇప్పటికే 40 లక్షల కోళ్లు చనిపోయి ఉంటాయని ఒక అంచనా. దీంతో పౌల్ట్రీ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.కోళ్లకు ఈ వైరస్ రావడం ఇదే తొలిసారి ఏమీ కాదు. 2012, 2020లో కూడా ఇదే తరహాలో వైరస్ వ్యాపించింది. నాలుగేళ్ల క్రితం ఈ వ్యాధి సోకిన అనేక కోళ్లు మృత్యువాతపడ్డాయి. అప్పుడు కోళ్లు ఎందుకు చనిపోతున్నాయో కూడా తెలియని అయోమయం నెలకొంది. వైరస్ సోకి కోళ్లు మరణిస్తున్నాయనే వార్త బయటకు రాగానే అమ్మకాలు కూడా గణనీయంగా తగ్గిపోయాయి. దీంతో చికెన్ ధరలు భారీగా దిగొచ్చాయి. అప్పుడు వైరస్ సోకడానికి చాలా రోజుల సమయం పట్టింది. ఇప్పుడు మళ్లీ అదే తరహా వైరస్ వ్యాపిస్తున్నట్లు తెలుస్తోంది.ఈ వైరస్ సోకిన కోడికి లక్షణాలు ఏమీ కనిపించవు. ఎప్పటిలాగే ఆరోగ్యంగా తిరుగుతున్నట్టే కనిపించి.. ఉన్నట్టుండి చనిపోతుంది. ఈ వైరస్ సోకితే దాని ప్రభావం నేరుగా గుండెపైనే ఉంటుందని పశువైద్యులు చెబుతున్నారు. వైరస్ సోకిన కోడికి గుండెనిండా నీరు పట్టేయడం వల్ల గుండెపోటు వంటిది సంభవించి చనిపోతాయని పేర్కొంటున్నారు. వైరస్ సోకిన కోడిని గుర్తించి వ్యాక్సిన్ వేసినా ఫలితం ఏ మాత్రం ఉండదని అంటున్నారు.

## చిన్నారులకు మెరుగైన విద్యను అందించాలి: ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి



**నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 2 :** చిన్నారుకు ఉపాధ్యాయులు మెరుగైన విద్యను అందించి విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరేలా కృషి చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గం సోషల్ సర్వీస్ నాయకుడు మండల రాధాకృష్ణ యాదవ్‌తో కలిసి కాకతీయనగర్‌లోని డింపుల్ ప్లే స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల నుంచే మెరుగైన విద్యను అందించి విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరేలా కృషి చేయాలన్నారు. అనంతరం ప్లేస్కూల్ ప్రిన్సిపల్ టి. దివ్య రాజ్ మట్లాడుతూ క్రమశిక్షణ, నాణ్యమైన విద్యను అందించడమే డింపుల్ ప్లేస్కూల్ ప్రధాన ఉద్దేశమని వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మండల చిన్నయాదవ్, రాజ్, మండల భరత్, తదితరులు ఉన్నారు.

## 'చోళీ కే పీచే క్యా హై' సాంగ్‌కు వరుడు డ్యాన్స్.. పెళ్లి రద్దు చేసిన వధువు తండ్రి



**న్యూఢిల్లీ:** పెళ్లిలో సరదాగా తన ఫ్రెండ్స్‌తో కలిసి డ్యాన్స్ చేసిన వరుడికి వధువు తండ్రి షాక్ ఇచ్చాడు. 'చోళీ కే పీచే క్యా హై' సాంగ్‌కు వరుడు డ్యాన్స్ చేయడంపై ఆగ్రహం చెందాడు. దీంతో పెళ్లిని రద్దు చేసి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. విస్తూపోయే ఈ సంఘటన దేశ రాజధాని ఢిల్లీలో జరిగింది. పెళ్లికుమారుడు తన కుటుంబం, బంధువులతో కలిసి ఊరేగింపుగా పెళ్లి వేదిక వద్దకు చేరుకున్నాడు. అయితే సరదాగా డ్యాన్స్ చేయాలని స్నేహితులు ఒత్తిడి చేశారు. 'చోలీ కే పీచే క్యా హై' సాంగ్ ప్లే చేయడం, ఫ్రెండ్స్ డ్యాన్స్ చేయడంతో వరుడు కూడా వారితో కలిశాడు. ఆ పాటకు తగ్గట్టుగా హావభావాలతో డ్యాన్స్ చేశాడు.కాగా, వరుడి డ్యాన్స్ చూసి వధువు తండ్రి ఆగ్రహంతో రగిలిపోయాడు. పెళ్లి తంతును వెంటనే ఆపించాడు. పెళ్లికొడుకు చర్యల వల్ల తమ కుటుంబ విలువలకు అవమానం జరిగిందని ఆరోపించాడు. పెళ్లిని రద్దు చేశాడు.మరోవైపు పెళ్లి ఆపేయాలన్న తండ్రి నిర్ణయంతో పెళ్లికూతురు ఏడ్చింది. ఆమె తండ్రికి నచ్చజెప్పేందుకు వరుడు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. పెళ్లి రద్దు చేసిన ఆయన అక్కడి నుంచి వెళ్లిపోయాడు. అలాగే పెళ్లికొడుకు, అతడి కుటుంబంతో మాట్లాడవద్దని, వారిలో ఎలాంటి సంబంధాలు వద్దని తన కుమార్తెకు తెగేసి చెప్పాడు.కాగా, ఈ వార్తకు సంబంధించిన పత్రిక క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో కొందరు నెటిజన్లు సీరియస్‌గా, మరికొందరు ఫన్నీగా స్పందించారు.

## సీఎం రేవంత్ రెడ్డికి ఆ రోగుల లక్షణాలు : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత, మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ మానసిక స్థితి మీద నాకు సీరియస్ డౌట్స్ ఉన్నాయి.. నాకే కాదు, యావత్తు తెలంగాణకు అనుమానాలు ఉన్నా యని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొ న్నారు.ఆయన ఆలోచనలు, మాటలు, చేతలు చూ స్తుంటే యాంటీ సోషల్ పర్సనాలిటీ డిసార్డర్ బార్డర్‌లైన్ పర్సనాలిటీ డిసార్డర్ లేదా బైపోలార్ డిసార్డర్ రోగి లక్షణాలుగా కనిపిస్తున్నాయని ఆర్ఎస్పీ పేర్కొన్నారు.

సీఎం బాధ్యతలు ఎవరికైనా తాత్కాలికంగా అప్పజెప్పి వారిని ఎర్రగడ్డలో ఉన్న మెంటల్ హాస్పిటల్ లేదా ఆశా హాస్పిటల్ లేదా చేతన హాస్పిటల్‌లో ఉన్న క్వాలిఫైడ్ మెంటల్ హెల్త్ ప్రొఫెషనల్స్‌కు చూపిస్తే బాగుంటుందేమో ఆలోచించాలని వారి కుటుంబ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం లయన్స్ క్లబ్ కృషి చేయాలి : జయరాజ్




**ధర్మారం, ఫిబ్రవరి2:** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధం కోసం సమిష్టిగా కృషి చేయాలని ప్రముఖ కవి, కళాకారుడు జయరాజ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం బొమ్మరెడ్డిపల్లిలోని మహేశ్వర ఫంక్షన్ హాల్‌లో లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ తన్నీరు రాజేందర్, క్లబ్ మహిళా ప్రధాన కార్యదర్శి తన్నీరు పద్మ ఆధ్వర్యంలో నిర్వహించిన రీజినల్ మీట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ప్రజా సేవలో ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందింది అని అన్నారు.ఈ క్లబ్ ద్వారా పేద ప్రజానీకానికి ఎంతో సేవలు చేయడంతో పాటు ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి మన్నారు.

# పార్టీలో విభేదాలు సహజమే.. వీఎస్ఆర్ రాజీనామాపై పెద్దిరెడ్డి

**అమరావతి :**రాజకీయాల నుంచి రిటైర్మెంట్ తీసుకుంటున్నట్లు విజయసాయి ప్రకటించిన వారం రోజుల తర్వాత ఈ విషయమై పెద్దిరెడ్డి వ్యాఖ్యలు చేయడం ఆసక్తికరంగా మారింది.వైసీపీ మాజీ ఎంపీ, సీనియర్ నేత విజయసాయిరెడ్డి రాజీనామాపై ఆ పార్టీకి చెందిన మరో ముఖ్యనేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పందించారు. రాజకీయాల నుంచి రిటైర్మెంట్ తీసుకుంటున్నట్లు విజయసాయి ప్రకటించిన వారం రోజుల తర్వాత ఈ విషయమై పెద్దిరెడ్డి వ్యాఖ్యలు చేయడం ఆసక్తికరంగా మారింది. అయితే ఎక్కడా విజయసాయి పేరు ప్రస్తావించకపోయినా, పార్టీ అన్నాక చిన్న చిన్న సమస్యలు, విభేదాలు ఉంటుంటాయని పెద్దిరెడ్డి వ్యాఖ్యానించడం చర్చకు తావిస్తోంది.పార్టీలో కొత్తగా పదవులు పొందిన కార్యకర్తలు, నాయకులకు అభినందనలు అంటూ మీడియాతో మాట్లాడిన పెద్దిరెడ్డి పరోక్షంగా వీఎస్ఆర్ రాజీనామాపై వ్యాఖ్యలు చేశారని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. పదవులు పొందిన వారిందరికీ అభినందనులు. కొత్తగా పదవుల్లోకి వచ్చిన వారు పార్టీ గెలుపు కోసం పనిచేయాలి. పార్టీ అన్నాక చిన్న చిన్న సమస్యలు వస్తుంటాయి. అంతా సర్దుకుపోవాలని క్యాడర్ కు దిశానిర్దేశం చేశారు. అయితే పెద్దిరెడ్డి వ్యాఖ్యలు విజయసాయిని ఉద్దేశించినవేనా? అని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.పార్టీ ఆవిర్భావం నుంచి వైసీపీలోనే కొనసాగిన విజయసాయిరెడ్డి ఇటీవల రాజకీయాల నుంచి వైదొలగారు. ఆయన రాజీనామాను పార్టీ అధిష్ఠానం కూడా ఆమోదించింది. అయితే రాజీనామా తర్వాత ఆయన మాజీ సీఎం జగన్ సోదరి, ఏపీసీసీ చీఫ్ షర్మిలతో భేటీ అయ్యారు. సుమారు మూడు గంటల పాటు ఇద్దరూ చర్చించారు. ఈ భేటీ రాజకీయంగా చాలా ఆసక్తి రేపుతోంది. దీంతో పెద్దిరెడ్డి రియాక్ట్ అయ్యారంటున్నారు.తన రాజీనామాకు ఎలాంటి రాజ కీయ, ఆర్థిక కారణాలు లేవని విజయసాయిరెడ్డి చెబుతున్నా, ఆయన



ఆకస్మిక రాజకీయ సన్యా సానికి బలమైన కారణమేదో ఉందని అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాజకీయాల్లో ఒక్కోసారి సర్దుకుపోవాల్సివస్తుందనే యాంగిల్ లో పెద్దిరెడ్డి ఆసక్తికరంగా మారాయి.

# ఎమ్మెల్యేల రహస్య భేటీ దుమారం! కండ కండాలుగా ఖండిస్తున్న ఎమ్మెల్యేలు



**పాలమూరు :**తెలంగాణలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల రహస్యభేటీ దుమారం రేపుతోంది. ఓ మంత్రికి వ్యతిరేకంగా కొందరు ఎమ్మెల్యేలు సీక్రెట్ గా సమావేశమయ్యారనే వార్త రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం రేపుతోంది. ఈ భేటీకి ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్యే నేతృత్వం వహించారని, పది మంది వరకు హాజరైన ఎమ్మెల్యేలు మంత్రి తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారని మీడియాలో ప్రచారం జరిగింది. అయితే తాము అలాంటి సమావేశాలు ఏమీ జరపలేదని ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా ఖండిస్తున్నారు. ఇంతకీ కాంగ్రెస్ ఎమ్మెల్యేల సీక్రెట్ మీటింగ్ జరిగిందా? లేదా? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వంపై ఇటీవల తీవ్రస్థాయిలో రియాక్ట్ అయ్యారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేల భేటీ సమాచారం సంచలనం రేపింది. ఈ విషయంపై కాంగ్రెస్ తోపాటు ప్రతిపక్ష పార్టీలు బీఆర్ఎస్, బీజేపీ స్పందించాయి. కాంగ్రెస్ లో అసమ్మతి మొదలైందని ప్రతిపక్షాలు ఆరోపిస్తుండగా, కాంగ్రెస్ మాత్రం తమ ఎమ్మెల్యేల సమావేశమేమీ జరగలేదని చెబుతోంది. ఈ నేపథ్యంలో సమావేశానికి వెళ్లారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు సైతం స్పందిస్తున్నారు. ప్రతిపక్షాల విమర్శలను, మీడియా ప్రచారాన్ని ఖండిస్తున్నారు.సమావేశానికి నేతృత్వం వహించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కూడా రహస్య భేటీ వార్తలపై రియాక్ట్ అయ్యారు. మీడియా అంటే తనకు ఎంతో గౌరవం ఉందని, కానీ వక్రీకరించి వార్తలు రాయడం సబబు కాదని వ్యాఖ్యానించారు. తాము ఎలాంటి రహస్య సమావేశాలు నిర్వహించలేదని వివరణ ఇచ్చారు. ఒకవేళ సమావేశం జరిగినట్లు ఏ ఆధారం చూపినా తనపై చర్యలు తీసుకోవచ్చని సవాల్ విసిరారు. తాము రహస్యంగా కలిశామని వార్తలు ప్రచారం చేయడం సరైన చర్యకాదన్నారు. ప్రతిపక్షం బీఆర్ఎస్ ఒక ఫేక్ ప్రచారాన్ని తెరపైకి తెస్తే, మీడియా, కొందరు యూట్యూబర్లు అదే అంశాన్ని హైలెట్ చేయడం భావ్యం కాదన్నారు.ఇక ఇదే అంశంపై మరో ఎమ్మెల్యే నాయిని రాజేంద్రరెడ్డి కూడా స్పందించారు. తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వంపై కుట్ర జరుగుతోందని చెప్పడానికి ఈ ప్రచారమే నిదర్శనమన్నారు. కుట్ర వెనుక ఎవరున్నా వదిలే ప్రసక్తి లేదని నాయిని హెచ్చరించారు. తమపై నిరాధార ఆరోపణలు చేస్తున్నవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఈ విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వివరణ ఇస్తామని నాయిని రాజేంద్రరెడ్డి వివరించారు.సమావేశం జరగలేదంటూనే ఎమ్మెల్యేలు వివరణ ఇవ్వడంపై రాజకీయ పరిశీలకులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నిప్పులేనిదే పొగురాదు కదా అంటున్నారు. మరోవైపు ఈ అంశంపై కాంగ్రెస్ హైకమాండ్ ఆరా తీస్తోంది. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యేలకు ఫోన్ చేసి వ్యక్తిగతంగా మాట్లాడినట్లు చెబుతున్నారు. రహస్య భేటీ జరిగిందా? లేదా? ఎందుకు పది మంది ఎమ్మెల్యేలు ఒకేచోట చేరాల్సివచ్చిందన్న విషయాన్ని అడిగి తెలుసుకుంటున్నారు. మరోవైపు ఎమ్మెల్యేలను సతాయిస్తున్న మంత్రి ఎవరన్న చర్చ రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తి రేపుతోంది.

# గుంటూరులో సీబీఐ మెరుపుదాడి యూనివర్శిటీ వీసీ సహా 10 మంది అరెస్ట్!

**గుంటూరు:**గుంటూరులో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) అధికారులు మెరుపుదాడికి దిగారు. ఇందులో భాగంగా.. కోనేరు లక్ష్మయ్య యూనివర్శిటీ (కే.ఎల్.యూ)లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సమయంలో.. మెరుగైన నాక్ రేటింగ్స్ కోసం లక్షల రూపాయలు ముడుపులు ఇచ్చినట్లు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఈ దాడులు చేపట్టినట్లు తెలుస్తోంది.

అవును... గుంటూరులో కే.ఎల్.యూనివర్శిటీపై సీబీఐ అధికారులు మెరుపుదాడికి దిగారు. నాక్ కు లక్షల రుపాయల మేర ముడుపులు ఇచ్చారనే ఫిర్యాదుల నేపథ్యంలో ఈ దాడులు చేపట్టగా.. అవి రుజువైనట్లు తెలుస్తోంది. దీంతో... కేఎల్ యూనివర్శిటీ వీసీ జీవీ సారథి వర్మను అధికారులు అరెస్ట్ చేశారని అంటున్నారు.ఈ క్రమంలో గుంటూరుతో పాటు దేశవ్యాప్తంగా పలు ఉన్నత విద్యాసంస్థలపై ఏకకాలంలో ఈ దాడులు కొనసాగాయి. దీనికోసం దాదాపు 15 కు సీబీఐ అధికారుల టీమ్స్ రంగంలోకి దిగినట్లు చెబుతున్నారు. ఈ ముడుపులు అందుకున్నట్లు చెబుతున్న నాక్ టీమ్ సభ్యులపైనా సీబీఐ చర్యలకు ఉపక్రమించినట్లు చెబుతున్నారు.కాగా.. గుంటూరులోని వడ్డేశ్వరంలో కేఎల్ యూనివర్శిటీ ఉంది. దీనికి బెస్ట్ అక్రిడేషన్ రేటింగ్ కోసం లంచం ఇచ్చారంటూ పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందినట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో

ఆ ఫిర్యాదులకు సంబంధించి కొన్ని సాక్ష్యాలు తమ చేతికి చిక్కడంతో సీబీఐ అధికారులు మెరుపుదాడులకు దిగారని అంటున్నారు.ఈ క్రమంలో గుంటూరుతో పాటు విజయవాడ, బెంగళూరు, చెన్నై, భోపాల్, బిలాస్ పూర్, న్యూఢిల్లీ సహా దేశవ్యాప్తంగా 20 ప్రాంతాల్లో సీబీఐ అధికారులు సోదాలు నిర్వహించినట్లు చెబుతున్నారు. ఈ సమయంలో... యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ జీవీ సారథి వర్మతో పాటు మరో 10 మందిని అరెస్ట్ చేయగా.. మరో 14 మందిపై కేసు




నమోదు చేసినట్లు చెబుతున్నారు.ఇదే సమయంలో.. సుమారు 37 లక్షల రూపాయల నగదుతో పాటు ఆరు ల్యాప్ టాప్ లు, ఒక ఐఫోన్ 16ప్రో ఫోన్, ఒక బంగారు నాణెం, అమెరికన్ టూరిస్టర్ ట్రాలీ బ్యాగ్ ను సీజ్ చేసినట్లు తెలుస్తొంది.

# అప్పుడే ఎండలు మంట పుట్టిస్తున్న సూరీడు



**హైదరాబాద్ :**అందుకు భిన్నంగా జనవరి చివరి నుంచే భానుడి భగభగలు ప్రజల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.చలికాలం తరవాత ఎండా కాలం మామూలే. మారిన వాతావరణ పరిస్థితుల కారణంగా చలికాలం పూర్తిగా కాకుండానే ఎండాకాలం ఎంట్రీ ఇచ్చేసిందా? అన్నట్లుగా ఎండలు మండుతున్నాయి. సాధారణంగా ఎండా కాలం మొదలైన కొద్ది రోజులకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది. అందుకు భిన్నంగా జనవరి చివరి నుంచే భానుడి భగభగలు ప్రజల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.ఫిబ్రవరి మొదటి రోజున రెండు తెలుగు రాష్ట్రాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. శనివారం హైదరాబాద్ లో గరిష్ఠ ఉష్ణోగ్రత 34.4 డిగ్రీలు ఉండగా.. కనిష్ఠ ఉష్ణోగ్రత 17.7 డిగ్రీలుగా నమోదైంది. ఉదయం వేళలో పొగ మంచు దట్టంగా కమ్మేస్తున్నా.. పది గంటల తర్వాత నుంచి ఎండలు మండుతున్నాయి. సరాసరిన గరిష్ఠ.. కనిష్ఠ ఉష్ణోగ్రతల విషయానికి వస్తే.. రెండు నుంచి నాలుగు డిగ్రీల వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.దీంతో ఉక్కపోతతో పాటు.. ఎండాకాలం అప్పుడే వచ్చేసిందన్న భావన వ్యక్తమవుతోంది. సాధారణంగా ఎండాకాలం శివరాత్రి రోజు నుంచి మొదలవుతాయన్న సంగతి తెలిసిందే. వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులు ఎండాకాలాన్ని మరింత త్వరగా వచ్చేలా చేశాయని చెప్పాలి. జనవరి చివరి వారం నుంచి ఉష్ణోగ్రతలు పెరిగిన వేళ.. వేసవి కాలంలో కీలకమైన మార్చి.. ఏప్రిల్.. మే నెలల సంగతేంటి? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది.ప్రస్తుతం ఉపరితల గాలులు దక్షిణ.. ఆగ్నేయ దిశగా గంటకు నాలుగు కి.మీ. వేగంతో వీస్తున్నాయని.. మరో రెండు మూడు రోజుల పాటు గరిష్ఠ.. కనిష్ఠ ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయని చెబుతున్నారు. ఎంట్రీలోనే ఇంత ఎండలంటే.. ఈ వేసవి మహా హాట్ అని అనుకోవాలేమో?

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## లక్ష డప్పులు వేల గొంతులు కర పత్రాల ఆవిష్కరణ




**అశ్వాపురం** :అశ్వాపురం: హైదరాబాదులో ఈనెల 7న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగే లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమం కరపత్రాలను అశ్వాపురం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఆదివారం మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నలగట్ల సత్య ప్రకాష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ రావటం ఆనం దంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈసంపల్లి కృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లను ఏబిసిడిలుగా వర్గీకరించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 7న తలపెట్టిన లక్ష డప్పుల వేల గొంతుల కార్యక్రమానికి కదం తొక్కాలని ఆయన పిలుపునిచ్చారు. ఉమ్మడి రిజర్వేషన్ల ఫలాలను ఒక సామాజిక వర్గం వారే లబ్ధి పొందుతూ వచ్చారన్నారు. ఈ రిజర్వేషన్లు మాల, మాదిగల పంచాయతీ కాదని, 59 కులాలకు సంబంధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సుంచు రామ్మూర్తి, గద్దల రామకృష్ణ, మిర్యాల వెంకన్న ,మడిపల్లి రమేష్, కొమ్ము రాంబాబు, శెట్టిపల్లి శేఖర్, ములకలపల్లి గోపీనాథ్, బాలకృష్ణ గొల్లపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు

## వరంగల్లో జరిగే బీసీ గర్జనకు తరలి వెళ్లిన పినపాక నియోజకవర్గం నాయకులు



**పినపాక** :ఏంఎల్ సి తీన్మార్ మల్లంన్న ఆద్వంరంలో వరంగల్ లో ఆర్ట్స్ కళాశాలలో జరిగే బిసి గర్జనకు పినపాక నియోజకవర్గం నుంచి కదిలిన 148 బిసి కులాలు ఐక్యత తో బిసికులాలు. పినపాక, మణుగూరు, అశ్వాపురం, బూర్గంపాడు, కరకగూడెం, ఆళ్ల పల్లి, గుండాల నుంచి బస్సు లు కార్లు మ్యాజిక్కుల ద్వారా ఏవరికి వారె స్వచ్ఛందంగా బయలుదేరారు. ఈ సభ ముఖ్య ఉద్దేశం బిలకు రాజ్యదికరం కొరకు పోరాటమే.. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం బీసీ డబ్ల్యూ సి కన్వీనర్ బొడ్డు యేసు బాబు పటేల్, ఆవుల సర్వేస్వరావు, బీముని సంత్యంనరయణ, వీరంకి వెంకటేశ్వరావు, గదె వెంకట్రరావు, తాతరపల్లి శ్రీనివాస్ రావు, మరి సంత్యంనారయణ, చించెన బాలరాజు, ఇగ్గంపల్లి కోమరయ్య, పెనుగొండ సాంబశివరావు, బత్తుల సుజాత, అంకం పావని, భోగి నేని వరలక్ష్మి, బత్తుల రామేస్, పెనుగొండ రవి, కరపాటి నాగరాజు, రేణు ఉప్పలయ్య, తోట వెంకటేశ్వర్లు, రాయాపు రేడ్డి సుబ్బారావు, బుడగం వెంకంన్న, మైనారిటీ నుంచి ఎంమ్ డి. బషీరుద్దీన్ ,గిరిజన సంఘం నుంచి తోలెం నాగేశ్వరావు, తంత్రపల్లి శ్రీనివాస్, బొడ్డు క్రష్ణా మెహన్, కాశీ నేడి బాలరాము, కాశీ నేడి దుర్గా శివ తేజ్ తదితర బీసీ మైనార్టీ నాయకులు తరలి వెళ్లారు

## పేదోన్ని మరింత పేదోన్ని చేసే బడ్జెట్

**పసలేని పనికిమాలిన నిర్మలా బడ్జెట్**
**దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం**
**బీజేపీ బడ్జెట్ లో తెలంగాణకు**
**మొండి చెయ్యి**
**ఆరోపణలు చేసిన పినపాక కాంగ్రెస్**
**అధ్యక్షులు రామానాదం**



**పినపాక** :దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని మొదలుపెట్టినటువంటి బడ్జెట్ ఈ దేశ ప్రజల నోళ్లలో మట్టి కొట్టిన బడ్జెట్ అని పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం విమర్శించారు.12 లక్షల ఆదాయము ఉన్నవాళ్లకు పన్ను మినహాయింపులో కూడా కోరీలు పెట్టారన్నారు.దేశంలో రెండున్నర మూడు కోట్ల జనాభా పన్ను కట్టే వారి వారికి తప్ప,బీదవానికి ఈ బడ్జెట్ వల్ల ఉపయోగం ఏమీ లేదన్నారు. దేశంలో 100 రూపాయల నుంచి 150 ఆదాయం సంపాదించుకొని దాంట్లోనే జీవనం సాగించే పేదవానికి ఒరిగిందేంటని ప్రశ్నించారు. పేద వాడి గురించి ఆలోచించని బడ్జెట్ అవసరమా..? ఈ దేశానికి మంచినీళ్ల లాగా రోజు ఖర్చు చేసే డీజిల్ పెట్రోల్ మీద ధర తగ్గించడం చేతకాని చెత్త బడ్జెట్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రానికి ఒట్టి చేతులు చూపించిన పరిస్థితి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ ఎంపీలు, కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ కూడా తెలంగాణకు నిధులు తీసుకు రాలేని అసమర్థులన్నారు. ముమ్మాటికీ బడ్జెట్ చెత్తకుండీలో చెత్తలాంటిదని, కాంగ్రెస్ పాలిత రాష్ట్రలకు మొండి చెయ్యి చూపిన బీజేపీకి భవిష్యత్ లో ప్రజలే గుణపాఠం చెప్తారన్నారు.

## వేల గొంతులు లక్ష డప్పుల గోడ కడపత్రాలు ఆవిష్కరణ



**పినపాక** :లక్ష డప్పులు, వేల గొంతుకలు కార్యక్రమంలో భాగంగా ఈ నెల 7న జరిగే ఛలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు మాదిగ పిలుపునిచ్చారు.. ఆదివారం పినపాక మండలం ఎల్చిరెడ్డిపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో లక్షల డప్పులు వేల గొంతులు చలో బహిరంగ సభను విజయవంతం చేయడానికి కోసంమాదిగల భారీ సంస్కృతిక ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వల్లే పోగు వెంకటేశ్వర్లు మాదిగ హాజరై హైదరాబాదులో ఫిబ్రవరి 7న జరగబోయే భారీ ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ,ఏ బి సి డి వర్గీకరణకై మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల శాంతియుత పోరాటంలో విజయం సాధిస్తాడని దానికి మండల మాదిగ దండోరా మాదిగ జాతి బిడ్డలు ప్రతి ఊరు నుంచి ప్రతి ఇంటి నుండి డప్పు చేత పట్టుకొని ఫిబ్రవరి 7 తారీఖున హైదరాబాద్ రావలసిందిగా వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు .ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నాయకులు వల్లేపోగు రాము, కొప్పుల కళ్యాణం, విస్సంపల్లి సాంబశివరావు, కొప్పుల సాగరు, కొప్పుల సంపత్, కొప్పుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్యం పై స్పెషల్ డ్రైవ్ దగ్గరుండి పనులను పరిశీలించిన కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్




**కుత్బుల్లాపూర్ :** ఆదివారం, మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్ నాయక్ ఉదయాన్నే మున్సిపల్ పరిధిలో జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాలను, సిబ్బంది హాజరును బయోమెట్రిక్ ద్వారా తీసుకోవడని పరిశీలించినారు, మున్సిపాలిటీలోని అన్ని వార్డుల నందు స్వచ్ఛ ఆటో లను పరిశీలించి డోర్ టు డోర్ లో భాగంగా ఇంటింటికి వెళ్లి వంద శాతం చెత్త సేకరించాలని సూచించారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న గార్బేజిను, ప్లాస్టిక్ ను ఎప్పటికప్పుడు తీసివేసి పరిశుభ్రంగా ఉంచాలని సూచించినారు, ముఖ్యంగా సింగల్ యూస్ ప్లాస్టిక్ అనేది వాడకుండా ఉండాలని ప్రతి షాపు వద్ద మరియు హెూటల్స్ లలో సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడకుండా నిషేధించాలని వాటిపైన స్పెషల్ టీముల వేసి జనాలకు అవగాహన కల్పించాలని సూచించినారు, ముఖ్యంగా ఉదయాన్నే హైవే మెయిన్ రోడ్ల నందు స్లీపింగ్ మిషన్స్ తో రోడ్ కి ఇరువైపులా ఉన్నటువంటి మట్టిని శుభ్రపరచాలని సూచించినారు, అదేవిధంగా పారిశుద్ధ సిబ్బందికి పి పి టి కిట్లు, ధరించారని చేతికి బ్లౌజులు ముఖానికి మాస్క్ కాళ్ళకి షూ, అదేవిధంగా రేడియం స్టిక్కర్ జాకెట్టు ధరించాలని, సూచించినారు, ప్రతిరోజు ఉదయాన్నే శానిటేషన్ మీద స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని, సిబ్బంది అందరూ ఉదయం 5.00 గంటల వరకు డ్యూటీలకు హాజరు అవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, సానిటరీ ఇన్స్పెక్టర్ రామచందర్, మరియు జవాన్లు పాల్గొన్నారు.

## లక్షల కోట్ల ప్రజల సంపదను ప్రైవేట్ కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతూ దాన్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్న బీజేపీ

**బడ్జెట్ లో తెలంగాణాకు గుండు సున్నా**
**మూసి ప్రక్షాళన, రెండోదశ మెట్రోకు మొండి చెయ్యి**
**ఆదాయపు పన్ను కట్టే రెండు, మూడు కోట్ల మందికి సంబంధించిన అంశాన్ని తెర మీదకి తెచ్చి, పన్ను మినహాయింపుతో గొప్ప మార్పులు అని చెప్పుకోవడం సిగ్గు చేటు**
**పినపాక ప్రభాకర్, రాష్ట్ర కన్వీనర్, కార్మిక సంక్షేమ సంఘం తెలంగాణ**



**షాద్ నగర్ ఫిబ్రవరి02:** తెలంగాణ సమస్యలు, అభివృద్ధి అంశాలను పట్టించుకోకుండా, స్థూల దేశీయోత్పత్తికి 5 శాతం వాటాను అందిస్తున్న తెలంగాణను బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, లక్షల కోట్ల ప్రజల సంపదను ప్రైవేట్ కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతూ దాన్ని మభ్యపెట్టే ప్రయత్నం తప్ప వేరే ఎంలేదని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ ఆరోపించారు.నిరుద్యోగిత తగ్గించడం, ఉద్యోగాల కల్పన ఊసే లేదన్నారు. స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, స్కిల్ ఇండియా అంటూ స్కీమ్‌లన్నీ కేవలం ప్రకటనలే పరిమితం కానున్నాయని ఎద్దేవా చేశారు. తలసరి ఆదాయం తగ్గుతుంటే, కొనుగోలు శక్తి తగ్గుతుందని, కొంత మందిని తెరపైకి తీసుకొచ్చి పన్ను మినహాయింపు ఇస్తున్నాం అనడం సరికాదన్నారు. తెలంగాణ నుంచి సుమారు రూ.26 వేల కోట్ల పన్ను ఆదాయం కేంద్రానికి పోయిందని, తెలంగాణ నుండి 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా తెలంగాణకు ప్రధాని మోదీ ద్రోహం చేశారు. ఈ బడ్జెట్‌లో కేంద్ర సెస్‌లను మరింత పెంచుకుందని, దానివల్ల రాష్ట్రాల పన్నుల వాటాలు తగ్గే ప్రమాదం ఉంది. కేంద్ర సౌజన్య పథకాలపై రాష్ట్రాలు ఆధారపడేలా నిధులు పెంచింది అన్నారు.

సంక్షేమ రాజ్యంగా ఉన్న దేశాన్ని పన్నుల రాజ్యంగా మార్చిందని అన్నారు. ఆదాయపు పన్ను కట్టే రెండు, మూడు కోట్ల మందికి సంబంధించిన అంశాన్ని తెర మీదకి తెచ్చి, పన్ను మినహాయింపుతో గొప్ప మార్పులు చేస్తున్నామని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. ఒకవైపు అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ వైపు తీసుకెళుతున్నామని చెబుతూనే.. కనీసం పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించలేని దుస్థితిని తీసుకొచ్చిందని మండిపడ్డారు. వ్యవసాయాన్ని పెద్ద పీట వేస్తున్నామని అంటున్నారు కానీ హెూంశాఖకు కేటాయించిన బడ్జెట్ కూడా కేటాయించకపోవడం చూస్తుంటే, ఏపాటి పెద్ద పీట వేస్తున్నారో అర్థం అవుతుందన్నారు.

## కేంద్రం ప్రవేశం పెట్టినటువంటి బడ్జెట్లో విద్యారంగానికి మొండిచేయి

**రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను లాక్కునే చర్యలు బడ్జెట్ లో పెట్టిన బిజెపి**
**కార్పొరేటీ కరణ ప్రైవేటికరణ కోసం బాటలు వేస్తున్న బిజెపి**
**ఆర్ఎస్ఎస్ వ్యూహాలు విద్యలో అమలుకుబిజెపి చర్యలు**
**ఎస్ ఎఫ్ ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్**



**షాద్ నగర్ ఫిబ్రవరి02:**కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో దేశ విద్యారంగానికి మోడీ ప్రభుత్వం మొండి చేయి చూపింది. విద్యను మరింత కార్పొరేట్, ప్రైవేటీకరణకు దగ్గర చేస్తున్న విధంగా బడ్జెట్ ప్రవేశ పెట్టింది. గతం కంటే విద్యారంగానికి బడ్జెట్లో నామమాత్రంగా 0.2% మాత్రమే పెరిగింది 12467. 39 కోట్ల నుండి 12500 మాత్రమే విద్యా రంగానికి నిధులు పెరిగాయి.ఈ నిధులు విద్యారంగా అభివృద్ధికి ఏమాత్రం సరిపోవు..ఇప్పటికే పాఠశాల విద్యకు దేశంలో నిధుల కొరత తీవ్రగా ఉంది ఈ నేపథ్యంలో పాఠశాల విద్యకు 73008 కోట్ల నుండి 78572 కోట్లకు నిధులు కేటాయించారు. 500 కోట్లు మాత్రమే పెంచారు ఇలా బడ్జెట్ లో పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే విధంగా ఈ బడ్జెట్ ఉందని వారు అన్నారు.ఉన్నత విద్య కోసం నామమాత్రంగానే 2025-2026 బడ్జెట్ కనిపిస్తుంది రూ 47619.77 కోట్ల నుండి రూ 50077.95 కోట్లకు కేవలం 5% మాత్రమే పెరుగుదల చూడవచ్చు.కాబట్టి విద్యారంగానికి నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది అని వారు అన్నారు.

## ఇది ప్రజా బడ్జెట్,మిడిల్ క్లాస్ బడ్జెట్

### 12 లక్షల వరకు నో ఇన్ కం ట్యాక్స్

**కొత్త పరిశ్రమలు ప్రారంభించే మహిళలు ఎస్సీ ఎస్టీ లకు 2 కోట్ల లోన్**



**షాద్ నగర్ ఫిబ్రవరి02:**శనివారం ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ ఇది ప్రజా బడ్జెట్ మిడిల్ క్లాస్ బడ్జెట్ అని బీజేపీ యువ నాయకులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ ప్రకటనలో తెలిపారు ఈ బడ్జెట్ దేశ స్థితి గతినే మార్చే విధంగా ఉన్నదని ఇది మధ్య తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ ప్రవేశ పెట్టడం గర్వకారణమని వారు అన్నారు 12 లక్షల వరకు నో ఇన్ కం టాక్స్ ఇది చాలా పెద్ద నిర్ణయమని వారు అన్నారు 2027 అమెరికా చైనా తర్వాత భారత్ ను మూడో ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా బడ్జెట్ ను రూపొందించడం గొప్ప విషయం ప్రతిపక్షాలు బిజెపి ఎదుగుదల చూసి ఓర్వలేకనే బడ్జెట్ పై కామెంట్ చేస్తునా న్నరని వారు అన్నారు ఎస్సీ ఎస్టీ లు మొదటిసారి పరిశ్రమలు ప్రారంభించేవారికి 2 కోట్ల రుణం అందిచడం పేద వర్గాలను ఉన్నత వర్గాలగా తీర్చిదిద్దటానికి చేస్తున్న గొప్ప పరిణామం అని వారు అన్నారు.

## కార్మికులకు అండగా సిఐటియు..!

**వీరారం గ్రామ కమిటీ**
**సమావేశంలో**
**బీసీ డబ్ల్యూ ఎఫ్-సిఐటియు**
**జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య**



**మరిపెడ** :కార్మిక హక్కుల కోసం నిలబడుతూ పోరాటాలు చేస్తున్న సంఘం బీసీ డబ్ల్యూ ఎఫ్-సి ఐ టి యు అని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని వీరారం గ్రామంలో జరిగిన భవన నిర్మాణ కార్మికుల సంఘ సమావేశం కొమ్ము శ్రీరాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కొండ ఉప్పలయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల కోసం పనిచేస్తున్నామని గుర్తింపులేని కొన్ని సంఘాలు కార్మికులను మోసం చేసే విధంగా ప్రకటనలు చేయటం సరైనది కాదన్నారు. 320 రిజిస్ట్రేషన్ నెంబర్ గల సిఐటియు సంఘం అఖిలభారత స్థాయిలో కార్మిక హక్కుల కోసం పోరాడుతుందన్నారు. ఒకరు ఇద్దరు వ్యక్తుల స్వార్థ ప్రయోజనాల కోసం భవన నిర్మాణ కార్మికులను వాడుకుంటూ సిఐటియు అనుబంధంగా ఉన్న కార్మిక సంఘాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కార్మికులు గ్రహించి కార్మికుల కోసం నిరంతరం పనిచేసే వారిని గుర్తించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ప్రతి కార్మికుడికి లేబర్ కార్డు ఇన్సూరెన్స్ ఇప్పిచ్చిన ఘనత ట్రేడ్ యూనియన్ సీఐటీయూ కే ఉందన్నారు. పనిచేసే కార్మికునికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని సిఐటియు పోరాడుతుందన్నారు. అంతేగాక కార్మిక శాఖ నిధులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దారిమళ్లిస్తుండగా దానికి వ్యతిరేకంగా ఆందోళనలో పోరాటాలు చేయడంలో సిఐటియు ముందుంది అన్నారు. చాలా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కార్మిక శాఖకు మొండిచే చూపిందని దానికి వ్యతిరేకంగా నిరసనలు తెలపాలని భవన నిర్మాణ కార్మికులకు పిలుపునిచ్చారు. -వీరారం గ్రామ నూతన కమిటీ ఎన్నిక..బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ (సిఐటియు) అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు.

అధ్యక్షులుగా గంట భద్రయ్య, కార్యదర్శిగా కొప్పుల లచ్చయ్య, కోశాధికారిగా కొమ్ము శ్రీరాములను ఎన్నుకున్నారు మరో 20మందితో కమిటీల్లో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సుంకరి వెంకన్న, ఎన్ పున్నయ్య, బల్లెం వెంకన్న, జి రవి, జి వీరన్న, ఎన్ రమేష్, వెంకన్న, జి సోమన్న, కుమార్ తదితరులు ఉన్నారు.

## కేంద్ర ప్రవేశపెట్టిన బడ్జెట్లో భద్రాద్రి జిల్లాకు ఏం దక్కింది

### సత్రపల్లి సాంబశివరావు సిపిఎం మండల కార్యదర్శి




**మణుగూరు** :మణుగూరు:- పూర్తి ఏజెన్సీ జిల్లా అయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా . పినపాక నియోజకవర్గం ప్రజలు నవో దయ . సైనిక్ పాఠశాల. మరియు గిరిజన దళి త బడ్జెట్లో ఎన్నో ఉపయోగాలు కలుగు తాయ ని కానీ రహదారులు భవనాలు. ఏజెన్సీ విద్యా వైద్యంపై కేంద్ర ప్రభుత్వంపై ప్రజలు ఆశలు పెట్టుకుంటే బడ్జెట్లో మాత్రం జీరో న్నారు పేరుకు మాత్రం 50 లక్షల 65.345 కోట్లు బడ్జెట్లో 18 శాతం ఉన్న దళితులకు నాలుగు శాతం నిధులు12 శాతం ఉన్న ఎస్టీలకు 2శాతం నిధులతో సరిపెడుతూ ఉపాధి హామీ పథకా నికి కూడా సరైన నిధులు కేటాయించలేదని ఏజెన్సీ ప్రాంతంలో నవోదయ సైనిక్ స్కూల్లో వంటి ఏర్పాటు చేసుకోవడానికి అవకాశాలు ఉన్న కేంద్ర ప్రభుత్వం స్పందించట్లేదన్నారు. బడా వ్యాపారస్తులకు బడా పెట్టుబడిదారులకు బడ్జెట్ ఉపయోగపడే విధంగా ఉందని పేదలకి మాత్రం అందని దాక్షాల బడ్జెట్ ఉందన్నారు

## జనాభా ప్రాతిపాధికాన బీసీ లకు సీట్లు కేటాయించాలి

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు వెంకట రమణ**
**మరిపెడ మండల, పట్టణ కమిటీ నియామకం**



**మరిపెడ** :స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు జనాభా ప్రాతిపాధికన సీట్లు కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు వెంకట రమణ అన్నారు, మరిపెడ మండల కేంద్రములో జరిగిన మండల కమిటీ ఎన్నిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు,మండల అధ్యక్షులు గా దిగజర్ల ముఖేష్, ప్రధాన కార్యదర్శిగా మామిడాల మునేష్, మరిపెడ పట్టణ కమిటి అధ్యక్షులు గా దేవరశెట్టి లక్ష్మీనారాయణ లను నియమించి నియామాక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ జనాభాలో అత్యధికంగా వున్న బీసీ లకు చట్ట సభల్లో అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు, వచ్చే స్థానిక ఎన్నికల్లో బీసీ లకు జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కేటాయించి తగు స్థానాల్లో పోటీ చేసేలా అవకాశం కల్పించి బీసీ లకు సముచిత న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు,ఈ కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు టి. మురళీధర్ స్వామి, జిల్లా నాయకులు తోట లాలయ్య, గంధసిరి కృష్ణ, గంగరబోయిన రమేష్ లు కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేసారు.

# ధోని పొలిటికల్ ఎంట్రీ.. ఇదేం ట్విస్ట్ భయ్యా

టీమిండియా లెజెండ్ మహేంద్ర సింగ్ ధోని ఇంటర్నేషనల్ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పినా.. ఐపీఎల్‌లో మాత్రం ఇంకా కంటిన్యూ అవుతున్నాడు. వచ్చే సీజన్ కోసం అతడు సన్నద్ధమవుతున్న తరుణంలో హఠాత్తుగా అతడి పొలిటికల్ ఎంట్రీ గురించి రూమర్స్ గుప్పుమన్నాయి.భారత దిగ్గజ సారథి మహేంద్ర సింగ్ ధోని ఇప్పుడు బిజీగా ఉన్నాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ కొత్త సీజన్ కోసం అతడు సన్నద్ధమవుతున్నాడు. క్యాష్ రిచ్ లీగ్‌కు ఇంకా సమయం ఉన్నప్పటికీ ఇప్పటినుంచే ప్రాక్టీస్ చేస్తున్నాడు. లీగ్ ఆరంభమయ్యే టైమ్‌కు ఫుల్ ఫిట్‌గా ఉండాలని అనుకుంటున్నాడు. బ్యాట్‌తోనూ టచ్‌లోకి రావాలని చూస్తున్నాడు. అయితే ఒకవైపు మాహీ క్రికెట్, వ్యవసాయ పనులు, యాడ్ షూటింగ్స్ అంటూ బిజీగా ఉన్న తరుణంలో మరోవైపు అతడి పొలిటికల్ ఎంట్రీ గురించి ఊహాగానాలు జోరందుకున్నాయి. అసలేం జరుగుతోంది అనేది ఇప్పుడు చూద్దాం..గెలుపు ఖాయం!ధోని రాజకీయాల్లోకి వస్తున్నాడంటూ పుకార్లు వస్తున్నాయి. ఈ అంశంపై బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్



శుక్లా స్పందించారు. తాజాగా ఒక యూట్యూబ్ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ధోని రాజకీయ ప్రవేశం గురించి రియాక్ట్ అయ్యారు రాజీవ్ శుక్లా. పాలిటిక్స్‌లోకి రావడం అనేది ధోని వ్యక్తిగతం అని ఆయన అన్నారు. అయితే వెస్ట్ బెంగాల్ రాజకీయాల్లోకి ఆయన వస్తారని తాను ఊహిస్తున్నానని తెలిపారు. క్రికెట్‌లోనే కాదు.. రాజకీయాల్లోనూ అతడు సత్తా చాటగలడని పేర్కొన్నారు రాజీవ్ శుక్లా. ఒకవేళ పొలిటికల్ ఎంట్రీ ఇస్తే మాత్రం ఈజీగా గెలుస్తాడని చెప్పుకొచ్చారు.నిజం ఏంటిధోనీకి ఫుల్ పాపులారిటీ ఉందన్నారు రాజీవ్ శుక్లా. రాజకీయ ప్రవేశం గురించి మాహీతో గతంలో మాట్లాడిన విషయాన్ని ఆయన పంచుకున్నారు. ఒకసారి ధోని లోక్‌సభ స్థానానికి పోటీ చేయనున్నారని పుకార్లు వచ్చాయని.. అదే విషయం అతడితో చెప్పానని రాజీవ్ శుక్లా పేర్కొన్నారు. అయితే అవి కేవలం రూమర్స్ మాత్రమేనని మాహీ కొట్టిపారేశాడని చెప్పుకొచ్చారు. ధోని పొలిటికల్ ఎంట్రీపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అతడు రాజకీయాల్లోకి వస్తే అదిరిపోతుందని సోషల్ మీడియాలో కొందరు నెటిజన్స్ అంటున్నారు. అక్కడా సక్సెస్ అవుతాడని చెబుతున్నారు. అయితే మరికొందరు నెటిజన్స్ మాత్రం మాహీ లాంటి వ్యక్తికి రాజకీయాలు సెట్ కావని కామెంట్స్ చేస్తున్నారు.

# డబ్ల్యూడబ్ల్యూఈ సూపర్‌స్టార్ జాన్ సీనాకు బిగ్ షాక్ మ్యాచ్ మధ్యలోనే

జాన్ సీనా.. ఈ పేరు తెలియని స్పోర్ట్స్ ఫ్యాన్స్ ఉండరంటే అతిశయోక్తి కాదు. వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్ షో ద్వారా ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది అభిమానుల్ని సంపాదించుకున్నాడు సీనా. రింగ్‌లోకి దిగాడంటే సింహంలా ఫైట్ చేస్తూ ప్రత్యర్థులకు వణుకు పుట్టిస్తుంటాడతను. ఎన్ని దెబ్బలు తిన్నా అతడు ఓటమి ఒప్పుకోడు. దెబ్బలు తింటూనే అదను చూసి ఫ్లయింగ్ షోల్డర్ ట్యాకిల్‌తో ఎంతటి ఫైటర్‌నైనా చావుదెబ్బ తీస్తాడు. ఒక్క మూవ్‌తో మ్యాచ్‌ను ముగించేస్తాడు. అలాంటోడికి గట్టి షాక్ తగిలింది. మ్యాచ్ మధ్యలోనే జరిగిన అనూహ్య ఘటన నుంచి సీనా కోలుకోలేకపోయాడు.అంతా తారుమారు!కెరీర్‌లో చివరి రాయల్ రంబుల్ మ్యాచ్ ఆడేందుకు రింగ్‌లోకి దిగిన సీనా.. దాదాపు 2 డజన్ల మందిని ఓడించాడు. మొత్తం 30 మంది పోటీపడే ఈ మ్యాచ్‌లో చివరకు సీనాతో పాటు జే ఉసో అనే మరో ఫైటర్ మాత్రమే మిగిలాడు. మహామహుల్నే చిత్తు చేసిన చాంపియన్ ఫైటర్.. జే ఉసోను మట్టికరిపించడం పెద్ద కష్టం కాదని అంతా అనుకున్నారు. కానీ చివరి వరకు పోరాడిన ఉసో.. చాకచక్యంతో సీనాను రింగ్ బయటకు పంపి రాయల్ రంబుల్ చాంపియన్‌షిప్ మ్యాచ్‌కు అర్హత సాధించాడు.ఊహించని రేంజ్‌లో..!జే ఉసో–జాన్ సీనా తీవ్రంగా పోటీపడ్డారు. ఎవరి మార్క్ షాట్స్‌తో వాళ్లు అటాక్ చేస్తూ పోయారు. ఎంత అలసినా ఓటమి ఒప్పుకోకుండా తీవ్రంగా ఫైట్ చేశారు. అయితే అదృష్టం సీనాకు కలసిరాలేదు. అప్పటివరకు అంత పోరాడినోడు ఉసో తెలివి ముందు నిలబడలేకపోయాడు. తెలివిగా ఆడిన ఉసో.. సీనాను నిలువరించి వెనుక నుంచి నెట్టేశాడు. రింగ్ బయట పడిన చాంపియన్ రెజ్లర్.. అసలు ఎలా ఓడానో తెలియక షాక్‌కు గురయ్యాడు. ఇది అతడి




అభిమానులకు కూడా మింగుడుపడటం లేదు. కాగా, ఈ ఏడాది డిసెంబర్‌లో డబ్ల్యూడబ్ల్యూఈకి రిటైర్మెంట్ ప్రకటిస్తానని ఇటీవలే జాన్ సీనా స్పష్టం చేశాడు.

# పాన్ కార్డు దరఖాస్తు చేయడం స్టేటస్ చెకింగ్ వచ్చా.. చాలా సింపుల్




ఆధార్ కార్డు తర్వాత అత్యంత ముఖ్యమైన గుర్తింపు కార్డు పాన్ కార్డు. దేశంలో బ్యాంక్ అకౌంట్ ఉన్న ప్రతి ఒక్కరికీ పాన్ కార్డు ఉండే ఉంటుంది. మరి మీ పాన్ కార్డు స్టేటస్ ఏంటని ఎప్పుడైనా చెక్ చేసుకున్నారా.. ఇది ఎందుకంత ముఖ్యమో తెలుసా.. ఆ విషయం తెలుసుకునేందుకు మీరు ఎక్కడెక్కడికో వెళ్లనవసరం లేదు. ఇప్పుడు మీ మొబైల్‌లోనే చాలా సులభంగా పాన్ కార్డు స్టేటస్ చెకింగ్‌తో పాటు దరఖాస్తు కూడా చేయవచ్చు..ఆధార్ కార్డు తర్వాత అత్యంత ముఖ్యమైన గుర్తింపు కార్డు పాన్ కార్డు. బ్యాంకింగ్ సర్వీసెస్ పొందాలన్నా, ఏ ఆర్థిక లావాదేవీ చేయాలన్నా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాల కోసం పాన్ కార్డు తప్పనిసరి. దేశంలో బ్యాంక్ అకౌంట్ ఉన్న ప్రతి ఒక్కరికీ పాన్ కార్డు ఉండే ఉంటుంది. ఎందుకంటే బ్యాంకు ఖాతా కావాలంటే పాన్ కార్డు సమర్పించాల్సిందే. మరి మీ పాన్ కార్డు స్టేటస్ ఏంటని ఎప్పుడైనా చెక్ చేసుకున్నారా.. ఇది ఎందుకంత ముఖ్యమో తెలుసా.. ఆ విషయం తెలుసుకునేందుకు మీరు ఎక్కడెక్కడికో వెళ్లనవసరం లేదు. ఇప్పుడు మీ మొబైల్‌లోనే చాలా సులభంగా పాన్ కార్డు స్టేటస్ చెకింగ్ చేయవచ్చు. ఇదే కాదు. కొత్తగా పాన్ కార్డుకు దరఖాస్తు చేసుకునేవారు, ఇది వరకే అప్లై చేసి వేచిచూస్తున్నవారు, పాన్ కార్డు వివరాలు మార్చుకునేవారు ఇలా సింపుల్‌గా ఫోన్ ద్వారానే పూర్తిచేసుకోవచ్చు. అదెలాగో చూద్దాం.పాన్ కార్డు లేకపోతే బ్యాంక్ ఖాతా తెరవలేము. ఇది లేకపోతే ప్రభుత్వం నుంచి ఎలాంటి సంక్షేమ పథకాలు అందవు. ఐడెంటిటీ ప్రూఫ్, టాక్స్ ఫైలింగ్, పెట్టుబడులు, బీమా, బ్యాంకింగ్, పెద్ద మొత్తంలో ఆర్థిక లావాదేవీలు చేయాలంటే ఇప్పుడు ఆధార్ కార్డుతో పాటు పాన్ కార్డు కచ్చితంగా ఉండాల్సిందే. అందుకే పిల్లల నుంచి పెద్దల వరకూ ప్రతి ఒక్కరికీ పాన్ కార్డు చాలా విలువైనది. దేశంలోని ప్రతి ఒక్కరి ఆదాయ వ్యవహారాలు పాన్ కార్డు ద్వారా చాలా ఈజీగా తెలుసుకోవచ్చు. పాన్ నెంబర్ (ఆల్ఫా–న్యూమరికల్ కోడ్)ను డూప్లికేట్ చేయడం అసాధ్యం. కాబట్టి పాన్ కార్డు లేని వారు కచ్చితంగా తీసుకోవాలని ప్రభుత్వం సూచిస్తోంది. ఆధార్ పాన్ కార్డులు లింక్‌ను తప్పనిసరి చేసింది.

# ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచే ఎందుకు మొదలవుతుంది




కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025–26 సంవత్సరానికి సాధారణ బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఇది ఏప్రిల్ 1, 2025 నుంచి మార్చి 31, 2026 వరకు వర్తిస్తుంది. అయితే భారతదేశంలో ఆర్థిక సంవత్సరంఏప్రిల్ 1 నుంచే ఎందుకు ప్రారంభమవుతుంది, దీనికి గల కారణాలు ఏంటనేది ఇక్కడ తెలుసుకుందాం.1. వ్యవసాయంతో సంబంధం భారతదేశంలో ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1న ప్రారంభమై, మరుసటి సంవత్సరం మార్చి 31న ముగుస్తుంది. ఇది దేశంలోని చాలా ప్రాంతాలలో సాధారణంగా పంట కాలానికి సరిపోయే షెడ్యూల్ అని నిపుణులు చెబుతున్నారు. మన భారత ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడి ఉంటుంది. చారిత్రాత్మకంగా కూడా భారతదేశం వ్యవసాయ దేశం. దేశంలో జూన్ నుంచి సెప్టెంబర్ వరకు రుతుపవనాలు ఉంటాయి. ఇది వ్యవసాయంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. రైతులు సాధారణంగా జూన్–జూలైలో పంటలు విత్తడం ద్వారా, అక్టోబర్–మార్చిలో పంట కోస్తారు. ఇలాంటి పరిస్థితిలో ఈ షెడ్యూల్ ప్రకారం పనిచేయడం వల్ల ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రణాళికలు సిద్ధం చేయడం సులభం అవుతుంది.వ్యవసాయ విధానాలు, సబ్సిడీలుఆ క్రమంలో అంచనా వేసిన పంట ఉత్పత్తి ఆధారంగా, ప్రభుత్వం రాబోయే సంవత్సరానికి వ్యవసాయ విధానాలు, సబ్సిడీలు మొదలైన వాటిని ప్రకటించుకోవచ్చు. ఉత్పత్తి చేసిన ధాన్యాలను జాగ్రత్తగా చూసుకోవచ్చు. దీంతోపాటు నిల్వ చేయడానికి సిద్ధం చేసుకోవచ్చు. ఈ కాలంలో రైతులు, వ్యవసా య సంబంధిత వ్యాపారాలు లాభాలను ఆర్జిస్తాయి. పంట ఉత్పత్తి అంచనాల ఆధారంగా, వారు నిర్ణయాలు తీసుకోవచ్చు. వారి ఖర్చులను ప్లాన్ చేసుకోవచ్చు. అందువల్ల ఈ పంట మార్పిడి కేవలం ఒక సంప్రదాయం మాత్రమే కాదు. భారతదేశంలో వ్యవసాయాన్ని, దాని విధానాలను ప్రోత్సహించడానికి ఒక సాధనంగా పనిచేస్తుంది.2. సాంస్కృతిక ఐక్యతభారతదేశంలో ఆర్థిక సంవత్సరం ప్రారంభం వైశాఖి లేదా చాంద్రమాన నూతన సంవత్సరం (హిందూ నూతన సంవత్సరం)తో సమానంగా వస్తుంది. ఈ కాల వ్యవధి ఏప్రిల్ నుంచి మార్చి వరకు ఆర్థిక షెడ్యూల్‌ను వివరిస్తుంది. ఈ తేదీలను ఎంచుకునేటప్పుడు భారత ప్రభుత్వం ఈ సాంస్కృతిక సంప్రదాయాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని ఉంటుందని కొంతమంది నిపుణులు భావిస్తున్నారు. భారతదేశంలో ఆర్థిక సంవత్సరాన్ని చంద్ర నూతన సంవత్సరంతో ప్రారంభించడం ద్వారా సాంస్కృతిక ఐక్యతను ప్రోత్సహించడం మరొక లక్ష్యం అయి ఉండవచ్చు.3. ఈ ప్రభావం కూడా..భారతదేశంలోని అనేక సంప్రదాయాలపై బ్రిటిష్ వారి ప్రభావం ఇప్పటికీ కనిపిస్తుంది. అనేక సంప్రదాయాలు బ్రిటిష్ సంప్రదాయాలచే ప్రభావితమయ్యాయి. అదేవిధంగా, ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి స్వయంచాలకంగా ప్రారంభం కాలేదు. ఇందులో బ్రిటిష్ వారు కూడా పెద్ద పాత్ర పోషించారు. నిజానికి భారతదేశంలో బ్రిటిష్ పాలనలో మొదటి బడ్జెట్‌ను 1860 ఏప్రిల్ 7న సమర్పించారు. అప్పుడు అది మే నుంచి ఏప్రిల్ వరకు ఉండేది. ఆ తరువాత ఈ వ్యవస్థ ఏడు సంవత్సరాలు కొనసాగింది.1865లో బ్రిటిష్ ప్రభుత్వం భారతీయ ఖాతాలను ఆడిట్ చేయడానికి ఒక కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఆ తర్వాత ఆ కమిషన్ మొదటిసారిగా ఆర్థిక సంవత్సరాన్ని జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు ఉంచాలని సిఫార్సు చేసింది. అయితే బ్రిటిష్ ప్రభుత్వం దీనికి అంగీకరించలేదు. ఎందుకంటే వలస ప్రభుత్వం కూడా భారతదేశ ఆర్థిక సంవత్సరాన్ని బ్రిటన్ ఆర్థిక సంవత్సరానికి అనుగుణంగా ఉంచాలని కోరుకుంది. అందువల్ల కమిషన్ సిఫార్సులను విస్మరించి, మార్చారు.

# తప్పు ఒప్పుకోవాల్సిందే..
## టీమిండియాకు ఇంగ్లండ్ లెజెండ్ వార్నింగ్



ఇంగ్లండ్‌తో భారత సిరీస్ ఆఖరుకు చేరుకుంది. ఇవాళ జరిగే 5వ టీ20 మ్యాచ్‌తో ఈ సిరీస్ ముగుస్తుంది. తదుపరి టీమిండియాతో వన్డేలు ఆడనుంది ఇంగ్లీష్ టీమ్. ముంబైలో జరిగే సండే ఫైట్ భారత్ కంటే ఇంగ్లండ్‌కే ప్రతిష్టాత్మకం కానుంది. ఆల్రెడీ 1–3తో సిరీస్ కోల్పోయారు కాబట్టి ఇందులోనైనా నెగ్గి పరువు దక్కించుకోవాలని బట్లర్ సేన పట్టుదలతో ఉంది. అయితే ఐదో టీ20 కంటే కూడా ఈ సిరీస్‌లో ఓ వివాదం గురించి విపరీతంగా చర్చలు జరుగుతున్నాయి. ఆ విషయంలో భారత్ తమకు సారీ చెప్పాలని ఇంగ్లండ్ దిగ్గజం కెవిన్ పీటర్సన్ అంటున్నాడు.ఇంగ్లండ్ రభసనాలుగో టీ20లో భారత బ్యాటింగ్ టైమ్‌లో ఆల్‌రౌండర్ శివమ్ దూబె గాయపడ్డాడు. దీంతో బౌలింగ్ సమయంలో కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా అతడి స్థానంలో యంగ్ పేసర్ హర్షిత్ రాణాను టీమ్‌లోకి తీసుకుంది మేనేజ్‌మెంట్. మ్యాచ్ రిఫరీ జవగళ్ శ్రీనాథ్ ఓకే చెప్పాకే ఈ డెసిషన్ తీసుకుంది. బరిలోకి దిగిన హర్షిత్ 3 కీలక వికెట్లతో పర్యాటక జట్టు నడ్డి విరిచాడు. భారత్ గెలుపులో కీలక పాత్ర పోషించాడు. దీంతో దూబె స్థానంలో మీడియం పేస్ ఆల్‌రౌండర్‌ను తీసుకోకుండా.. హర్షిత్ లాంటి స్పెషలిస్ట్ స్పీడ్‌స్టర్‌ను ఎలా తీసుకుంటారంటూ గొడవకు దిగుతోంది ఇంగ్లండ్. ఈ అంశంపై ఆ దేశ లెజెండరీ ప్లేయర్ కెవిన్ పీటర్సన్ సీరియస్ అయ్యాడు. మ్యాచ్ రిఫరీ శ్రీనాథ్ తన తప్పు ఒప్పుకోవాల్సిందేనని అన్నాడు.నిబంధనలో లొసుగులు!'కంకషన్ సబ్‌స్టిట్యూట్ టాపిక్ గురించే ఇప్పుడు అంతా మాట్లాడుకుంటున్నారు. నా దృష్టిలో అయితే అది సరైన రీప్లేస్‌మెంట్ కాదు. మ్యాచ్ రిఫరీ (శ్రీనాథ్) చేతిని పైకి ఎత్తి తప్పు చేశానని ఒప్పుకోవాలి. తప్పుడు నిర్ణయం తీసుకున్నానని అంగీకరించాలి' అని పీటర్సన్ డిమాండ్ చేశాడు. అయితే ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో నెటిజన్స్ సీరియస్ అవుతున్నారు. దూబె బ్యాటింగ్ ముగిసింది కాబట్టి బౌలింగ్ సమయంలో పేసర్‌ను తీసుకుంటే చాలని.. అతడు ఎంత స్పీడ్ బౌలింగ్ వేస్తాడు? లాంటి వివరాలు రూల్‌లో లేవని అంటున్నారు. నిబంధనలో లొసుగులు ఉన్నప్పుడు దానికి భారత్‌ను అనడం ఏంటని.. దిగ్గజ క్రికెటర్ శ్రీనాథ్‌ను తప్పు ఒప్పుకోమనడం సరికాదని సీరియస్ అవుతున్నారు.

# తెలుగు బిడ్డ సంచలనం..
## వరల్డ్ కప్ విన్నర్‌గా భారత్





క్రికెట్‌లో భారత్ సూపర్‌పవర్ అని మరోమారు రుజువైంది. తిరుగులేని శక్తిగా ఇంటర్నేషనల్ క్రికెట్‌లో రచ్చ చేస్తోంది టీమిండియా. తాజా విజయంతో మన బలం మరింత పెరిగింది. భారత అమ్మాయిలు అద్భుతం చేసి చూపించారు. అండర్ 19 టీ20 ప్రపంచ కప్ విజేతగా భారత్ ఆవిర్భవించింది. ఫైనల్ ఫైట్‌లో సౌతాఫ్రికా నిర్దేశించిన 83 పరుగుల లక్ష్యాన్ని కేవలం ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి చేజ్ చేసింది. తెలుగు బిడ్డ గొంగడి త్రిష బ్యాటింగ్‌లో 44 పరుగులు అద్వితీయ ఇన్నింగ్స్ ఆడటమే గాక బౌలింగ్‌లో 15 పరుగులు ఇచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టి సంచలన ప్రదర్శన చేసింది. భారత్ చాంపియన్‌గా నిలవడంలో త్రిష కీలక పాత్ర పోషించింది. దీంతో అంతా ఆమెను మెచ్చుకుంటున్నారు. సూపర్బ్‌గా ఆడావని ప్రశంసిస్తున్నారు. ఇదీ టీమిండియా రేంజ్ అని సోషల్ మీడియాలో నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

## ముగిసిన తొలి ఇన్నింగ్స్.. భారత్ స్కోరు ఎంతంటే



వాంఖడే స్టేడియం వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న చివరి టీ20 మ్యాచ్‌లో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 247 సాధించింది. దీంతో, విజయాన్ని కైవసం చేసుకునేందుకు ఇంగ్లండ్ 248 పరుగులు సాధించాల్సి ఉంటుంది. భారత్ ఇన్నింగ్స్‌లో అభిషేక్ శర్మ ఆట హైలైట్‌గా నిలిచింది. దూకుడుగా సెంచరీ చేసిన అభిషేక్.. వేగవంతమైన శతకం చేసిన రెండో భారతీయ ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. అతడి దూకుడు చూశాక భారత్ స్కోరు 280ం దాటొచ్చన్న అంచనాలు వెలువడినా సరైన భాగస్వామ్యం లభించకపోవడంతో భారత్ స్కోరు 250 పరుగులలోపే పరిమితం కావాల్సి వచ్చింది. తిలక్ (24), దూబె (30) పరుగులతో ఓ మోస్తరు సపోర్టు ఇవ్వడంతో భారత్ స్కోరుకు 247కు చేరింది.ఇక అభిషేక్ శర్మ 135 పరుగులతో భారతీయ క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించాడు. మొత్తం 13 సిక్సులు బాదాడు. దీంతో, ఒక అన్నింగ్స్‌లో అత్యధిక సిక్సులు సాధించినా ఆటగాడిగా నిలిచాడు. అంతకమునుపు ఈ రికార్డు రోహిత్ శర్మ పేరిట ఉండేది. ఇక ఇన్నింగ్స్లో10 సిక్సులతో ఈ రికార్డు నెలకొల్పాడు. ఇంగ్లండ్ బౌలర్లలో కార్స్ 3, వుడ్ 2, రషీద్, ఒవర్టన్‌లు చెరో ఒక వికెట్ తీశారు.

# ఇంగ్లండ్ వర్సెస్ ఇండియా టీ20..
## అభిషేక్ శర్మ సరికొత్త రికార్డు



ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఇంగ్లండ్‌తో జరుగుతున్న చివరి టీ20 మ్యాచ్‌లో భారత్ అదరగొడుతోంది. 3–1తో ఇప్పటికే సిరీస్ సొంతం చేసుకున్న భారత్ రెట్టించిన ఉత్సాహంతో బ్యాటింగ్‌కు దిగింది. ఇక భారత ఓపెనర్ అభిషేక్ తొలి నుంచీ ఇంగ్లండ్ బౌలర్లపై తన ఆధిపత్యాన్ని నిరూపించుకున్నాడు. సిక్సులతో చెలరేగిన అతడు కేవలం 37 బంతుల్లోనే సెంచరీ బాదాడు. పవర్ ప్లే ఓవర్స్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకుని టీ20ల్లో వేగవంతమైన సెంచరీ చేసిన రెండో భారతీయ ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. అంతకుమునుపు, 17 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేసి.. వేగవంతమైన ఫిఫ్టీలు చేసిన ఆగటాళ్ల జాబితాలో రెండో స్థానంలో నిలిచాడు. 2017లో శ్రీలంకపై మ్యాచ్ సందర్భంగా 35 బంతుల్లో టీ20 సెంచరీతో అత్యంత వేగవంతమైన శతకం బాదిన ఆటగాడిగా రోహిత్ నిలిచిన విషయం తెలిసిందే.ఇక తొలి ఓవర్లో బ్యాట్ ఝుళిపించిన శాంసన్ రెండో ఓవర్‌లో వికెట్ చేజార్చుకున్నాడు. వుడ్ బౌలింగ్‌లో ఆర్చర్‌కు క్యాచ్ ఇచ్చి 16 పరుగులకే వెనుదిగిరాడు. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ కెప్టెన్ జాస్ బట్లర్ టాస్ గెలిచి టీమిండియాను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు.


# అప్పుడే కొత్త మూవీ.. కిరణ్ అబ్బవరం ఈ సారి ఎవరితో సినిమా చేస్తున్నాడో తెలుసా..?

టాలీవుడ్ యాక్టర్ కిరణ్ అబ్బవరం గతేడాది క సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. కాగా ఈ టాలెంటెడ్ యాక్టర్ ప్రస్తుతం దిల్‌రుబా సినిమాలో నటిస్తుండగా.. ఫిబ్రవరి 14న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీ రిలీజ్ కాకముందే కొత్త సినిమా ప్రకటించేశాడు కిరణ్ అబ్బవరం.
మజాకా సినిమాకు తెరకెక్కిస్తున్న



హాస్య మూవీస్ బ్యానర్‌లో కొత్త సినిమా ప్రకటించాడు. ఈ సినిమా కిరణ్ అబ్బవరానికి 11వది కాగా.. హాస్య మూవీస్‌కు ఏడో సినిమా. అంతేకాదు ఈ మూవీ పూజా కార్యక్రమం రేపు ఉదయం 8:15 గంటలకు రామానాయుడు స్టూడియోలో నిర్వహించనున్నట్టు ప్రకటించారు.
దర్శకుడు, టైటిల్‌తోపాటు నటీనటులు,
ఇతర సాంకేతిక నిపుణుల వివరాలపై రేపు క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్.

# హ్యాట్రిక్ కాంబినేషన్.. ది ప్యారడైజ్ స్టన్నింగ్ వార్త షేర్ చేసిన నాని




టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని అభిమానులను ఎంటర్‌టైన్ చేసేందుకు వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి దసరా ఫేం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో నటిస్తోన్న ది ప్యారడైజ్ 2 ప్రాజెక్టుగా వస్తోన్న ఈ మూవీకి సంబంధించి ఆసక్తికర విషయం షేర్ చేసింది నాని టీం.ఈ చిత్రానికి పాపురల్ మ్యూజిక్ కంపోజర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించబోతున్నాడు. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. మా హ్యాట్రిక్ కాంబినేషన్.. అనిరుధ్‌కు స్వాగతం అంటూ ట్వీట్ చేశాడు నాని. ఇప్పటికే నాని-అనిరుధ్ కాంబోలో వచ్చిన జెర్సీ, గ్యాంగ్ లీడర్ సినిమాలు మంచి టాక్ తెచ్చుకున్నాయని తెలిసిందే. ఇక హ్యాట్రిక్ సినిమా ఎలా ఉండబోతుందోనని అప్పుడే చర్చించుకోవడం మొదలుపెట్టారు నెటిజన్లు, మూవీ లవర్స్.ఈ మూవీని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు. హింస, రక్తపాతం, తుపాకులు. గ్లోరీ, ఒక మనిషి.. అంటూ ఇప్పటికే నాని-శ్రీకాంత్ ఓదెల టీం విడుదల చేసిన లుక్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రంలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు మెయిన్ విలన్‌గా కనిపించబోతున్నాడని వార్తలు వస్తుండగా.. దీనిపై నాని టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. నాని మరోవైపు హిట్ ఫేం శైలేష్ కొలను డైరెక్షన్‌లో మూడో పార్ట్ హిట్ 3 కూడా చేస్తుండగా.. ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది.

# ఇంటివాడైన విక్రమ్ వీర ధీర సూరన్ డైరెక్టర్.. వెడ్డింగ్‌లో సందడి చేసిన టాప్ సెలబ్రిటీలు వీళ్లే

సిద్దార్థ్ నటించిన చిన్నా సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యాడు కోలీవుడ్ యంగ్ డైరెక్టర్ ఎస్‌యూ అరుణ్ కుమార్ ప్రస్తుతం విక్రమ్ హీరోగా నటిస్తోన్న వీర ధీర సూరన్ సినిమాను డైరెక్ట్ చేస్తున్నాడు. ప్రొఫెషనల్‌గా నిలదొక్కుకునే ప్రయత్నంలో ఉన్న ఈ టాలెంటెడ్ డైరెక్టర్ వ్యక్తిగత జీవితంలో కీలక ముందడుగు వేశాడు.ఎస్‌యూ అరుణ్‌కుమార్ వివాహం మధురైలో ఏర్పాటు చేసిన ఈవెంట్‌లో ఘనంగా జరిగింది. కుటుంబసభ్యులు, స్నేహితులు, ఇండస్ట్రీ ప్రముఖుల సమక్షంలో సతీమణితో కలిసి ఏడడుగులు వేశాడు ఎస్‌యూ అరుణ్ కుమార్. ఈ వేడుకకు తెలుగు, తమిళంలో సూపర్ ఫ్యాన్ బేస్ ఉన్న టాప్ సెలబ్రిటీలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.
విక్రమ్, సిద్దార్థ్, విజయ్ సేతుపతి, ఎస్ జే సూర్య, వీర ధీర సూరన్ హీరోయిన్ దుషారా విజయన్, డైరెక్టర్ విఘ్నేశ్ శివన్‌తోపాటు పలువురు ప్రముఖులు ఈవెంట్‌కు హాజరయ్యారు. ఈ సెలబ్రిటీలంతా ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తున్న ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్నాయి.వీర ధీర సూరన్ మార్చి 27న విడుదల కానుంది. ఈ చిత్రాన్ని ఏపీలో శ్రీలక్ష్మి మూవీస్, తెలంగాణలో ఎన్‌వీఆర్ బ్యానర్లు విడుదల చేయనున్నాయి. ఈ చిత్రంలో



కోలీవుడ్ భామ దుషారా విజయన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ ఎస్‌జే సూర్య, పాపులర్ మలయాళ నటుడు సూరజ్ వెంజరమూడు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# రాంచరణ్ అభిమానులకు ఎస్ థమన్ సారీ.. గేమ్ ఛేంజర్ గురించి ఏం చెప్పాడంటే..?

గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్ పోషించిన చిత్రం గేమ్‌ఛేంజర్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ మూవీలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషించారు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మించగా.. ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించాడు.జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా భారీ



అంచనాల మధ్య గ్రాండ్‌గా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. గేమ్ ఛేంజర్ ఓఎస్టీ కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు సారీ చెప్పాడు థమన్ . దీనిక్కారణం ముందుగా ప్రకటించిన ప్రకారం గేమ్ ఛేంజర్ ఓఎస్టీ (ఒరిజినల్ సౌండ్ ట్రాక్) ఫిబ్రవరి 1న విడుదల కావాల్సింది.. కానీ ఆలస్యమైంది. ఈ నేపథ్యంలో ఆశగా చూస్తున్న అభిమానులకు థమన్ సారీ చెబుతూనే.. ఓఎస్టీ ఎప్పుడొస్తుందో చెప్పేశాడు.గేమ్ ఛేంజర్ ఓఎస్టీని ఇవాళ సాయంత్రం 6 :30 గంటలకు లాంచ్ చేయనున్నట్టు ప్రకటించాడు. అంతేకాదు ఓఎస్టీ 16 ట్రాక్స్‌తో ఉంటుందని, వాటిలో అప్పన్న పాత్ర చుట్టూ వచ్చే ట్రాక్ తనకు చాలా ఇష్టమని కూడా చెప్పాడు. ఈ అప్‌డేట్‌తో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అభిమానులు. ఈ చిత్రంలో నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, ఎస్‌జే సూర్య, నటించారు.

# నాగచైతన్య తండేల్ మాస్ జాతర.. ఫోకస్ అంతా అల్లు అర్జున్ స్పీచ్‌పైనే.. !

టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా ప్రాజెక్ట్ తండేల్ చందూమొండేటి డైరెక్షన్‌లో రొమాంటిక్ డ్రామా ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రంలో సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది. ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం.తండేల్ మాస్ జాతర ఈవెంట్ నేడు హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో జరుగనుందని తెలిసిందే. ఈవెంట్‌కు అల్లు అర్జున్ ముఖ్య అతిథిగా రాబోతున్నాడు. కాగా గతేడాది డిసెంబర్ 4న రాత్రి ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లో పుష్ప 2 ది రూల్ బెనిఫిట్ షో నేపథ్యంలో అల్లు అర్జున్ రాక సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ (9)కు గాయలయ్యాయని తెలిసిందే.ఈ



ఘటనలో అరెస్టైన అల్లు అర్జున్ బెయిల్‌పై విడుదల కూడా అయ్యాడు. మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం కూడా ప్రకటించి అండగా ఉంటామని హామీ కూడా ఇచ్చింది బన్నీ టీం. కాగా తండేల్ మాస్ జాతర ఈ ఘటన తర్వాత జరుగుతున్న ఈవెంట్ కావడం.. అందులోనా అల్లు అర్జున్ చీఫ్ గెస్ట్‌గా వెళుతుండటంతో బన్నీ స్పీచ్ ఎలా ఉండబోతుందని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా వస్తోన్న ఈ మూవీని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య-చందూ మొండేటి మూడో సినిమా ఇది.

# ఈ సారి పవన్ సాదినేనితో.. లక్కీభాస్కర్ హీరో దుల్కర్ సల్మాన్ ఆకాశంలో ఒక తార క్రేజీ వార్త వచ్చేసింది




గతేడాది లక్కీ భాస్కర్ సినిమాతో సూపర్ హిట్టందుకున్నాడు మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులను లైన్‌లో పెట్టిన ఈ స్టార్ యాక్టర్ మరో తెలుగు దర్శకుడు పవన్ సాదినేని దర్శకత్వంలో ఆకాశంలో ఒక తార సినిమా చేస్తున్నాడని తెలిసిందే. దుల్కర్ బర్త్ డే స్పెషల్‌గా గతంలోవిడుదల చేసిన టైటిల్, ఫస్ట్ లుక్‌కు మంచి స్పందన వస్తోంది.దుల్కర్ సల్మాన్ కొత్త సినిమా ప్రయాణం మొదలైంది. ఆకాశంలో ఒక తార పూజా కార్యక్రమం హైదరాబాద్‌లో ఇవాళ ఘనంగా జరిగింది. దుల్కర్ సల్మాన్, పవన్ సాదినేని, అశ్వినీదత్, అల్లు అరవింద్‌తోపాటు పలువురు ప్రముఖులు ఈవెంట్‌కు హాజరయ్యారు. త్వరలోనే ప్రిన్సిపల్ ఫొటోగ్రఫీ మొదలు కానుంది.ఈ చిత్రంలో కోలీవుడ్ భామ సాత్విక వీరవల్లి హీరోయిన్‌గా డెబ్యూ ఇస్తోంది. సందీప్ గున్నం, రమ్య గున్నం నిర్మిస్తున్న ఈ మూవీ 2025లో విడుదల కానుండగా.. విడుదల తేదీపై క్లారిటీ రావాల్సి ఉంది. తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానున్నట్టు సమాచారం. లైట్ బాక్స్, స్వప్నా సినిమాస్, వైజయంతీ మూవీస్, గీతా ఆర్ట్స్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

# కార్తీ, అరవింద్ స్వామి సత్యం సుందరంను థియేటర్‌లో మిస్సయ్యారా..?

కోలీవుడ్ స్టార్ యాక్టర్లు కార్తీ అరవింద్ స్వామి లీడ్ రోల్స్‌లో నటించిన కోలీవుడ్ ప్రాజెక్ట్ మెయ్యళగన్ 96 ఫేం ప్రేమ్ కుమార్ సీ దర్శకత్వం వహించిన ఈ మూవీ తెలుగులో ‘సత్యం సుందరం’ పేరుతో విడుదలైంది. తమిళంలో 2024 సెప్టెంబర్ 27న విడుదల కాగా.. తెలుగు రాష్ట్రాల్లో సెప్టెంబర్ 28న గ్రాండ్‌గా విడుదలైంది.విడుదలైన చాలా కేంద్రాల్లో సూపర్ హిట్ టాక్‌తో స్క్రీనింగ్ అయింది. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. థియేటర్లు, ఓటీటీలో సినిమా చూడలేకపోయిన వారి కోసం ఆసక్తికర అప్‌డేట్ తెరపైకి వచ్చింది. ఈ మూవీ ఇక టీవీలో



సందడి చేసేందుకు రెడీ అయింది. తాజా సమాచారం ప్రకారం సత్యం సుందరం స్టార్ మాలో ఫిబ్రవరి 9న (ఆదివారం) సాయంత్రం 6 గంటలకు ప్రీమియర్ కానుంది. ఇక సినిమా ప్రేక్షకులకు ఎలా కనెక్ట్ అవుతుందనేది ఆసక్తికరంగా మారింది.కార్తీ, అరవింద్‌స్వామి మధ్య అనుబంధం నేపథ్యంలో భావోద్వేగపూరిత, సరదా సన్నివేశాలతో సాగే సినిమా మరి టీవీలో ఎలాంటి స్పందన రాబట్టుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ మూవీని హెూం బ్యానర్ 2డీ కర్పూరసుందరపాడ్యన్‌తో నిర్మించారు.

# మహేశ్‌బాబు, జక్కన్న ఎస్ఎస్ఎంబీ 29 షూట్‌కు ప్రియాంకా చోప్రా బ్రేక్

టాలీవుడ్,బాలీవుడ్‌తోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇండియన్ మూవీ లవర్స్ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి ఎస్-ఎస్ఎంబీ 29 ఎస్ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో వస్తోన్న గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌లో బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని తెలిసిందే.ఈ మూవీ షూటింగ్



రామోజీఫిలింసిటీలో కొనసాగుతున్నట్టు ఇప్పటికే ఫిలింనగర్ సర్కిల్‌లో వార్తలు రౌండప్ చేస్తున్నాయి. తాజాగా మరో ఆసక్తికర అప్‌డేట్ తెరపైకి వచ్చింది. ప్రియాంకా చోప్రా షూటింగ్ నుంచి బ్రేక్ తీసుకుందట. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో కనిపించింది ప్రియాంకా చోప్రా. తాజా టాక్ ప్రకారం స్వల్ప విరామం తీసుకున్న ప్రియాంకా చోప్రా తన సోదరుడు సిద్దార్థ్ చోప్రా వెడ్డింగ్ కోసం ముంబై వెళ్లిందని సమాచారం.అయితే ప్రియాంకా చోప్రా లేనప్పటికీ షూటింగ్‌కు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు జక్కన్న మహేశ్‌బాబుపై వచ్చే ట్రాక్‌ను షూట్ చేస్తున్నాడని ఇన్‌సైడ్ టాక్. ఇక త్వరలోనే వెడ్డింగ్ పూర్తి చేసుకుని హైదరాబాద్‌కు తిరిగొస్తుందట. ఆ వెంటనే షూట్‌లో చేరిపోనున్నట్టు తెలుస్తోంది.ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రానున్న ఈ మూవీని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. తుఫాన్ తర్వాత ప్రియాంకా చోప్రా తెలుగులో ఫుల్ లెంగ్త్ రోల్‌లో నటిస్తోన్న తొలి సినిమా ఇదే కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861